ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం f : fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

19-3-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 48 పేజీలు: 10+4 వెల: 6.50


రష్యా అధ్యక్షుడుగా మళ్లీ పుతిన్ 5లో

బంగారం స్మగ్లింగ్ కేసులో నేపాల్ మాజీ స్పీకర్

### ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం దాకా..

# జనం మధ్య బస్సుయాత్ర



## 'మేమంతా సిద్ధం' పేరుతో 26 లేదా 27 నుంచి దాదాపు నెలరోజులు సిఎం జగన్ విస్తృత ప్రచారం

## వివిధ ప్రాంతాల్లో ప్రతి రోజు బహిరంగసభలు

## ఎన్నికల మేనిఫెస్టోపై పార్టీనేతలతో కీలక చర్చలు

**విజయవాడ,మార్చి18,ప్రభాతవార్త:** రాష్ట్రంలో మరో రెండు నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి.ఈ క్రమంలో ఈ నెల 26 లేదా 27వ తేదిల్లో నెల రోజులకు పైగా "మేమంతా సిద్ధం" పేరిట ఎన్నికల ప్రచారాన్ని సీఎం వైఎస్ జగన్ చేపట్టనున్నారు.ఇడుపుల పాయ నుంచి ఇచ్ఛాపురం వరకు ఈ బస్సుయాత్రగా రోజు ఒక జిల్లాలో పర్యటించాలని సీఎం జగన్ నిర్ణయించారు.ప్రజల మధ్యకు వెళ్ళి ప్రభుత్వవిధానాలు,అమలు చేసిన సంక్షేమ పథకాలు, భవిష్యత్తు కార్యచరణ ప్రణాళికను ఆయన వివరిస్తారు.ప్రజలనే నేరుగా అడిగి వారి అవసరతలు తెలుసుకుంటారు.వారితో మమైకమై వారి సలహాలు సూచనలు స్వీకరిస్తారు.తొలివిడుతలో సీఎం జగన్ బస్సు యాత్రను నిర్వహిస్తారు.ప్రజలతో కలిసి, వారి నుంచి తీసుకున్న అభిప్రాయాలను క్రోడీకరిస్తారు.ఆయన బస్సుయాత్ర చేసిన జిల్లాలో రోజు సాయంత్రం జరిగే బహిరంగ సభలో ఆయన పాల్గొంటారు.ప్రభుత్వం భవిష్యత్తులో ప్రజల సంక్షేమాభివృద్ధికి చేపట్టే కార్యక్రమాలను ఆయన వారికి వివరిస్తారు.ఎన్నికల ప్రచారంలో మొదటి దశలో సీఎం జగన్ 21 రోజులు బస్సుయాత్ర నిర్వహిస్తారు. వీలును బట్టి మరికొన్ని రోజులు యాత్రలో పాల్గొంటారు. ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలు కవర్ అయ్యేట్లుగా సీఎం "మేమంతా సిద్ధం" బస్సు ప్రచారం సాగుతుంది.ఈ యాత్ర ముగిసిన తరువాత ఎన్నికల ప్రచార సభలను రాష్ట్రమంతటా నిర్వహిస్తారు. ఏపీలో 4వ దశలో ఏపీలో ఒకే రోజున అసెంబ్లీకి,లోక్‌సభకు ఎన్నికలు జరుగుతున్నాయని ఎన్నికల కమిషన్ తెలిపింది. ఏపీలో ఎన్నికల పోలింగ్ మే13న జరుగుతుందని తెలిపారు. ఈ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ ఏప్రిల్ 18న జారీ అవుతుంది. అదే రోజున నామినేషన్లు ఏప్రిల 18న ప్రారంభమవుతాయి, వీటికి స్వీకరణకు తుది గడువు ఏప్రిల్ 25తో ముగుస్తుంది. నామినేషన్ల పరిశీలన ఏప్రిల్26న జరుగుతాయి, నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం ఏప్రిల్29న జరుగుతుంది. ఎన్నికల పోలింగ్ మే13న జరుగుతుంది, ఓట్లు లెక్కింపు జూన్ 4న జరుగుతుంది.ఈ షెడ్యూల్‌కు అనుగుణంగా సీఎం జగన్ తన ఎన్నికల ప్రచార కార్యక్రమాలను రూపకల్ప చేసుకున్నారు.దాదాపు ఏడాది కాలం నుంచి అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలపై గురిపెట్టి తన ప్రచార కార్యక్రమాలను చేపట్టింది.వైనాట్ 175 పేరిట,ఇతర పేర్లతో వైకాంగ్రెస్ పార్టీ నిర్మాణాత్మకంగా తన ప్రచారాన్ని ప్రారంభించింది. ప్రతి ఇంటికి ఈ ప్రచారాన్ని సాగిస్తుంది.సామాజిక సాధికారిక యాత్ర, సిద్ధం సభలు పేరుతో ప్రాంతాల వారిగా సభలను నిర్వహించింది.ఇక ఇప్పుడు జిల్లాలు,పార్లమెంటు, శాసనసభా నియోజకవర్గాల వారిగా సీఎం జగన్ ఎన్నికల ప్రచార కార్యక్రమం జరుగుతుంది.మేమంతా సిద్ధం బస్సు యాత్రపై ఒక స్పష్టతతో కూడిన కార్యచరణ ప్రణాళిక,యాత్ర ఎక్కడెక్కడ జరిగేది త్వరలో వెల్లడిస్తామని వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయ వర్గాలు వెల్లడించాయి.పోలింగ్ తేదికి ఇంకా దాదాపు రెండు నెలలు గడువు ఉన్నందున సాధ్యమైనంత వరకు అన్ని రోజులు జనం మధ్యలో ఉండాలని సీఎం జగన్ నిర్ణయించుకున్నారంటున్నారు.దేశంలో ఏడు దశలో ఎన్నికలు జరగనుండగా ఏపీలో నాలుగవ దశలో జరుగుతాయి,ఈ సుదీర్ఘ కాల వ్యవధిని సీఎం జగన్ సద్వినియోగం చేసుకోవాలని సీఎం జగన్ నిర్ణయం తీసుకున్నారు.ఇప్పటికే వైకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఓటరు ఇంటికి అయిదుసార్లు తక్కువ కాకుండా వెళ్ళి ప్రభుత్వ >>2



సోమవారం చంద్రబాబును కలిసిన మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఫారూఖ్ షిబ్లీ

# టిడిపితోనే ముస్లింలకు మేలు

## 'రంజాన్ తోఫా'ను రద్దు చేసిన జగన్

## పొత్తుపై వైఎస్సార్సీ ప్రచారాన్ని తిప్పికొట్టాలి: చంద్రబాబు

**అమరావతి, మార్చి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ముఖంలో ఓటమి భయం కొట్టొచ్చినట్టు కనబడుతోందని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. 'కోడికత్తి' డ్రామా నుంచి బాబాయ్ హత్య వరకూ.. అన్ని అస్త్రాలు ఉపయోగించిన జగన్ ఇపుడు మతాలు, కులాలపై పడ్డారని చంద్రబాబు విమర్శించారు. మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఫారూక్ షిబ్లీతోపాటు పలువురు ముస్లిం సంఘాల నేతల సోమవారం చంద్రబాబును ఉండవల్లి నివాసంలో కలిశారు. ఎన్డీయే కూటమిలో టిడిపి చేరటంపై వైసిపి చేస్తున్న ఫేక్ ప్రచారాన్ని చంద్రబాబుదృష్టికి తీసుకెళ్లారు. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. జనసేనతో పొత్తు సమయంలో కుల రాజకీయం చేసి బోల్తాపడ్డ జగన్ అండ్ టీం...ఇపుడు బిజెపిపొత్తుతో ముస్లిం మైనారిటీలకు నష్టం అంటూ వైసిపి చేస్తున్నతప్పుడు ప్రచారాన్ని ప్రజలను నమ్మరని, ముస్లిం సం >>2



# ఇసి కొరడా

## ఆరు రాష్ట్రాల హోం కార్యదర్శులు, బెంగాల్ డిజిపిపై వేటు

**న్యూఢిల్లీ, మార్చి 18:** ఎన్నికల షెడ్యూలు విడుదలచేసిన కేంద్ర ఎన్నికల సంఘం క్రమశిక్షణా చర్యలు షురూ చేసింది. ఆరు రాష్ట్రాల హోంశాఖ కార్యదర్శులు, గుజరాత్; బీహార్, ఉత్తరప్రదేశ్‌లకు చెందిన వారిని సైతం తొలగించాలని ఉత్తర్వులు జారీచేసింది. అలాగే పశ్చిమబెంగాల్ డిజిపిని కూడా బదిలీ చేయాలని ఆదేశించింది. ఎన్నికలకు సంబంధించిన అనేక సంఘటనలు ఆయన హయాంలోనే చోటుచేసుకున్నందున ఈ ఎన్నికల్లో ఆయన్ను బదిలీ చేయాలని ఆదేశాలు జారీచేసింది. అంతేకాకుండా సాయంత్రం ఐదు గంటల్లోపు ముగ్గురుతో కూడిన జాబితాను అందచేయాలని ఆదేశించింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు ఇంత భారీ ఎత్తున హోం కార్యదర్శులు డిజిపిలను బదిలీ చేసిన సంఘటనలులేవు. జార్ఖండ్; >>2

# అమరావతే మన రాజధాని

**అమరావతి, మార్చి 18, ప్రభాతవార్త ప్రతినిది:** అప్పులతో కాకుండా అభివృద్ధి చేసి రాష్ట్ర ఆదాయం ద్వారా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలనది టిడిపి విధానమని, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన నేపథ్యంలో సోమవారం మంగళగిరి నియోజకవర్గం ఆత్మకూరు మిడ్ వ్యాలీ సిటీలో 'బ్రేక్‌ఫాస్ట్ విత్ లోకేష్' అనే కార్యక్రమంతో ఆయన చనల మేరకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించటం ద్వారా రెండున్నర రెట్లు పెరుగుతుందని తెలిపారు. ఆదాయం పెంపుదల ద్వారా ఇప్పటి కంటే మెరుగైన సంక్షేమాన్ని ప్రజలకు అందించటానికి అవకాశం ఉంటుందని తెలిపారు.. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి విద్యావంతులు రాజకీయాల్లోకి రావల్సిన అవసరం ఉందన్నారు. జగన్ ప్రారంభిస్తామని అన్నారు. వచ్చే 10 ఏళ్లలో సమర్ధమైన ప్రభుత్వం ఉంటేనే, ఈ కష్టాల నుంచి గట్టెక్కగలమని అన్నారు. రాష్ట్రంలో ప్రతి గడపకు సురక్షితమైన మంచినీరు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. జగన్ పాలనలో రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాకపోగా, ఉన్న పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు తరలివెళ్లాయని తెలిపారు. చంద్రబాబు మొదలు పెట్టిన పనులు కొనసాగించి ఉంటే



సోమవారం 'బ్రేక్‌ఫాస్ట్ విత్ లోకేష్' కార్యక్రమంలో మాట్లాడుతున్న లోకేష్, హాజరైన ప్రజానీకం

## అధికారంలోకి రాగానే పనులు ప్రారంభిస్తాం

## ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం

## 'బ్రేక్‌ఫాస్ట్ విత్ లోకేష్'లో వెల్లడి

ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు.. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడారు. 2014లో చంద్రబాబునాయుడు సున్నాతో పాలన ప్రారంభించారని, గత అయిదేళ్లలో జగన్ విధ్వంస పాలన కారణంగా 30ఏళ్లు వెనక్కివెళ్లిందని చెప్పారు. అయినప్పటికీ రాష్ట్రాభివృద్ధికి అవసరమైన సమగ్ర ప్రణాళిక తమ వద్ద ఉందని లోకేష్ వెల్లడించారు. పరిశ్రమలు రప్పించటం ద్వారా లక్షల ఉద్యోగాలు కల్పిస్తే, రాష్ట్ర ఆదాయం రెట్టింపు అవుతుందని, చంద్రబాబు ఆలో మూడు ముక్కలాటతో తీవ్రంగా నష్టపోయమని, అటు విశాఖ, ఇటు అమరావతి,కర్నూలు ఏది అభివృద్ధి చెందలేదన్నారు. రాష్ట్రంలో పరిస్థితులు బీహార్ కంటే దారుణంగా తయారయ్యాయని అన్నారు.

**ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం:** పాలనా సౌలభ్యం కోసం ఒకేచోట రాజధాని ఏర్పాటు చేసి, అభివృద్ధిని వికేంద్రీకరించాలన్నది టిడిపి విధానమని, గత అయిదేళ్లుగా ప్రజారాజధాని అమరావతిలో ఆగిపోయిన పనులన్నింటినీ అధికారంలోకి వచ్చాక లక్షలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేవని అన్నారు. రెండు నెలలు ఓపిక పడితే ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటై రాష్ట్రాన్ని అభివృద్ధి బాటపట్టిస్తామని లోకేష్ అన్నారు.

**ప్రతిపక్షనేతలను తిట్టేవారికే వైఎస్సార్సీ టిక్కెట్లు:** భావ ప్రకటన స్వేచ్ఛను వైసిపి ప్రభుత్వం కాలరాసిందని, సోషల్‌మీడియాలో తమ అభిప్రాయాలు వెల్లడించిన మహిళలపై పేటిఎం బ్యాచ్ అసభ్యకర కామెంట్లు పెడుతున్నారని లోకేష్ ధ్వజమెత్తారు. >>2



# ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు

## పకడ్బందీగా ఏర్పాట్లు

**విజయవాడ,మార్చి18,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ సోమవారం పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయు,తొలి రోజు ఫస్ట్‌లాంగ్వేజ్ పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థిని విద్యార్థులను పరీక్షా కేంద్రాల లోపలికి ఉదయం 8.45గంటల అనుమతించారు. ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.45గంటల వరకు పరీక్షలు నిర్వహించారు. 30వ తేదీ వరకు ఈ పరీక్షలు కొనసాగుతాయి. పరీక్షా కేంద్రాల వరకు ఆర్టీసీ బస్సులో ఉచిత బస్సు ప్రయాణం చేసే సౌకర్యంఏర్పాటు చేసింది.హాల్ టిక్కెట్లు చూపితే చాలు బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు. తొలి పరీక్షలకు సంబంధించి ఎటువంటి మాల్ ప్రాక్టీసింగ్ ఆరోపణలు రాలేదు .ఈ విద్యాసంవత్సరం(2023-24) టెన్త్ పరీక్షలకు 7,25,620 మంది విద్యార్థులు >>2



## గ్రూప్-1 పరీక్షల కేసు

# నేడు హైకోర్టు విచారణ

**విజయవాడ,మార్చి18,ప్రభాతవార్త:** ఏపీలో 2018లో నిర్వహించిన గ్రూప్-1 నోటఫికేషన్ అనుసరించి జరిగిన మెయిన్స్ పరీక్షను రద్దు చేస్తూ రాష్ట్ర హైకోర్టు సింగిల్ జడ్జి ఇటీవల తీర్పును ఇచ్చింది.ఈ జడ్జిమెంట్‌పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఎపీపీఎస్సీ అదే ఉన్నత న్యాయస్థానం డివిజన్ బెంచిలో అప్పీల్ చేసాయి.ఈ పిటిషన్‌పై మంగళవారం (ఈనెల19న) విచారణ జరుపుతామని హైకోర్టు ధర్మాసనం వెల్లడించింది,.2018లో గ్రూప్-1 నోటిఫికేషన్(27/2018)ను అనుసరించి ఏపీపీఎస్సీ నిర్వహించిన మెయిన్స్‌లో జవాబు పత్రాల మాన్యువల్ మూల్యాంకనంలో అక్రమాలు,అవకతవకలు చోటు చేసుకున్నాయని ఏపీ హైకోర్టు ఇటీవల తీర్పును ఇచ్చింది, జవాబు పత్రాల మూల్యాంకనానికి రాష్ట్ర ప్రభుత్వం, ఏపీపీఎస్సీ అనుసరించిన విధానం చట్టవిరుద్ధమని తేల్చి చెప్పింది. ఈ పరీక్షకు సంబంధించి రెండోసారి, మూడోసారి చేపట్టిన మూల్యాంకనాలు చట్టవిర్దుమని >>2

# విభజన హామీల ఊసు ఏదీ?

## ప్రధాని ఎదుట ఉన్నా ప్రస్తావించని చంద్రబాబు, పవన్

## వారి చేతగానితనానికి పోలీసులను నిందించడమా?

## వారిసభ సక్సెస్ కాలేదని నిందలెందుకు?: సజ్జల



**విజయవాడ,మార్చి18,ప్రభాతవార్త:** ఏపీకి ప్రత్యేక హోదా, విభజన హామీలు,విశాఖ స్టీల్ ప్రాజెక్ట్ అంశాలను ప్రజాగళం సభలో ప్రధాని మోడీ ఎదుట చంద్రబాబు,పవన్ కల్యాణ్ ఎందుకు ప్రస్తావించలేదని ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు.2014లో కలిసికట్టుగా పనిచేసిన కూటమే ఇప్పుడు ప్రజల ముందుకు వస్తోందన్నారు.అది అనైతికంగా అన్నారు.గతంలో బిజెపితో కలిసి ప్రభుత్వాన్ని మూడేళ్ళుకుపైగా నడిపిన తెలుగుదేశం పార్టీ ఎందుకు రాష్ట్రానికి సంబంధించి కేంద్రం అమలు చేయాల్సిన కీలక హామీలను అమలు చేయించలేకపోయిందన్నారు.సీఎం జగన్ రాష్ట్రానికి సంబంధి స్పెషల్ స్టేటస్‌తో సహా కేంద్రహామీలన్నింటిని అమలు చేయాలని విశాఖలో జరిగిన సభలో ప్రధానికి నేరుగా ప్రజల ఎదుటకు తీసుకుని వచ్చారన్నారు.ఈ హామీలను అమలు చేయాలని ఆయనను నేరుగా అడిగారన్నారు.సజ్జల సోమవారం మీడియాతో మాట్లాడుతూ పదేళ్ళ తరువాత రాష్ట్రంలో బిజెపి,టీడీపీ.జనసేన కూటమి ఏర్పడిందన్నారు.ఈ రోజున ఇచ్చిన ప్రత్యేక హోదా,హామీలు సహా ఎక్కడకు పోయాయన్నారు.2014లో కూటమి పక్షాలు మూడేళ్ళ తరువాత విడాకులు తీసుకుని విడిపోయారు.కూటమి నుంచి బయటకు వచ్చిన తరువాత టీడీపీ అధినేత చంద్రబాబు అప్పట్లో ప్రధానమంత్రి నరేంద్రమోడీని వ్యకిత్వహసనం చేసారన్నారు. ప్రజాగళం పేరుతో టీడీపీ అధినేత చంద్రబాబు రెండు పార్టీలు ఒకే స్టేజీపైకి చిలకలూరిపేట సభలో వచ్చారు.మరి 2014లో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయాలేదనే అంశంపై ఎందుకు హామీ ఇవ్వలేదన్నారు.పొత్తులు లేకుండా చంద్రబాబు ఎన్నికలకు రాలేరన్నారు.2014లో 600 హామీ ఇచ్చారు. చంద్రబాబు,హామీలు అమలు విషయంలో మూడుపార్టీలు సంజాయిషీ ఇవ్వాలన్నారు.ఏ మోహం పెట్టుకుని మూడు పార్టీలు ఒకే >>2



# జాతీయ రహదారిపై ఎమర్జెన్సీ లాండింగ్

## అత్యవసర పరిస్థితిలో విమానాలు దిగడానికి వినూత్న ఏర్పాటు

## ట్రయల్ రన్ విజయవంతం

## బాపట్ల జిల్లాలో నం.16 జాతీయ రహదారిపై 4.1 కి.మీ మేర నిర్మాణం

**అద్దంకి, మార్చి 18, ప్రభాతవార్త:** అత్యవసర పరిస్థితులలో విమానాలు క్రిందకు దిగడానికి ఎమర్జెన్సీ ల్యాండింగ్ సౌకర్యాన్ని బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గం కొరిశపాడు మండలం పి.గుడిపాడు సమీపంలోని 16 నంబరు జాతీయ రహదారిపై 4.1 కిలోమీటర్ల రన్‌వేను నిర్మించారు. భారత వైమానిక దళం అధికారుల ఆధ్వర్యంలో ఈ ఎమర్జెన్సీ ల్యాండింగ్‌పై ఎయిర్ క్రాఫ్ట్ ల్యాండింగ్ ట్రయల్ రన్ సోమవారం నిర్వహించగా విజయవంతం అయింది. అందుకు పోలీస్, వైమానిక దళ అధికారులు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాపట్ల జిల్లా ఎస్.పి. వకుల్ జిందాల్ ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించగా వైమానిక దళ అధికారులు విజయ్‌మీనాన్, జె.పి. యాదవ్ ఆధ్వర్యంలో విమానాల ట్రయల్ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 9గంటల నుండి 1గంట మధ్యలో ఈ ట్రయల్ రన్ కార్యక్రమం నిర్వహించగా ఎస్.యు.30, హెచ్ఎ డబ్ల్యూకె, ఎన్32, డోర్నియర్, తదితర ఎయిర్ క్రాఫ్ట్‌లతో ట్రయల్ రన్ నిర్వహించారు. వీటిలో ఎఎన్ 32, డోర్నియర్ ఎయిర్ క్రాఫ్ట్‌లను అత్యవసర ల్యాండింగ్‌పై ల్యాండ్ చేశారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసినట్లు సంబంధిత అధికారులు ప్రకటించారు. గత డిసెంబరులో మొదటి పర్యాయం ఇదే అత్యవసర ల్యాండింగ్‌పై ట్రయల్ రన్‌ను విజయవంతంగా నిర్వహించారు. రెండవసారి సోమవారం నిర్వహించిన ట్రయల్ రన్ విజయ >>2

# ప్రధాని సభలో పోలీసుల నిర్లక్ష్య వైఖరిపై సమగ్ర విచారణ చేపట్టాలి 6లో

## ఎన్నికల కమిషన్‌కు నాదెండ్ల మనోహర్ ఫిర్యాదు



సోమవారం బాపట్ల జిల్లాలో విమానాల అత్యవసర ల్యాండింగ్‌ను పర్యవేక్షిస్తున్న జిల్లా, వైమానిక అధికారులు

## జాతీయ రహదారిపై ఎమర్జెన్సీ ల్యాండింగ్

>> వంతం అయినట్టు వైమానిక దళ అధికారులు ప్రకటించారు. 16నంబరు జాతీయ రహదారిపై ఉదయం 7గంటలకే అటు రేణింగవరం, ఇటు మేదరమెట్ల పైలాన్ వద్ద అద్దంకి మీదుగా మధ్యాహ్నం వరకు దారి మళ్లించారు. బాపట్ల జిల్లా ఎస్.పి. వకుల్ జిందాల్ పర్యవేక్షణలో మొత్తం 528మంది పోలీస్ సిబ్బంది ఈ ట్రయల్ రన్ సంబర్భంగా పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు వాహనదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. అందుకు సహకరించిన ప్రజలకు, ఎస్.పి. ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ట్రయల్ రన్ కార్యక్రమానికి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసిన జిల్లా ఎస్.పి. వకుల్ జిందాల్‌కు వైమానిక దళ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ట్రయల్ రన్ విజయవంతం అయిన అనంతరం జిల్లా ఎస్.పి. వకుల్ జిందాల్ మాట్లాడుతూ వరదలు, భూకంపాలు, ప్రకృతి విపత్తుల, అత్యవసర పరిస్థితులలో విమానాలను ల్యాండ్ చేయడానికి అనువుగా ఈ అత్యవసర ల్యాండింగ్ సౌకర్యాన్ని వినియోగిస్తారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, అడిషనల్ ఎస్.పి. టిపి విఠలేశ్వర్‌తోపాటు వైమానిక దళ అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ ట్రయల్ రన్‌ను తిలకించేందుకు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

# జనం మధ్య బస్సుయాత్ర

>> విధానాలను వివరించే బృహత్తర కార్యక్రమం జరుగుతుంది.వచ్చే ఎన్నికలకు సంబంధించి ప్రచారానికి ఉన్న పూర్తి సమయాన్ని ప్రతి కార్యకర్త వినియోగించుకోవాలని సీఎం జగన్ ఇప్పటికే ఆదేశించారు.రాష్ట్రంలో 175 నియోజకవర్గాలకు సంబంధించి అధికార పార్టీ అభ్యర్థులను ప్రకటించింది.ఆయా నియోజకవర్గాల్లో జరిగిన మార్పులకు అనుగుణంగా అభ్యర్థులు ప్రజల మధ్యకు కచ్చితంగా వెళ్ళాలని సీఎం జగన్ తన ఎన్నికల ప్రచార యాత్ర సందర్భంగా ఆదేశాలు జారీ చేసారు.తాను ఆయా నియోజకవర్గాలకు వచ్చే సరికి అసెంబ్లీలోని ప్రతి ఓటరును అభ్యర్థి కలిసి ఉండాలన్నది సీఎం జగన్ ఆదేశం." మీ కల,నా లక్ష్యం" వంటి కార్యక్రమాల నినాదాలకు అనుగుణంగా రాష్ట్రంలోని కార్మిక,కర్షక వర్గాలకు,మహిళలకు,ఎస్సీ,,ఎస్టీ,మైనార్టీలు,అగ్రవర్ణపేదలకు ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలా అండగా నిలిచిందో, భవిష్యత్తులో ఉండబోతుందో వివరించాలని సీఎం జగన్ క్యాడర్‌ను ఆదేశించారు.గత ఐదుయేళ్లలో సంక్షేమ రంగాల్లో..అభివృద్ధి విషయంలో విపక్షాలు ఎలా అడ్డంగా నిలిచారో క్యాడర్ ఓటరుకు వివరంగా చెప్పాలన్నది సీఎం జగన్ ఆదేశం.రాష్ట్రంలో మే 13న జరుగుతున్న ఎన్నికలకు మేము సిద్ధంగా ఉన్నామని మనం అనే విషయాన్ని అత్యంత ఆత్మవిశ్వాసంతో ప్రజల మధ్యకు క్యాడర్,అభ్యర్థులు వెళ్ళాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి క్యాడర్‌కు మార్గనిర్దేశం చేసారు. అభ్యర్థులంతా ఎన్నికలకు తాము సన్నద్ధంగా ఉన్నామనే దిశలో ముందుకు అడుగులు వేయాలన్నారు. ఎన్నికలకు సంబంధించి పార్లమెంటు,అసెంబ్లీకి అభ్యర్థుల జాబితాను వెల్లడించామన్నారు. తాము వైనాట్ 175 లక్ష్య సమర నినాదంతో ముందుకు వెళ్తున్నామన్నారు.సామాజిక న్యాయం దిశలో అభ్యర్థుల ఎన్నిక జరిగిందన్నారు. తాము తమ ఐదేళ్ళ పాలన కాలంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మహిళలు, మైనార్టీ, అగ్రవర్ణ పేదలకు పూర్తి స్థాయిలో సంక్షేమాన్ని అందించామన్నారు.



సోమవారం న్యూఢిల్లీలో రక్షణ సెక్రెటరీ గిరిధర్ అరమణెతో భేటీ అయిన రిపబ్లిక్ ఆఫ్ కొరియా ఎయిర్‌ఫోర్స్ జనరల్ లీ యుంగ్స్

# ఇసి కొరడా

>> హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ హోంశాఖ కార్యదర్శులను వెంటనే తొలగించాలని, మిజోరమ్, హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి కార్యాలయాలకు అటాచ్ అయి ఉన్న సీనియర్లను కూడా వెంటనే మార్చాలని ఆదేశించింది. ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఇక్బాల్‌సింగ్ చాహల్, మహారాష్ట్రలోని ఇతర మున్సిపల్ కమిషనర్లను కూడా తొలగించింది. 2024 లోక్‌సభ ఎన్నికలకు కేవలం నెలరోజులలోపే ఉన్న సమయంలో ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాలను తక్షణమే అమలుచేయాలని ఆదేశించడం అధికార యంత్రాంగంలో ప్రకంపనలు రేపింది. సార్వత్రిక ఎన్నికలో స్వేచ్ఛగా నిష్పాక్షికంగా జరుగుతాయనడానికి నిదర్శనంగా ఎన్నికల కమిషనర్లు సమిష్టి నిర్ణయాలనను అమలుచేస్తున్నారు. కేవలం సార్వత్రిక ఎన్నికలే కాకుండా 13 రాష్ట్రాల్లోని 26 స్థానాల్లోకూడా ఈ ఉప ఎన్నికలకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. ఇపుడు తొలతగించిన అధికారులు అందరూ కూడా తమతమ శాఖలతో పాటు ముఖ్యమంత్రి కార్యాలయం విధులు కూడా నిర్వహిస్తున్నారు. దీనివల్ల శాంతిభద్రతల పరంగా కొంత రాజీపడే అవకాశాలున్నందున వీరిని వెంటనే తొలగించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది.ఉత్తరప్రదేశ్‌లో సంజయ్‌ప్రసాద్ అనే సీనియర్ అధికారి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు కార్యదర్శిగా ఉన్నారు. అదనంగా హోంశాఖను ఇచ్చారు. బెంగాల్‌లోని అధికారంలో ఉన్న తృణమూల్ ఈ క్రమశిక్షణ చర్యలపై ఇంకా స్పందించలేదు. మమతా బెనర్జీకి అత్యంత సన్నిహితంగా డిజిపి రాజీవ్‌మాలిక్ ఉంటున్నందువల్లనే ఆయన్ను తొలగించారని చెపుతున్నారు. గతంలో కూడా చివరినిమిషంలో బదిలీలపై టిఎంసి ప్రభుత్వం ఆగ్రహావేశాలు వ్యక్తంచేసింది. ఎన్నికల వేళ తరచూ బెంగాల్‌లో హింసాత్మక సంఘటనలు చోటుచేసుకోవడం అనేది మామూలే. గత ఏడాదిజూన్‌నెలలోకూడా 12 మంది ఈ హింసలో చనిపోయారు.

ఆసమయంలో రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఎన్నికలకు నియమితులయిన కేంద్ర బలగాలు శాంతిభద్రతలు పర్యవేక్షణలో విఫలం అయ్యాయని టిఎంసి అప్పట్లో ఆరోపించింది. అన్ని రాజకీయ పార్టీలపైనే దృష్టిపెట్టామని, హింసత్మక సంఘటనలు జరిగితే ఉపేక్షించబోమని సిఇసి రాజీవ్ కుమార్ హెచ్చరించారు.

# టిడిపితోనే ముస్లింలకు మేలు

>> పూల నేతలు కూడా వైసిపి మత రాజకీయాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు.. ముస్లింలపై జగన్‌కు నిజంగా ప్రేమ ఉంటే రంజాన్ మాసంలో ఇచ్చే రంజాన్ తోఫా కూడా ఎందుకు ఇవ్వటం లేదని చంద్రబాబు ప్రశ్నించారు. ముస్లింలకు ఇచ్చే దుల్హన్ పథకం, దుకాన్ మకాన్ సహా పది సంక్షేమ పథకాలను రద్దుచేసిన జగన్ ఎన్నికలు రాగానే మతరాజకీయంతో లబ్దిపొందాలని చూస్తున్నారని చంద్రబాబు దుయ్యబట్టారు. జగన్ ప్రభుత్వంలో ముస్లింలకు ఒక్క పథకం అయినా ఉందని చెప్పాలని డిమాండ్ చేశారు.. మనం కడపలో 90శాతం పూర్తిచేసిన హజ్ హౌస్‌ను కూడ పూర్తిచేయలేకపోయిన జగన్‌కు మైనారిటీల గురించి మాట్లాడే హక్కులేదని అన్నారు.. ముస్లింల ఆర్థిక, రాజకీయ ప్రయోజనాల్లో రాజీ ఉండదని చంద్రబాబు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# అమరావతే మన రాజధాని

>> వారిపై ఎలాంటి చర్యలు లేవని, నా తల్లిని కూడ అవమానించారని అన్నారు. చంద్రబాబును అసెంబ్లీ సాక్షిగా నారాయణస్వామి అసభ్య పదజాలంతో అవమానిస్తే, సిఎం కనీసం స్పందించలేదన్నారు. పైగా ప్రతిపక్షనేతలను బూతు తిడితేనే టిక్కెట్లు ఇస్తామని సిగ్గులేకుండా ఆ పార్టీవారికి చెబుతున్నారని లోకేష్ అన్నారు. ఇలాంటివారికి ఓటుతోనే ప్రజలు బుద్ధి చెప్పాల్సి ఉందన్నారు. వివేకా హత్యకేసులో నారాసుర రక్తచరిత్ర అంటూ దుష్ప్రచారం చేశారని అన్నారు. అసలు ఆయన సొంత కూతురే వివేకాను ఎవరు చంపారో వెల్లడించారన్నారు. గుంటూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, మంగళగిరి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త చిల్లపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు

>> హజరవుతారు. వీరిలో రెగ్యూలర్ విద్యార్థులు 6,23,092 మంది ఉన్నారు.గత ఏడాది పరీక్షలు తప్పి ఎన్‌రోల్ అయిన విద్యార్థులు 1,02,528 మంది ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 3473 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసారు.సాంకేతిక విజ్ఞానంతో ప్రశ్నా పత్రాలు లీక్ కాకుండా ఉండేందుకు ప్రతి ప్రశ్నాపత్రానికి యూనిక్ కోడ్ కేటాయించారు.యూనిక్‌కోడ్ ద్వారా ఏ సెంటర్ నుంచి ఎవరు పేపరు లీక్ చేసారో తెలుసుకునే అవకాశం ఉంటుంది..రాష్ట్ర స్థాయిలో 0866-2974540 నెంబరు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసారు. పదో తరగతి పరీక్షల పర్యవేక్షణకు ప్రతి జిల్లాకు ఒక పరిశీలకున్ని ఏర్పాటు చేసారు.10వ తరగతి పరీక్షల నిర్వహణకు 3473 చీఫ్ సూపరింటెండెంట్లు,3473 డిపార్ట్‌మెంటల్ అధికారులు 35119 మంది ఇన్విజిలేటర్లను నియమించారు.టెన్త్ విద్యార్థులకు మొత్తం ఏడు పాఠ్యాంశాల వారిగా పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నారు.నేడు మొదటి పేపరు పరీక్ష ముగిసింది. ఈ నెల 19న మంగళవారం సెకండ్ లాంగ్వేజ్, 20న ఇంగ్లిష్, 22న లెక్కలు,23న ఫిజికల్ సైన్స్,26న బయాలజీ ,27న సోషల్ స్టడీస్‌లు జరుగుతాయి.టెన్త్ ఒకేషనల్ కోర్సుల విద్యార్థులకు ఈనెల 28,30 తేదిల్లో పరీక్షలు నిర్వహిస్తారు.పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు ఏపీ పరీక్షల నిర్వాహణ విభాగం చర్యలు తీసుకుంది.పేపరు లీకేజీ ఆరోపణలు రాకుండా విద్యాశాఖ పకడ్బందీ ఏర్పాట్లు చేసారు. ఇన్విజలేటర్లు,చీఫ్ సూపరిటింటెండ్లు,ఇతర అధికారులు సైతం పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్లు తీసుకు రాకుండా నిషేదించారు. 130 పరీక్షా కేంద్రాలను సమస్యాత్మకంగా గుర్తించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసారు, ప్రతి పరీక్షా కేంద్రంలో ఆరోగ్యకార్యకర్తను అందుబాటులో ఉంచారు. మంచినీటి సదుపాయం అందుబాటులోకి తీసుకుని వచ్చారు.

## తెలంగాణ గవర్నర్ తమిళిసై రాజీనామా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి18:** తెలంగాణ గవర్నర్ పదవికి తమిళిసై రాజీనామా చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకే ఆమె పదవి వీడినట్లు సమాచారం. 2019 సెప్టెంబర్ 8న ఆమె తెలంగాణ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత పుదుచ్చేరి లెఫ్ట్‌నెంట్ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు కూడా నిర్వర్తించారు. ఆ పదవికి కూడా ఆమె రాజీనామా సమర్పించారు. తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపించారు. ఆమె రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించినట్లు సమాచారం. ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో తమిళనాడు నుంచి బిజెపి తరఫున ఆమె బరిలోకి దిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# నేడు హైకోర్టు విచారణ

>> స్పష్టం చేసింది. మెయిన్స్‌లో అర్హత సాధించినట్లు 2022 మే26న ఏపీపీఎస్సీ జారీ చేసిన జాబితాను రద్దు చేసింది.మళ్ళీ మెయిన్స్ నిర్వహించాలని ఏపీపీఎస్సీ ఆదేశించింది.నిబంధనలకు అనుగుణంగా జవాబు పత్రాలను మూల్యాంకనం చేయాలని పేర్కొంది,.ఈ పరిణామాలతో ఈ పరీక్షలల్లో అర్హత సాధించి ఉద్యోగాల్లో ఉన్నవారు ఆందోళనకు గురయ్యారు.ఈ విషయంలో వారు ఎటువంటి ఆందోళన గురికావాల్సిన అవసరం లేదని హైకోర్టు డివిజన్ బెంచిలో అప్పీల్ చేస్తామని ఏపీపీఎస్సీ ఛైర్మన్ గౌతమ్ సవాంగ్ ప్రకటించారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం,ఏపీపీఎస్సీ హైకోర్టు డివిజన్ బెంచిలో అప్పీల్ చేసింది,కేసు ప్రాధాన్యత రీత్యా ఈ రోజు విచారించాలని ప్రభుత్వ న్యాయవాది హైకోర్టును కోరారు.రేపు కేసును విచారిస్తామని ఏపీ హైకోర్టు తెలిపింది.

# విభజన హామీల ఊసు ఏదీ?

>> స్టేజీ మీదకు వచ్చారని ప్రశ్నించారు. అబద్దాలు, వంచనకు ప్రతి రూపం చిలకలూరిపేట సభలో మూడు పార్టీల కూటమి అన్నారు.కేవలం .జగన్‌పై దుమ్మెత్తి పోయడానికి ఈ మూడు పార్టీ నేతలు పెట్టుకున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఏం చేస్తారె సభలో చెప్పలేకపోయారు.చిలకలూరి పేటలో సభ ఫెయిల్ అయిందిది ఒప్పుకోలేరు,సభలో మైకెసిస్టం ఫెయిల్ అయితే,పోలీసులకు ఏం సంబంధం అని ప్రశ్నించారు.పొరపాటున కరెంటు పోతే,అదక్కడి సమస్య.దానికి మాదే తప్పు అనే వాళ్ళు, ప్రధాని మోడీకి సన్మానం అంటారు.శాలువారాదు,ఇదేక్కడి విచిత్రం అని ఆయన ఏద్దేవా చేసారు. మోడీ ప్రధాని హోదాలో వస్తే జగన్ ప్రత్యేక హోదా గురించి,విశాఖ ఉక్కును గురించి ప్రస్తావించారు.మూడు పార్టీలుండి ఎందుకు ప్రధాని దగ్గర ఈ విషయాలే ఎత్తలేదు,జగన్ మీద రాష్ట్ర ప్రజలకు నమ్మకం బలీయంగా ఉందన్నారు.విశ్వసనీయతకు వారెంటీ అవసరం లేని గ్యారెంటీ జగన్ అన్నారు.చెప్పిన దాని కంటే ఎక్కువగా జగన్ చేసారన్నారు.

## తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు

**హైదరాబాద్,మార్చి18,ప్రభాతవార్త:** తెలంగాణలో నాలుగు రోజుల పాటు ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. నేటి నుండి నాలుగు రోజుల పాటు పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడే వీలుందని తెలిపింది. అంతేకాకుండా పలు చోట్ల వడగళ్లతో కూడిన వానలు కూడా కురిసే వీలుందని పేర్కొంది.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:18/03/24

DAY - SINGAM SERIES Dr No:231
1st Prize Rs.100000/- 591691
2nd Prize Rs.7000/- 43810
3rd Prize Rs.3500/-
04519 06597 10857 13450 15669
22342 32030 76707 90506 90594
4th Prize Rs.200/-
1033 1795 2094 2112 2468 4358 5539
8366 8976 9509
5th Prize Rs.100/-
1198 2410 3095 3764 6273 7038 8200
8297 8769 9373
6th Prize Rs.50/-
0113 1430 2757 4503 5795 7585 8824
0194 1454 2813 4589 6145 7644 8909
0242 1512 2846 4617 6183 7645 8981
0411 1547 2964 4816 6476 7650 9042
0509 1744 3115 5044 6674 7752 9200
0775 1751 3215 5046 6711 7827 9333
0811 1837 3257 5072 6718 7864 9465
0854 1841 3280 5192 6727 8145 9646
0957 1847 3361 5311 6761 8171 9677
0994 1958 3525 5369 6913 8172 9836
1095 2018 3976 5433 6988 8208
1185 2331 4074 5503 7017 8311
1202 2587 4186 5594 7029 8334
1304 2645 4422 5770 7363 8440
1421 2748 4492 5786 7542 8694

DAY - KUIL SERIES Dr No:231
1st Prize Rs.100000/- 233326
2nd Prize Rs.7000/- 59324
3rd Prize Rs.3500/-
03581 37342 41675 41899 48690
53824 57650 61558 90819 94889
4th Prize Rs.200/-
0801 3704 3891 4495 5093 6224 6236
7485 8862 9296
5th Prize Rs.100/-
0102 2355 2559 3210 4289 7269 8629
8681 9402 9578
6th Prize Rs.50/-
0135 2020 3591 4935 6572 7968 8984
0234 2065 3626 5049 6670 8044 9036
0408 2178 3638 5146 6795 8062 9041
0495 2414 3764 5187 6815 8094 9124
0595 2456 3912 5237 6846 8140 9191
0706 2539 3964 5280 6898 8190 9244
0877 2553 4083 5290 6921 8217 9457
0893 2565 4235 5578 6925 8321 9489
0938 2583 4291 5603 7054 8465 9602
1279 2656 4362 5823 7074 8565 9726
1426 2695 4442 5955 7131 8597
1443 2790 4571 6035 7223 8691
1766 3176 4658 6315 7241 8734
1865 3286 4743 6480 7471 8757
1933 3447 4823 6487 7866 8784

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:18/03/24

DAY - ROSA SERIES Dr No:231
1st Prize Rs.100000/- 145839
2nd Prize Rs.7000/- 91866
3rd Prize Rs.3500/-
14777 23130 28626 31285 38602
57268 69447 69900 86277 99045
4th Prize Rs.200/-
0037 0915 1000 4279 4362 4498 5961
6936 9329 9491
5th Prize Rs.100/-
0616 4252 5352 5935 6003 6152 6532
6577 7430 8900
6th Prize Rs.50/-
0019 1045 2411 3781 5167 7599 8595
0207 1092 2444 3921 5516 7623 8600
0252 1141 2496 4145 5542 7671 8719
0348 1173 2747 4175 5865 7678 9203
0420 1263 2816 4301 5910 7830 9273
0501 1508 2843 4310 5923 7839 9631
0534 1555 3019 4314 5934 7905 9666
0546 1573 3121 4438 6336 8048 9764
0623 1588 3249 4511 6362 8274 9796
0644 1635 3306 4705 6596 8370 9837
0771 1729 3394 4843 6705 8399
0879 1841 3407 4913 6956 8477
0923 1900 3510 4945 7015 8513
0962 2094 3638 4947 7162 8573
1042 2373 3755 5067 7426 8591

DAY - DEAR SERIES Dr No:231
1st Prize Rs.100000/- 964232
2nd Prize Rs.7000/- 30363
3rd Prize Rs.3500/-
02129 06608 10470 15620 21882
26979 38795 46193 47681 72634
4th Prize Rs.200/-
0889 1386 4393 4437 6566 7060 8665
9151 9847 9981
5th Prize Rs.100/-
0674 0936 1861 1934 2734 3629 6681
7204 9485 9716
6th Prize Rs.50/-
0009 1394 2677 4703 6920 8241 8999
0029 1602 2914 4923 7076 8351 9163
0053 1676 3166 5094 7148 8358 9234
0290 1677 3259 5136 7174 8490 9442
0314 1694 3267 5438 7565 8507 9461
0403 1784 3296 5475 7566 8509 9572
0561 1806 3370 5479 7761 8595 9589
0651 1830 3413 5513 7790 8620 9633
0789 1841 3669 5548 7831 8632 9705
0808 1953 3710 5999 7869 8640 9746
0896 2180 3764 6421 7961 8663
0912 2213 4023 6546 8123 8756
1087 2249 4030 6811 8127 8758
1256 2586 4211 6861 8137 8814
1319 2668 4427 6917 8215 8931

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:18/03/24

DAY - THANGAM SERIES Dr No:231
1st Prize Rs.100000/- 883736
2nd Prize Rs.7000/- 21870
3rd Prize Rs.3500/-
09355 16051 30174 31374 49325
61048 65944 68666 73371 97180
4th Prize Rs.200/-
3432 3702 3828 5959 6359 6566 6920
7131 7895 8940
5th Prize Rs.100/-
0399 0614 2519 2710 3329 4360 6166
7620 8465 9566
6th Prize Rs.50/-
0065 1542 3112 4872 6188 7949 9349
0317 1696 3127 5072 6321 8033 9498
0361 1739 3196 5119 6415 8076 9505
0411 1793 3441 5168 6697 8181 9603
0812 1835 3480 5207 6974 8312 9770
0936 2240 3553 5389 7130 8412 9774
0980 2344 3658 5402 7320 8758 9897
0988 2399 4058 5433 7326 8892 9900
0997 2442 4133 5629 7427 8915 9934
1069 2458 4359 5827 7458 9013 9935
1280 2847 4375 5828 7516 9047
1292 2879 4530 5866 7591 9167
1315 2944 4539 6062 7630 9179
1417 2963 4811 6151 7887 9229
1442 3088 4849 6158 7937 9262

DAY - VAIRAM SERIES Dr No:90
1st Prize Rs.50000/- 672971
2nd Prize Rs.7000/- 27607
3rd Prize Rs.3500/-
16163 19902 20252 20470 22258
35482 38483 69677 96769 99592
4th Prize Rs.200/-
0724 4151 5167 5580 5755 6025 6675
6730 8705 8957
5th Prize Rs.100/-
1319 1367 1696 2051 2777 3893 4081
4820 6622 9761
6th Prize Rs.50/-
0154 1847 3521 5544 6596 7929 9084
0304 1881 3541 5655 6655 7975 9123
0335 2012 3680 5705 6692 8130 9287
0358 2260 3874 5712 6733 8346 9505
0500 2353 4064 5761 6835 8497 9525
0803 2599 4100 5779 6893 8543 9649
0855 2718 4188 5781 7063 8584 9753
0886 2783 4306 5866 7101 8605 9797
1002 3025 4449 6038 7245 8606 9897
1160 3052 4620 6117 7312 8644 9976
1175 3196 4625 6236 7342 8667
1197 3207 4737 6277 7621 8752
1361 3284 4767 6441 7632 8768
1440 3330 4917 6518 7747 8846
1813 3346 5362 6588 7815 8940

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:18/03/24

DAY - NALLANERAM SERIES Dr No:231
1st Prize Rs.50000/- 523212
2nd Prize Rs.7000/- 21576
3rd Prize Rs.3500/-
06424 21651 25154 40597 44879
47034 49928 55389 75311 99326
4th Prize Rs.200/-
0644 0962 1711 2014 2124 6255 6627
6965 8196 8515
5th Prize Rs.100/-
0275 0737 0919 2193 4325 4947 5328
7820 8478 9486
6th Prize Rs.50/-
0180 2041 3146 4602 5739 7590 9276
0283 2044 3197 4964 5742 7712 9303
0328 2266 3253 4994 5779 7726 9338
0385 2298 3610 5025 5856 7840 9607
0389 2319 3632 5084 5981 7981 9624
0423 2343 3674 5096 6147 8246 9704
0614 2386 3752 5123 6254 8338 9741
0748 2616 3795 5166 6697 8810 9843
0893 2682 3827 5194 6756 8986 9972
1117 2733 3857 5278 6798 9001 9980
1185 2748 3941 5380 6903 9007
1195 2946 3976 5408 6937 9103
1468 2986 4400 5536 7106 9165
1814 2987 4529 5546 7257 9260
1815 3097 4586 5553 7427 9265

DAY - MANI SERIES Dr No:90
1st Prize Rs.50000/- 315799
2nd Prize Rs.7000/- 76768
3rd Prize Rs.3500/-
07268 13301 20298 22358 23732
28401 34697 68646 78651 89366
4th Prize Rs.200/-
1565 2669 2766 3702 4592 5249 6317
7291 7477 7534
5th Prize Rs.100/-
1060 1500 1806 2989 4186 6109 6828
8186 8644 8877
6th Prize Rs.50/-
0230 2106 3320 5004 6921 8301 9314
0279 2192 3323 5284 6994 8430 9327
0364 2234 3512 5368 7093 8497 9328
0462 2399 3569 5633 7108 8517 9458
0484 2531 3685 5753 7283 8565 9502
0608 2574 3900 5869 7789 8703 9567
0868 2675 4070 5955 7798 8739 9572
0961 2677 4164 6198 7813 8744 9657
1016 2754 4228 6343 7862 8773 9865
1386 2856 4272 6516 7866 8857 9888
1423 2884 4445 6517 7876 8898
1602 2919 4661 6525 8112 9044
1799 3039 4799 6552 8157 9091
1832 3207 4803 6791 8238 9158
1871 3258 4997 6835 8262 9303

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:18/03/24

DAY - KUMARAN SERIES Dr No:231
1st Prize Rs.50000/- 723934
2nd Prize Rs.7000/- 48709
3rd Prize Rs.3500/-
03257 09531 34339 53887 60554
64691 86961 88870 90471 98343
4th Prize Rs.200/-
1844 2151 4010 4845 5317 5769 6262
6993 9138 9281
5th Prize Rs.100/-
0431 0526 0776 2946 3583 3960 6493
7296 8891 9652
6th Prize Rs.50/-
0084 0997 2749 4114 6099 7696 8893
0085 1053 2784 4261 6227 7709 9168
0089 1223 2818 4487 6338 7786 9242
0156 1243 3060 4546 6476 7919 9465
0238 1697 3077 4863 6882 8076 9502
0252 1727 3144 4870 6922 8077 9556
0323 1763 3429 5045 6997 8079 9778
0599 1934 3445 5476 7056 8112 9934
0631 2075 3630 5492 7216 8124 9953
0712 2103 3663 5530 7280 8132 9977
0730 2107 3722 5563 7375 8430
0810 2333 3796 5672 7541 8528
0829 2414 3908 5849 7583 8562
0873 2544 4068 5869 7586 8710
0979 2608 4110 5888 7599 8788

DAY - VISHNU SERIES Dr No:231
1st Prize Rs.50000/- 156107
2nd Prize Rs.7000/- 34982
3rd Prize Rs.3500/-
22793 28315 34989 43840 45231
67922 79543 80495 86184 86455
4th Prize Rs.200/-
0730 0901 0946 2678 2745 4476 4781
6137 8629 8896
5th Prize Rs.100/-
0873 1127 1782 2756 3443 6234 6898
7724 8152 9820
6th Prize Rs.50/-
0048 1281 2894 4797 6996 8208 9301
0050 1300 2942 5008 7170 8295 9302
0091 1453 3069 5155 7195 8317 9322
0128 1577 3262 5163 7291 8368 9371
0400 1659 3335 5298 7351 8377 9414
0411 1869 3589 5361 7417 8400 9590
0710 2132 3667 5399 7490 8451 9647
0713 2140 3779 5742 7630 8452 9656
0766 2380 3859 5918 7645 8497 9680
1037 2414 3927 5964 7772 8678 9915
1111 2437 4161 6043 7829 8788
1113 2443 4325 6463 8050 9032
1131 2534 4399 6556 8053 9089
1199 2537 4562 6628 8092 9194
1215 2539 4670 6835 8130 9287

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:18/03/24

DAY - SWARNALAXMI SERIES Dr No:231
1st Prize Rs.50000/- 449476
2nd Prize Rs.7000/- 84728
3rd Prize Rs.3500/-
16377 16884 27900 38387 38964
49818 51361 62477 73888 95446
4th Prize Rs.200/-
2831 2929 5535 6382 7075 7118 7152
7273 7952 8954
5th Prize Rs.100/-
0261 0751 1047 1647 2111 3022 4246
5829 8671 9752
6th Prize Rs.50/-
0165 2086 3466 4306 5683 7033 8578
0294 2160 3510 4434 5697 7045 8644
0864 2361 3605 4479 5741 7091 8712
0951 2372 3697 4709 5812 7124 8731
1022 2379 3746 4751 5865 7308 8955
1049 2518 3786 4767 5902 7487 9165
1100 2726 3908 4796 6003 7610 9166
1148 2926 3997 4886 6310 7701 9815
1450 3014 4019 4937 6515 7760 9894
1574 3057 4039 5015 6544 7954 9933
1632 3064 4052 5116 6648 8041
1723 3076 4090 5246 6771 8116
1882 3098 4103 5265 6798 8363
1898 3337 4181 5309 6807 8497
2084 3351 4183 5598 6940 8537

DAY - LION SERIES Dr No:90
1st Prize Rs.50000/- 761970
2nd Prize Rs.7000/- 59296
3rd Prize Rs.3500/-
15607 27185 37324 48744 59842
61575 72540 83638 94452 94967
4th Prize Rs.200/-
2331 3004 4627 5111 6326 6523 7307
7624 7673 7898
5th Prize Rs.100/-
3138 3177 4043 4322 6147 7967 8721
8790 9304 9785
6th Prize Rs.50/-
0083 0947 3015 4612 6267 7448 8637
0119 1055 3219 4620 6287 7506 8675
0122 1121 3416 4649 6339 7558 8783
0194 1710 3429 5171 6426 7560 8829
0244 1746 3462 5278 6468 7722 9027
0353 1856 3660 5280 6579 7883 9548
0432 1874 3669 5306 6770 7993 9610
0516 1877 3707 5514 6828 8017 9806
0529 1962 3935 5664 6856 8033 9946
0573 2101 3953 5825 7050 8069 9970
0640 2348 4113 5897 7110 8139
0686 2384 4300 5903 7127 8169
0715 2686 4381 5983 7142 8435
0731 2955 4438 6192 7221 8437
0828 2997 4540 6237 7413 8442

# లిక్కర్ స్కాంలో కవితే కీలకం!

## ఆప్ నేతలకు 100 కోట్ల చెల్లింపులో ఆమెది ప్రధాన పాత్ర: ఇడి

## ముగిసిన రెండోరోజు విచారణ

### అక్రమంగా అరెస్టు చేశారంటూ కవిత 'సుప్రీం'లో పిటిషన్

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంకు సంబంధించి కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) అధి కారులు సోమవారం ఢిల్లీలో ఒక ప్రకటన విడుదల చేస్తూ సంచలన విషయాలను వెల్లడించారు. ఢిల్లీ లిక్కర్ స్కాంను బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కవిత ఆప్ నేతలతో కలిసి ముందుండి నడిపారని, ఇందులో ఆమె కుట్రదారుగానే కాకుండా లబ్దిదారుగా కూడా వున్నారని ఈడీ అధికారులు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఆప్ నేతలకు జరిగిన వంద కోట్ల రూపాయల చెల్లింపులో కవితది ప్రధాన పాత్రగా ఈడీ అధికారులు అభివర్ణించారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటి వరకు ఢిల్లీ తెలంగాణ సహా ప లు ప్రాంతాలలో 245 చోట్ల సోదాలు చేసినట్లు, 15 మందిని అరెస్టు చేసినట్లు ఈడీ అధికారులు తెలిపారు . ఢిల్లీ లిక్కర్ స్కాంపై ఈడీ ఎట్టకేలకు అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. ఈ స్కాం రెండేళ్ల క్రితం వెలుగుచూడగా అప్పటి నుంచి మీడియాకు ఎలాంటి అధికార సమాచారం అందించని ఈడీ అధికారులు బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కవిత అరెస్టు తరువాత దీనిపై స్పందించి అప్పటి నుంచి ఇప్పటి వరకు ఏం జరిగిందనే దానిపై వివరాలు వెల్లడించింది. నాటి నుంచి నేటి వరకు ఢిల్లీ, హైదరాబాద్, చెన్నై, ముంబాయితో పాటు ఇంకొన్ని చోట్ల 24 ప్రాంతాలలో సోదాలు చేయగా మొత్తం 128.79 కోట్ల రూపాయలను జప్తు చేయడం జరిగిందని ఈడీ వెల్లడించింది. ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, ఆప్ నేత ఎంపి సంజయ్ సింగ్, విజయ్ నాయర్, రామచం ద్ర పిళ్లై సహా 15 మందిని అరెస్టు చేశామని ఈడీ పేర్కొంది. ఈ నెల 15వ తేదీన హైదరాబాద్‌లోని కవిత ఇంట్లో సోదాలు చేశామని, సోదాల సందర్బంగా కవిత సోదరుడు మాజీ మంత్రి కెటిఆర్ సహా కొందరు బంధువులు ఆటంకం కలిగించారని ఈడీ వెల్లడించింది. లిక్కర్ స్కాంలో ఆప్ నేతలతో కలిసి కవిత అక్రమాలకు పాల్ప డినట్లు విచారణలో తేలిందని, ఇందులో భాగంగా ఆప్ నేతలకు కవిత ఆమె బృందం వంద కోట్ల రూపాయలను చెల్లించినట్లు ఈడీ పేర్కొంది. ఢిల్లీ సిఎం అరవింద్ కే జ్రీవాల్, నాటి ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాతో కలిసి కవిత ఈ కుట్రకు పాల్పడినట్లు ఈడీ వెల్లడించింది. ఇదిలావుండగా లిక్కర్ స్కాంలో అరెస్టయిన కవిత సోమవారం నాడు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో ఈడీ అధికారులు తనను అక్రమంగా అ రెస్టు చేశారని, సుప్రీం కోర్టులో తన పిటిషన్ విచారణలో వుండగానే ఎలా అరెస్టు చేస్తారని కవిత ప్రశ్నించారు. గతంలో విచారణ సందర్బంగా తనకు సమన్లు జారీ చే యబోమని కోర్టుకు తెలిపిన ఈడీ అధికారులు దానిని ఉల్లంఘించి అరెస్టు చేశారని, ఇది చట్ట ఉల్లంఘనగా ఆమె అభవర్ణించారు. ఈ విషయంలో కోర్టు ఉల్లంఘనకు పాల్పడిన ఈడీ అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, తనకు న్యాయం చేయాలని కవిత కోరారు. కవిత తరపున ఆమె న్యాయవాది ఆన్‌లైన్‌లో ఈ పిటిషన్ దాఖలు చేశారు.

**ముగిసిన కవిత రెండవ రోజు విచారణ:** ఇదిలావుండగా ఢిల్లీ లిక్కర్ స్కాంకు సంబంధించి ఈడీ కస్టడీలో వున్న బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కవితను ఈడీ అధికారులు వరుసగా రెండవ రోజూ ఏడు గంటల పాటు విచారించారు. ఢిల్లీలోని ఈడీ ప్రధాన కార్యాలయంలో ఈ విచారణ జరిగింది. విచారణ సందర్బంగా లిక్కర్ స్కాంకు సంబంధించిన అనేక ప్రశ్నలను ఈడీ అధికారులు కవితను అడిగారని సమాచారం. దీంతో పాటు కవిత అక్రమంగా సంపాదించిన ఆస్తుల చిట్టాను ముందుంచి ఇవి ఎలా వచ్చాయని ప్రశ్నించినట్లు తెలిసింది. ఈడీ అధికా రుల ప్రశ్నల్లో కొన్నింటికి సమాధానాలు తెలిసిన కవిత మరికొన్నింటికి దాటవేసినట్లుగా సమాచారం. విచారణ తరువాత కవిత సాయంత్రం ఆరు గంటల నుంచి ఏడు గ ంటల మధ్య న్యాయవాదులు, కుటుంబ సభ్యులతో ములాఖత్‌కు అవకాశం ఇచ్చారు. ఈ ములాఖత్‌లో కెటిఆర్, హరీష్ రావు తదితరులు కవితతో మాట్లాడారు. కాగా కవిత విచారణ మంగళవారం కూడా జరగనుంది.

**మనీష్ సిసోడియా బెయిల్‌ను వ్యతిరేకించిన సిబిఐ:** మరోవైపు లిక్కర్ స్కాంలో అరెస్టయి 2023 ఫిబ్రవరి నుంచి తీహార్ జైల్లో వున్న ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను సిబి ఐ సోమవారం వ్యతిరేకించింది. దీనికి సంబంధించి సిబిఐ అధికారులు సోమవారం ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు చేస్తూ ఈ కేసులో మరిన్ని అరె స్టులు జరగాల్సి వుందని, ఈ క్రమంలో సిసోడియాకు బెయిల్ ఇవ్వడం సరైంది కాదని కోర్టును కోరింది.

### వారం - వర్జ్యం

**తేది: 19-03-2024,మంగళవారం,**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,**
**ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం**
**శిశిర ఋతువు, శుక్ల పక్షం**
దశమి రా 12:02, పునర్వసు రా 8:09,
వ,ఉ 07:10 -7:54,2)తె 4:59-6:44,
దు:ఉ 08:46 - 09:34, 2)రా 11:16-12:04,
శుభసమయం ఉ.7:00-7:50,
రాహుకాలం - మ . 03:00-4:30 వరకు.

### వార్తాఫలం

**మేషం:**ప్రముఖుల నుంచి కీలక సమాచారం అందుతుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారం బాగుంటుంది.

**వృషభ:**నిరుద్యోగులకు ఉద్యోగ లాభం వుండవచ్చు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**మిథునం:** మానసిక ప్రశాంతత పొందుతారు.ఆరోగ్య, వాహనాల, విషయంలో నిర్లక్ష్యం తగదు.

**కర్కాటకం:** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. రాజకీయ పైరవీలు లాభిస్తాయి.

**సింహం:** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. విద్య, ఉద్యోగ అవకాశాలు ఉంటాయి.

**కన్య:** పనులు సాఫీగా సాగుతాయి. అప్తుల నుంచి ఆహ్వానాలు అందుతాయి.

**తుల :** విద్య, ఉద్యోగావకాశాలు వుంటాయి. ఊరు మరే ప్రయత్నం కలిసి వస్తుంది.

**వృశ్చికం:**వివాహ, ఉద్యోగ ప్రయత్నాలు సాగిస్తారు. నూతన వస్తు, వస్త్ర కొనుగోలు.

**ధనుస్సు:** పాత మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. పనులు నిదానం పూర్తి చేస్తారు.

**మకరం :**దీర్ఘకాలిక ఋణాలు తీరుస్తారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**కుంభం:**నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. నూతన పెట్టుబడులు లాభిస్తాయి.

**మీనం:** గృహ నిర్మాణ ఆలోచనలు సాగిస్తారు. నూతన వ్యాపారాలు కలిసి వస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పోలవరంపై జగన్ విధ్వంసం, జాతికి ద్రోహం



**- చంద్రబాబు కృషితో పోలవరానికి జాతీయ ప్రాజెక్టుగా గుర్తింపు**

**- పోలవరం నిధులు దారిమళ్లించిన జగన్ సర్కారు: టిడిపి నేత దేవినేని ఉమ**

**అమరావతి, మార్చి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర విభజన చట్టంలో జాతీయ ప్రాజెక్టుగా గుర్తించబడి 100శాతం నిధులతో కేంద్ర ప్రభుత్వమే నిర్మాణం చేసే ప్రాజెక్టును సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మూర్ఖత్వం, నిర్లక్ష్యం, దోపిడీతో నాశనంచేసి జాతికి ద్రోహం చేశారని టిడిపి సీనియర్ నేత దేవినేని ఉమామహేశ్వరరావు విమర్శించారు.. సోమవారం పార్టీ కేంద్ర కార్యాలయంలోఆయన మీడియాతో మాట్లాడారు.. ప్రజావేదిక విధ్వంసంతో ఆరంభమైన జగన్‌రెడ్డి పాలన డయాఫ్రం వాల్ విధ్వంసంతో ముగిసిందన్నారు. జాతీయ ప్రాజెక్టు పోలవరాన్ని నాశనం చేశారన్నారు.. బహుళార్థ సాధకప్రాజెక్టు 960 మెవా. జలవిద్యుత్,
50లక్షల ఎరకాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సాగు చేసుకునే ప్రాజెక్టు అన్నారు. టిడిపి అధికారంలోకి రాకముందు కాలవల మట్టి పనులకే పరిమితం చేశారన్నారు. 5శాతం పనులు పూర్తికాలేదన్నారు. 7 ముంపు మండలాల నిర్వాసితుల డబ్బులు తినేశారని అన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి రూ.115 కోట్లు పరిహారం చెల్లించి, కేంద్ర పెద్దలతో ఒప్పించి, పనులు త్వరగా అవ్వటానికి కేంద్రం ఆధ్వరనయంలో రాష్ట్ర ప్రభుత్వం పనులు చేపట్టిందన్నారు. ప్రతి సోమవారం పోలవారంగా గుర్తించామన్నారు.. 28 సార్లు ప్రాజెక్టు సందర్శన, 32 సార్లు వర్చువల్ ఇన్‌స్పెక్షన్ దేశంలోని ఏ సిఎం ఇన్నిసార్లు ఒక ప్రాజెక్టును సందర్శించి ఉండరని అన్నారు. 5శాతంఅవ్వని పనులను 72 శాతం పూర్తిచేశామని దేవినేఇన తెలిపారు. దాదాపు 11,923 కోట్లు ఖర్చుపెట్టామని, జగన్ అయిదేళ్లలో రూ.5,825 కోట్లు మాత్రమే పనులు చేశారన్నారు. 15 నెలలు డయాఫ్రంవాల్ పనులు ఉద్దేశ్యపూర్వకంగా దెబ్బతీశారని విమర్శించారు.. జగన్‌రెడ్డి 58 నెలల పాటు పనులు చేయకుండా రూ.30 కోట్లు ఖర్చు చేసి గేట్లు ఎత్తి తర్వాత ఎత్తికెళ్లారన్నారు. కుప్పం గేట్లు మూన్నాళ్ల ముచ్చటగా సాగాయన్నారు. జలవనరుల రంగాన్ని నిర్వీర్యంచేశారన్నారు. ఏ ప్రాజెక్టులో ఏస్థాయిలో పనులు అయ్యాయో మేం పుస్తకం వేసి సమాచారాన్నిప్రజలకు అందించామన్నారు. 62 ప్రాజెక్టులను పరిగెత్తించి, 23 ప్రాజెక్టులు పూర్తిచేశామని, రూ.68,293 కోట్లు ఖర్చు పెట్టామని దేవినేని తెలిపారు.. జగన్‌రెడ్డి రూ.35,268 కోట్లు ఖర్చుపెట్టి ఒక్క ప్రాజెక్టుకు నీళ్లివలేదన్నారు.
పోలవరం రివర్స్ టెండరింగ్ డ్రామా ఆడి రూ.730 కోట్లు ఆదా చేశానని చెప్పి రూ.4వేల కోట్ల పనులు అంచనాలు పెంచుకున్నా రన్నారు. అక్టోబర్ 2020 వచ్చిన వరదలకు డయాఫ్రం వాల్ దెబ్బతిందని, నీతి అయోగ్ నియమించిన ఐఐటి హైదరాబాద్ స్పష్టం చేసిందన్నారు. నిర్వాసితులను గోదావరి ముంచి కేంద్రం ఇచ్చిన డబ్బులను రూ.2,500 కోట్లు నిర్వాసితులకు ఇవ్వకుండా దారి మళ్లించారన్నారు. రంపచోడ వరం, పోలవరం నియోజక వర్గాల్లో ఓట్లు హక్కు జగన్‌కు దేవినేని వ్యాఖ్యానించారు.

# రైల్వే నియామకాల్లో స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వాలి

- ఆధార్‌కార్డులో చిరునామా ప్రాతిపదికన స్థానికతను పరిగణనలోకి తీసుకోవాలి - వన్ వే రిక్వెస్ట్ బదిలీలను నివారించవచ్చు..


**గుంతకల్లు రైల్వే, మార్చి 18 ప్రభాతవార్త** భారతీయ రైల్వే మంత్రిత్వ శాఖ తాజాగా దేశ వ్యాప్తంగా చేపట్టిన ఖాళీల భర్తీ ప్రక్రియలో ఏ రాష్ట్రానికి చెందిన అభ్యర్థులను వారివారి సొంత రాష్ట్రాల్లోనే నియమిస్తే కుటుంబాలకు టెన్షన్‌లు ఉండకపోగా, రైల్వే అధికార యంత్రాంగానికి కూడా ఖాళీల, పనిభారం కూడా తగ్గుతుంది. దేశ వ్యాప్తంగా దాదాపుగా అన్ని రాష్ట్రాలల్లో 21 రైల్వే రిక్రూట్‌మెంట్ బో ర్డులు ఉండగా వీటికి నోడల్ ఆర్‌ఆర్‌బిగా బిహార్ రాష్ట్ర రాజధాని పాట్నాలోని రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు దేశంలోని అన్ని ఆర్‌ఆర్‌బిలకు నోడల్ ఆఆర్‌ఆల్‌బిగా పని చేస్తోంది. దీంతో ఉత్తరాధి రాష్ట్రాల అభ్యర్థులే తెలుగు రాష్ట్రాల్లో అత్యధికంగా ఎంపిక అవుతున్నారన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. సీన్ కట్ చేస్తే.. ఎలాగోల ఏదోవిధంగా రైల్వే ఉద్యోగాలకు ఎంపికై వచ్చిన అభ్యర్థులు ఇక్కడే కొనసాగుతారా అంటే అదికాదు. ఇక్కడ ఉద్యోగంలో చేరిన నాటి నుంచి మొదలు తమతమసొంత ప్రాంతాలకు ఎప్పుడెప్పుడు వెళ్లాలనే ఆలోచనతో పైరవీలు మొదలుపెడుతూ రోజులు గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు తాజాగా విడుదల చేసిన (రైల్వే శాఖ చేపట్టిన) ఎఎల్‌పి కేటగిరిలో 5696 ఖాళీలు ప్రకటించగా, టెక్నిషియన్ కేటగిరిలో 9,144 ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది. రానున్న రోజుల్లో ఎన్‌టిపిసి కేటగిరిల భర్తీకి కూడా నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో, దరఖాస్తుదారులు తమ దరఖాస్తులలో, ఆధార్‌కార్డులలో పేర్కొన్న చిరునామాలను పోల్చి చూసిన తర్వాతనే స్థానికతను గుర్తించి, నిర్దారించి పరిగణలోకి తీసుకుని ఆయా అభ్యర్థులకు వారివారి సొంత రాష్ట్రాలలోనే నియమిస్తే, స్థానిక అభ్యర్థులకు సమన్యాయం జరగడంతోపాటు, రాజ్యాంగం ప్రకారం అందరికీ సమానంగా ఉద్యోగ అవకాశాలు లభజంచే అవకాశ: ఉంటుంది. ముఖ్యంగా ఉత్తరాధి రాష్ట్రాలకు చెందిన బీహార్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్, ఒరిస్సా, ఉత్తర ప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి ఎంపికై వచ్చిన అభ్యర్థులు ఉద్యోగంలో చేరిన నాటినుంచి తమ సొంత ప్రాంతాలకు ఎప్పుడెప్పుడు వెళ్లాలనే ధ్యాసే తప్పిస్తే, ఉద్యోగం వచ్చింది సర్వీసును జాగ్రత్తగా చేసుకుందాం అనే ధ్యాస కంటే కూడా, వచ్చిన నాటి నుంచి ఎంతసేపు తమతమ ప్రాంతాలకు వెళ్లేందుకు తమ శక్తి, యువకులను ఉపయోగించి అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ పైరవీలు, చేసుకుంటూ తమతమ ప్రాంతాలకు తమకు బదిలీలు చేయాలని రైల్వే యాజమాన్యంపై తీవ్రమైన ఒత్తిడి తీసుకువచ్చి బదిలీలపై తమతమ ప్రాంతాలకు వెళ్లి పోతున్నారు.

# ప్రభుత్వ శాఖల వైబ్‌సైట్లలో జగన్, మంత్రుల ఫొటోలు తీసేయాలి

- రాష్ట్రఎన్నికల ప్రధానాధికారికి అచ్చెన్నాయుడు లేఖ



**అమరావతి, మార్చి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రానికి సంబంధించి 23 వివిధ ప్రభుత్వ శాఖల వెబ్‌సైట్‌లలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రుల బొమ్మలను తొలగించాలనికోరుతూ రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి లేఖ రాశారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 16, మధ్యాహ్నం 3గంటలకు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి కోడ్ అమలులోకి వచ్చిందన్నారు. ఎన్నికల నిబంధల ప్రకారం కోడ్ అమల్లోకి వచ్చిన క్షణం నుంచి ప్రభుత్వ వెబ్‌సైట్ పేజీల్లో రాజకీయ పార్టీలకు చెందిన వారి ఫొటోలు ఉండరాదని పేర్కొన్నారు. కానీ, ప్రభుత్వ వెబ్ పేజీల్లో నేటికీ సిఎం, మంత్రుల బొమ్మలు దర్శనమిస్తున్నాయని అచ్చెన్నాయుడు రాసిన లేఖలో తెలిపారు. కావున...సిఎం, మంత్రులు, రాజకీయ నాయకుల చిత్రాలను తొలగించాలంటూ వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన సెక్రటరీలకు, శాఖాధిపతులకు ఆదేశాలు జారీ చేయాలని అచ్చెన్నాయుడు విజ్ఞప్తిచేశారు.



ఐఐటిలో పర్యావరణ పరిక్షణపై జరిగిన సెమినార్‌లో పాల్గొన్న వివిధ ఐఐటిల ప్రొపెసర్లు

# ఐఐటిలో సిమెంటీషియన్ మెటీరియల్స్‌పై హై ఎండ్ వర్క్‌షాప్

**శ్రీకాళహస్తి, మార్చి 18 ప్రభాతవార్త** తిరుపతి ఐఐటి సివిల్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ డిపార్టుమెంట్ సిమెంటీయస్ మెటీరియల్స్ క్యారెక్టరైజేషన్ మరియు లాబొరేటరీ టెస్టింగ్‌పై హై ఎండ్ వర్క్‌షాపుని విజయవంతంగా ప్రారంభించారు. యాకల్సిలరేట్ విజ్ఞాన పథకం కింద సైన్సు అండ్ ఇంజనీరింగ్ రీసెర్చ్ బోర్డు స్పానర్ చేసిన ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్ ఈనెల 18 నుంచి 24వ తేదీ వరకు జరుగనుంది. ఈవర్క్‌షాపును ఐఐటి కాన్పూర్ నుంచి ప్రొపెసర్ సుధీర్‌మిశ్రా ఐఐటి తిరుపతి నుంచి ప్రొపెసర్ జైన్ మరియు ప్రొపెసర్ అనిల్‌కుమార్‌తో కలసి వర్క్‌షాపును ప్రారంభించారు. ప్రొపెసర్ సురేష్‌జైన్ డిపార్ట్‌మెంట్‌కు సంబందించిన అంతరదృష్టితో కూడిన పరిచయంతో ప్రారంభించారు. హాజరైన వారికి సాదర స్వాగతం పలికారు. ప్రొపెసర్ అనిల్‌కుమార్ ఐఐటి తిరుపతి ఇన్‌స్టిట్యూట్ మరియు దాని ఉత్తమ విధానాలపై సమగ్రనివేదికను అనుసరించారు. కాన్పూర్ నుంచి విచ్చేసిన ఐఐటి ప్రొపెసర్ సుధీర్‌మిశ్రా పేస్ట్, మోర్టార్ మరియు కాంక్రీట్ సహా సిమెంటీయన్ సిస్టమ్‌లను పరిశీలించిన ఆయన మద్యాహ్నం ప్రయోగశాల సెషలలకు అంకితం చేశారు. ఈవర్క్‌షాపులో ఐఐటిలు, ఎన్‌ఐటిలు మరియు ఇతర ప్రముఖ సంస్థల నుంచి 50మందికి పైగా పాల్గొనే వారు. డాక్టర ప్రసన్నకుమార్ బెహరా,డాక్టర్ రాహుల్ ఈ అనుభవాన్ని సమన్వయం చేస్తున్నారు.

# ఎసిబి వలలో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ వెహికల్ డిపో ఇన్‌చార్జి

**విజయవాడ,మార్చి18,ప్రభాతవార్త:** విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ వెహికల్ డిపోలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు.డిపో ఇనార్జ్ ఏఈ ఈశ్వర్‌కుమార్‌ను ఏసీబీ అధికారులు పన్నిన ఉచ్చులో బిగుసుకున్నారు. మున్సిపల్ కార్పోరేషన్ వెహికల్ డిపోలో పనిచేస్తున్న ఉద్యోగుల పనితీరుపై పలు అవినీతి ఆరోపణలున్నాయి. కాంట్రాక్టుర్లు నుంచి భారీగా పలు అంశాల్లో అక్కడి అధికారులు భారీగా లంచాలను డిమాండ్ చేస్తున్నారనే ఫిర్యాదులు ఎక్కువగా ఉండటంతో మున్సిపల్ కార్పోరేషన్ వెహికల్ డిపోపై ఏసీబీ అధికారులు దృష్టి పెట్టారు.ఏసీబీ బంగార్రాజు సూచనల మేరకు డిపో ఇనార్జ్ ఏఈ ఈశ్వర్‌కు అతను డిమాండ్ చేసిన మొత్తం రూ.50వేలుకు ఒక కంట్రాక్టరు ఇచ్చి పంపించారు. సరిగ్గా కాంట్రాక్టరు ఈశ్వర్‌కుమార్‌కు లంచం అందిస్తుండగా అతన్ని ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టు కున్నారు. అతన్ని ఏసీబీ పద్ధతుల్లో శాస్త్రీయంగా పరీక్షలు చేసిన తరువాత అదుపులోకి తీసుకున్నారు.పూర్తి విచారణ అనంతరం కేసు నమోదు చేసారు.అతనిపై రిమాండ్ రిపోర్టు సిద్ధం చేస్తున్నారు.కాంట్రాక్టరు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దాడి చేసామని ఏసీబీ అధికారులు తెలిపారు.కార్పోరేషన్‌లో ఇతర విభాగాల్లోను అవినీతి ఆరోపణలున్నట్లు వారు తెలిపారు. ఆయా ఫిర్యాదులపై దృష్టి పెట్టినట్లు తెలిపారు.

# స్వచ్ఛందంగా ఎనిమిది నాటు తుపాకులు పోలీసులకు అందచేత

**రాజవొమ్మంగి, మార్చి 18, ప్రభాతవార్త** అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో ఎనిమిది నాటు తుపాకులను పోలీసులకు అప్పగించారని సిఐ సన్యాసి నాయుడు తెలిపారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలుతో వారం రోజుల్లో నాటు తుపాకులు, లైసెన్స్‌లేని తుపాకులను అప్పగించమని తెలియజేయడం జరిగిందని సిఐ అన్నారు. సోమవారం సిఐ సన్యాసినాయుడు పాత్రికేయు లుతో మాట్లాడుతూ రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్ పరిధిలో కింద్ర గ్రామం నుండి రెండు తుపాకులు, జెడ్డంగి పోలీస్‌స్టేషన్ పరిధిలో వాతంగి, ఒకుర్తి గ్రామాల నుండి ఆరు తుపాకులను స్వచ్ఛందంగా పోలీసులకు అందచేసారన్నారు. ఎవరైనా నాటు తుపాకులు, లైసెన్స్ లేని తుపాకులు స్వచ్ఛందంగా అప్పగించాలన్నారు. లేని యెడల వారిపై భారతీయ ఆయుదాల చట్టం ప్రకారం కేసు నమోదు చేస్తామన్నారు. రాజవొమ్మంగి, జెడ్డంగి ఎస్‌ఐలు, సిబ్బందిని సిఐ సన్యాసినాయుడు అభినందించారు. ఈకార్యక్రమంలో సిఐ సన్యాసి నాయుడు, రాజవొమ్మంగి ఎస్‌ఐ వెంకయ్య, జెడ్డంగి ఎస్‌ఐ టి.రఘునాధరావు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణం

## నడకమార్గంలో 'నిత్యసంకీర్తనార్చన'



**తిరుమల,మార్చి 18ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ సనాతన ధర్మాన్ని మరింతగా వ్యాప్తిచేయడంలో భాగంగా దేశవిదేశాల నుండి తిరుమలకు కాలినడకన విచ్చేసే భక్తులకు మరింత ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా త్వరలో "నిత్యసంకీర్తనార్చన" చేపట్టేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇందుకు తిరుపతి అలిపిరి నడకమార్గంలోని గాలిగోపురం, 7వమైలు ఆంజనేయస్వామివిగ్రహం, మోకాళ్ళమిట్ట ప్రాంతాలను ఎంపిక చేశారు. ఈ చోట్ల నిరంతరాయంగా ఉదయం నుండి రాత్రి వరకు ఏడుకొండల్లో నడచివచ్చే భక్తులకు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి గానామృతాన్ని వీనులవిందుగా వినిపించనున్నారు. తిరుమలకు నడచివచ్చే భక్తులకు మనసు పూర్తిగా దేవునిపైనే లగ్నం చేసేలా, ఇతరత్రా వ్యాపకాలపై దృష్టి మరల్చకుండా ఈ సంకీర్తనార్చనతో ఉపయోగం ఉండేలా టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి భక్తితత్త్వంతో కూడిన అంశాలపై దృష్టి సారించారు. భక్తులకు ఉపయోగపడే విధంగా మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టేందుకు కృతనిశ్చయులవు తున్నారు. అనాదికాలం నుండి ఇప్పటికీ నడకదారి భక్తులు మెట్లమార్గంలో తిరుమలకు చేరుకునే సమయంలో "ఏడుకొండల వాడా...ఆపదమొక్కులవాడా... అనాథ రక్షకా... వడ్డీకాసుల వాడా గోవిందా... గోవింద"అంటూ నామస్మరణ చేసుకుంటూ సునాయాసంగా మెట్లెక్కుతున్నారు. రానున్న రోజుల్లో ఇంకా మరింతగా భక్తివాతావరణం కల్పించేందుకు నిత్యసంకీర్తనార్చన పేరుతో ప్రత్యేక వేదికలు ఏర్పాటు కానున్నాయి. ఈ శిబిరాల్లో అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు, దాససాహిత్య ప్రాజెక్టు కళాకారులతో బాటు హిందూ ధర్మప్రచారపరిషత్‌కు చెందిన కళాకారులు కూడా రోజువారీగా ,విడతల వారీగా ఈ సంకీర్తనార్చన కార్యక్రమాల్లో భాగస్వాములు కానున్నారు. ఈ మంచి కార్యక్రమం భక్తుల్లో మరింత ఆధ్యాత్మిక భావన ఉట్టిపడేలా చేయనుంది. మెట్లమార్గంలో మూడుచోట్ల నిత్యసంకీర్తనార్చన కార్యక్రమాలు చేపట్టే విషయంగా గత నెలలో జరిగిన టిటిడి పాలకమండలి సమావేశంలోనూ చర్చించి ఆమోదించారు. త్వరలోనే వేసవిసెలవులుకు ఇది కార్యరూపం దాల్చనుంది. అంతేగాక రోజువారీగా 20వేలమందివరకు భక్తులు కాలినడకన తిరుమలకు చేరుకుంటున్నారు. వారాంతం, ప్రత్యేక పర్వదినాల్లో ఈ సంఖ్య మరింతగా 30వేల వరకు కూడా ఉంటుంది. ఇంతమంది భక్తులు కాలినడకన దేవుని నామస్మరణ చేసుకుంటూ వస్తుండటం భక్తివిశ్వాసాలతో ముడిపడిన అంశం.

## శ్రీవాణికి పెరుగుతున్న డిమాండ్

## ప్రముఖులందరూ బ్రేక్ దర్శనాలకు సుముఖత

**తిరుమల, మార్చి 18 ప్రభాతవార్త ప్రతినిధి :** శ్రీవాణిట్రస్ట్ ద్వారా అమలవుతున్న విఐపి బ్రేక్ దర్శనాలకు ఎన్నికల కోడ్ పుణ్యమా అని డిమాండ్ పెరిగింది. ఇదివరకు డబ్బున్న ధనవంతులే శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా బ్రేక్ దర్శనం టిక్కెట్లు పొందేవారు. 10,500 రూపాయలు చెల్లిస్తున్న భక్తులు 10వేల రూపాయలు ట్రస్ట్‌కు విరాళంగా, 500 రూపాయలు టిక్కెట్ కొనుగోలుచేస్తున్నారు. ఇప్పుడు ఎన్నికల కోడ్ అమలుతో దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖులు, ప్రోటోకాల్ లేని వ్యక్తులు తిరుమలకు చేరుకుని వారివారి ఆధార్‌కార్డుల ఆధారంగా శ్రీవాణి బ్రేక్ దర్శనాలు తీసుకుని విఐపి బ్రేక్ దర్శనం చేసుకునేందుకు సుముఖత చూపుతున్నారు. ఈ విధానం అమలైన తొలిరోజే వెయ్యికిపైగా టిక్కెట్లు కొనుగోలు చేశారు. రానున్న ఈ రోజుల్లో శ్రీవాణి టిక్కెట్లుపై ఆధారపడే ప్రముఖుల సంఖ్య పెరగనుంది. ప్రస్తుత పరిస్థితుల్లో శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శనాలు అపరిమితంగా జారీ చేసేందుకు టిటిడి కసరత్తు చేసింది.

# 'ప్రజాగళం' విజయంతో జగన్ వెన్నులో వణుకు

**- 'కూటమి' బిసి డిక్లరేషన్‌పై బిసిల్లో హర్షం**

**- ప్రధాని సభలో భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించాల్సిన బాధ్యత డిజిపికి లేదా?**

**- మీడియా సమావేశంలో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర**



**అమరావతి, మార్చి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** ఒకవైపు 'ప్రజాగళం' సభ విజయవంతం, మరోవైపు కూటమి బిసి డిక్లరేషన్‌పై ప్రజల్లో హర్షం వ్యక్తమవుతుండటంతో జగన్‌రెడ్డికి వెన్నులో వణుకు మొదలైందని టిడిపి సీనియర్‌నేత, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ప్రజాగళం సభకు లక్షలాదిగా ప్రజలు తరలివచ్చారని ఆయన అన్నారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్మారని అన్నారు. సోమవారం ఆయన టిడిపి కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ప్రజాగళం సభతో అక్కడకు వచ్చిన ప్రజానీకంతో జాతీయ రహదారిపై సుమారు 20కి.మీపైగా వాహనాలు స్తంభించి పోయాయని అన్నారు. సభకు పది లక్షల మందికిపైగా ప్రజలు హాజరయ్యారన్నారు. ఇంత భారీగా జరుగుతున్న సభ విషయంలో పోలీసుల వైఖరి, పోలీసుల వైఫల్యం స్పష్టంగా కన్పించిందన్నారు. ప్రధాని సభకు అక్కడ భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించాల్సిన బాధ్యత డిజిపిక లేదా? అని ప్రశ్నించారు.. ట్రాఫిక్‌ను నియంత్రించాల్సిన పోలీసులు, బారికేడ్లు పెట్టి ఆపేయటమేంటని నిలదీశారు. వాహనాలు కదలకుండా నిలువరించటం వెనుక జగన్‌రెడినడ హస్తం ఉందన్నారు.. మరోవైపు సౌండ్ సిస్టమ్ వద్ద రక్షణగా ఉండాల్సిన పోలీసులు ఏమైపోయారు అని అన్నారు.. చంద్రబాబు, పవన్, మాట్లాడినపుడు అడ్డంకులు సృష్టించారని అన్నారు.. చివరికి ప్రధాని మంత్రి మాట్లాడినపుడు కూడ మైక్ సమస్య సృష్టించటం జగన్ నీతిమాలినతనానికి నిదర్శనం అని అన్నారు.. ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని కుతంత్రాలకు పాల్పడి సభను అడ్డుకోవాలని ప్రయత్నించినా,, వారి తరం కాదన్నారు. ఎస్పీజీ, జడ్‌ప్లస్, జడ్, జడ్‌వైప్లస్, వై క్లాస్ సెక్యూరిటీ కలిగిన ప్రముఖులు హాజరైన సభలో భద్రతా ఏర్పాట్లు ఇలాగేనా? చూసేది అని నిలదీశారు.
ఎన్నికల షెడ్యూల్ ప్రకటించి, ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, అయినా ఇంకా కొంతమంది అధికారులు జగన్‌రెడ్డి అడుగులకు మడుగులొత్తుతున్నారని అన్నారు. టిడిపి జెండాలు, ఫ్లెక్సీలు తొలగించటంపై ఉన్న శ్రద్ధ, వైపిసి ఫ్లెక్సీలపై ఎందుకుచూపటం లేదని పేర్కొన్నారు. ఇళ్లపై అభిమానంతో ఏర్పాటు చేసుకున్న జెండాలను కూడ పీకటం అధికారుల అత్యుత్సాహానికి నిదర్శమని అన్నారు. జగన్‌రెడ్డి కోసం పనిచేస్తున్న అధికారులు పద్ధతి మార్చుకోవాలన్నారు. లేకుంటే తీవ్ర పరిణామాలుంటాయని చెప్పారు. టిడిపి,బిజెపి, జనసేన కూటమి తాజాగా బిసి డిక్లరేషన్‌నుప్రకటించిందని, అధికారంలోకి వస్తే ఏం చేస్తామో చెబుతూ డిక్లరేషన్ విడుదల చేశామని అన్నారు. అది చూసినప్పటి నుంచి జగన్‌రెడ్డికి నిద్ర లేకుండా పోయిందని కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. ఈ డిక్లరేషన్‌తో తమ బతుకులు మారతాయనే భరోసా బిసి వర్గాల్లో కల్గిందని, బిసిలకు మేలు చేసేది, చేయగలిగేది టిడిపి, జనసేన, బిజెపి మాత్రమేనని ప్రజలు తెలుసుకున్నారని అన్నారు. కోల్పోయిన రిజర్వేషన్లను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పునరుద్ధరించకుంటామని అన్నారు. అన్ని నామినేటెడన పదవుల్లో 34శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని తెలిపారు. ప్రతి సామాజిక వర్గానికి న్యాయం చేసి తీరుతామని చెప్పారు.. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టేందుకు ప్రజలుసిద్ధమయ్యారని, ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేసుకుంటామని ప్రజలు నినదిస్తున్నారని రవీంద్ర పేర్కొన్నారు.

# 'భువనమ్మ వచ్చింది.. భరోసా ఇచ్చింది' వీడియోసాంగ్ సిడి ఆవిష్కరణ

- పాల్గొన్న టిడిపి సీనియర్ నేతలు షరీఫ్, టిడి జనార్ధన్, ధూళిపాళ్ల



సోమవారం టిడిపి జాతీయ కార్యాలయంలో వీడియోసాంగ్‌సిడిని ఆవిష్కరిస్తున్న పార్టీ నేతలు ఎంఎ షరీఫ్, టిడి జనార్ధన్, ధూళిపాళ్ల, బిటినాయుడు, దారపనేని నరేంద్ర, నీలాయపాలెం తదితరులు

**అమరావతి, మార్చి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి చేస్తున్న 'నిజం గెలవాలి' కార్యక్రమంపై పార్టీ నాయకులు దారపనేని నరేంద్ర, పెద్ది వంశీ ఆధ్వర్యంలో రూపొందించిన 'భువనమ్మ వచ్చింది- భరోసా తెచ్చింది' అనే పాట ను పార్టీకేంద్ర కార్యాలయంలో టిడిపి నేతలు ఆవిష్క రించారు. చంద్ర బాబు అరెస్టు సమయంలో పార్టీ కార్యకర్తలు మనస్థాపానికి గురై 206 మంది మృతి చెందారు.. వారి కుటుంబాలను నారా భువనేశ్వరి 'నిజం గెలవాలి' పేరుతో పరామర్శించి వారిని ఆదుకుంటున్నారు.
ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ నాయకుల రూపొందిన పాటను పార్టీ సీనియర్ నేత ఎంఎ షరీఫ్, టిడి జనార్ధన్, దూళిపాళ్ల నరేంద్రకుమార్, బిటి నాయుడు, పార్టీ మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర, నీలాయపాలెం విజయ్ కుమార్, మర్రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నాదెండ్ల బ్రహ్మం చౌదరి తదితరులు సంయుక్తంగా ఆవి ష్కరించారు. కుటుంబ పెద్దలను కోల్పోయి దిక్కు తోచని స్థితిలో ఉన్న పార్టీ కార్య కర్తల కుటుం బాల్లో నిజం గెలవాలి.. కార్య క్రమాన్ని నిర్వ హిస్తున్న భువనేశ్వరి భరోసా నిస్తూ ముందుకు సాగుతున్నారు. 'భువనమ్మ వచ్చింది.. భరోసా తెచ్చింది.. పాట ఆవిష్కరణ సందర్భంగా నాయ కులు మాట్లాడారు. రాష్ట్రం వ్యాప్తంగా 206 మంది కార్యకర్తలు చంద్రబాబు అక్రమ అరెస్టును జీర్ణించుకోలేక గుండెపోటుతో మృతిచెందారని, ఇప్పటి వరకు నారా భువనేశ్వరి 33 రోజుల్లోన్ల 10 విడతలుగా, 20 పార్లమెంట్ నియోజక వర్గాలు, 66 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 6,092 కి.మీ సుదీర్ఘప్రయాణం చేసి 149 మంది కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి, వారికి ఆర్థికసాయం అందించారన్నారు. వారిలో మనో ధైర్యాన్ని నింపారని తెలిపారు. కార్యకర్తల కుటుంబాల్లో కొంతమందికి ఎన్టీఆర్ ట్రస్టులో చదువుకునేఅవకాశాన్ని కల్పించారనిపేర్కొన్నారు.

# అమ్మవారి ఉత్సవాలు విజయవంతం అయ్యేందుకు సహకరించండి

**- కొత్తపేట ఆర్డీఒ జీవివి సత్యనారాయణ**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 18, ప్రభాతవార్త :** ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాల ఆరాధ్య దైవమైన ఆలమూరు మండలం చింతలూరు శ్రీ నూకాంబిక అమ్మవారి ( నూకాలమ్మ) జాతర, తీర్థ మహోత్సవ ఉత్సవాలు విజయవంతం అయ్యేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కొత్తపేట ఆర్డీఓ జీవివి సత్యనారాయణ తెలిపారు. ఆలమూరు తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఆయన అధ్యక్షతన ఉత్సవాలపై పలు శాఖల అధికారులు, నాయకులు, భక్తులతో సమీక్ష సమావేశాన్ని అమ్మవారి ఉత్సవ కోఆర్డినేషన్ ఛైర్మన్, ఆర్డీఓ సత్యనారాయణ అధ్యక్షతన దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ డి నాగ మల్లేశ్వరరావు, రామచంద్రపురం దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ బాలాజీ రాంప్రసాద్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేశారు.

# శాటిలైట్ ఫోన్లపై టాస్క్‌ఫోర్స్ అధికారులకు శిక్షణ



శిక్షణ ఇస్తున్న ఉన్నతాధికారులు

**తిరుపతి, మార్చి 18 ప్రభాతవార్త** టాస్క్‌ఫోర్స్ సిబ్బంది కూంబింగ్ సమయంలో వినియోగించే శాటిలైట్ ఫోన్ల వినియోగంపై బిఎస్‌ఎన్‌ఎల్ అధికారులు సోమవారం టాస్క్‌ఫోర్స్ అధికారులకు శిక్షణ కల్పించారు. బిఎస్‌ఎన్‌ఎల్ ఎజిఎం లక్ష్మీనారాయణ శాటిలైట్ ఫోన్ల పనితీరు గురించి వివరించారు. ఎలాంటి ప్రాంతాల్లో శాటిలైట్ ఫోన్లు వినియోగించాలి, వాటి వలన కలిగే ప్రయోజనాల గురించి విశదీకరించారు. ఈ సందర్భంగా గ్రూప్ డిస్కషన్ నిర్వహించారు. తర్వాత టాస్క్‌ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ ఆపరేషనల్ బృందాలతో సమావేశమయ్యారు. శాటిలైట్ ఫోన్ల ద్వారా సమాచారం ఎవరికి ఎలా చేరవేయాలో వివరించారు. దీనిద్వారా అత్యవసర సమయాల్లో ఓ బృందం నుంచి మరో బృందం సహకారం తీసుకునే వీలుందన్నారు. ఎర్రచందనం స్మగ్లర్లను పట్టుకునేందుకు ఈ విధానం ఎంతో దోహదపడుతుందన్నారు.కార్యక్రమంలో డిఎస్పీ చెంచుబాబు, ఆర్ఐ సురేష్‌కుమార్‌రెడ్డి, ఆర్‌ఎస్‌ఐలు, ఆపరేషన్ టీమ్‌లు పాల్గొన్నారు.

సజ్జనులు ఏది న్యాయమో చూస్తారు, అల్పులు ఏది లాభమో అని ఆలోచిస్తారు.

-సిసి.కాల్టన్

# పేదల ఓటుకు పెద్దల పోటు

ఎలాంటి అవకతవకలకు, అవినీతికి, అన్యాయాలకు పాల్పడకుండా సంఘంలో మంచివారుగా బతకాలని త్రికరణశుద్ధిగా భావిస్తున్నాపరిస్థితుల ప్రభావంతో కొందరిపై చెడ్డముద్రపడుతోంది. మరికొందరు ఎప్పుడెప్పుడు పరులను మోసంచేద్దామా? దగా చేసి అందలమెక్కుదామా? తదితర ఆలోచనలతో ఉన్నా చెడ్డపనులు చేసే అవకాశంరాక వారు మంచివారుగా మిగిలిపోతున్నారు. దేశవ్యాప్తంగా పార్లమెంటుకు ఎన్నికలతోపాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా,సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు ఎన్నికల నోటిఫికేషన్ ఆదివారం కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రకటించింది. నోటిఫికేషన్‌రాకముందు నుంచే ఎన్నికలకు ఆయాపార్టీలు సమాయత్తం అవుతున్నాయి. కొన్ని పార్టీలు అభ్యర్థులను కూడా ప్రకటించాయి. ఆదివారం ఆంధ్రప్రదేశ్‌లోని చిలకలూరు పేట సమీపంలో భారీబహిరంగ సభలో పాల్గొని దేశప్రధాని ఎన్నికల శంఖారావాన్ని పూరించారు. ఈసమావేశం ఏర్పాటుకు తెలుగుదేశం, జనసేనతోపాటు బిజెపి కార్యకర్తలు నాయకులు పెద్దఎత్తునే శ్రమచేశారు. ఈసారి ఎన్నికల నిబంధనలను ఏమేరకు పాటిస్తారు? ఎన్నికల కమిషన్ నిర్వహణలో ఏమాత్రం సమర్థవంతంగా వ్యవహరిస్తుందనే అంశాలపై ప్రజాస్వామ్యవాదుల్లో తర్జనభర్జనలు జరుగుతున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందు నుంచే మద్యం, కానుకలు, డబ్బు, ఆయా ప్రదేశాలకు వ్యూహం ప్రకారం కొందరు అభ్యర్థులు, మరికొందరు పార్టీ నేతలు చేర్చుకున్నారని చెప్పొచ్చు. మరొకపక్క ఓటర్లు కూడా ఈ ఎన్నికల్లో ఏమి అడగాలా? ఏ పార్టీ నుంచి ఏమితీసుకోవాలనే దాంట్లోనే నిమగ్నమైపోయారు. ఎన్నికల సమయంలో తప్ప మనం అడిగిన పనులు నేతలు చేయరనే భావనతో గట్టిగా పట్టుబట్టి తమ కోరికలు తీర్చినవారికే ఓట్లు వేస్తామని గతంలో చెప్పేవారు. గుడి, గోపురాలు, కమ్యూనిటీహాళ్లు, మంచినీటి సమస్య యువజన సంఘాలు, క్రీడాసామాగ్రి,మొదలుకొని విహార యాత్రకు వెళ్లేందుకు బస్సుల ఏర్పాటుకు తదితర కోరికలు కోరేవారు. దీర్ఘకాలిక ప్రయోజనాలను వదిలి తాత్కాలికమైన ఆలోచనలతో తమ డిమాండ్లను నేతల ముందు పెట్టేవారు. ఇప్పుడు రోజులు మారిపోయాయి. కోరికలూ మారాయి. ఓటువేస్తే తమకు ఏపాటి లాభమనే ఆలోచన వైపు మొగ్గుచూపుతున్నారు. పలానాపార్టీ వారు మీరెంతిస్తారు? అంటూ నేరుగా అడిగే దురదృష్టపు పరిస్థితులు ఏర్పడ్డాయి. ఫలితంగా ఓటుకు రేటు కట్టి కొనుగోలు చేసే స్థాయికి ప్రజాస్వామ్యం దిగజారిపోయింది. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఖర్చు చేయాల్సిన డబ్బు కన్నా నలభై, యాభైరెట్లు ఎక్కువగా ఖర్చు పెట్టాల్సి వస్తుంది. అంతటి ఆర్థిక, అంగబలం ఉన్నవారే ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. పార్టీలు కూడా టిక్కెట్ కేటాయించే ముందు ఆ అర్హతనే పరిగణనలోకి తీసుకుంటున్నారు. ప్రజలకు ఏమేరకు సేవ చేయగలుగుతారన్న విషయం దాదాపు ఏపార్టీ పట్టించుకోవడం లేదు. ఫలితంగా ప్రజాసేవ చేయాలనే తపన ఉన్నవారు అంతోఇంతో నిజాయితీతో వ్యవహరించేవారు.వ్యయాన్ని భరించలేక ఎన్నికలకు దూరం అవుతున్నారు. ప్రజాస్వామ్యవ్యవస్థ మనుగడకు ఇది ఏమాత్రం శ్రేయస్కరం కాదు. కోట్లాది రూపాయలు ఖర్చుపెడుతున్నవారికి తమ పెట్టుబడి తిరిగి రాబట్టుకోవాలని ఉండడం సహజం. అందుకే రాజకీయంలో అవినీతి ఒక భాగమైపోయింది. అవినీతి పెరగడానికి పరోక్షంగా ప్రజలే కారకులని విమర్శించేవారు లేకపోలేదు. 'పసరంగు దొంగదైనా పసరికాపరి తప్పు, రాజు దుష్టుడైనా ప్రజల తప్పు అన్నట్టుగానే నేరచరితులు, అవినీతిపరులు అందలమెక్కడంలో ప్రజల పాత్రఎంతో కీలకమని వాదించేవారు ఉన్నారు. కానీ వీటన్నింటిని మించి ఎన్నికలు చట్టబద్ధంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు పటిష్టమైన ఎన్నికల కమిషన్ ఉంది. ఈ కమిషన్ ఏర్పడి ఇప్పటికీ డెబ్బైయేళ్లు దాటిపోయింది.1951నాటి ప్రజాప్రాతినిధ్యం చట్టంలో కొన్నిలొసుగులు,లోపాలు ఉన్నమాట వాస్తవమే. వాటిని సంస్కరించాల్సిన అవసరం కూడాఉంది.అందులో మరో వాదనకు తావులేదు. వీటిని అధ్యయనం చేసిన గోస్వామి కమిటీ నివేదిక,ఆ తర్వాత ఇంద్రజిత్‌గుప్తకమిటీ సిఫారసులు కానీ, లా కమిషన్ నివేదికలు పరిగణనలోకి తీసుకొని పూర్తిగా పకడ్బందీగా సంస్కరించి పటిష్టమైన చట్టాన్ని చేయాల్సిన అవసరం ఉంది. అయితే ఉన్న చట్టాలను ఏమేరకు అమలు చేశారన్నదే ప్రశ్న. పూర్తిగా సంస్కరణలు చేపట్టేవరకు ఎన్నికల్లో అవినీతి అక్రమాలు సమర్థవంతంగా అరికట్టలేమనే వాదనలో అంత పసలేదనిపిస్తోంది.1951లో ఏర్పడిన ఎన్నికల కమిషన్‌కుఎందరో అధికారులు వచ్చారు, వెళ్లారు. 1990 డిసెంబరులో సిఇసి పీఠాన్ని తిరువళ్కడ నారాయణ అయ్యర్ శేషన్ అధిష్టించేవరకు ఈ కమిషన్‌కు ఇన్నిఅధికారాలు ఉంటాయనే విషయం చాలామందికి తెలియదు.శేషన్ హయాంలోనే ఎన్నికల కమిషన్ ఒకటుందని సామాన్యులకు తెలిసింది. ప్రజాప్రాతినిధ్యం రాజ్యాంగ 324వ అధికరణను ఆయన పూర్తిగా వినియోగించుకున్నారు.కోడ్‌ఉల్లంఘించిన చోట ఎన్నికలు వాయిదావేయడం, రద్దుచేయడం వంటి చర్యలకు ఆయన వెనుకాడలేదు. ఆయన ఉన్నంతకాలం ఎన్నికలు ఎంతోపకడ్బందీగా నిర్వహించేందుకు తపనపడ్డారు.ఇదే అధికారులు ఆనాడు ఎన్నికల నిర్వహణలో ఎంత సమర్థవంతంగా వ్యవహరించారో ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. ఏదిఏమైనా ఎన్నికలు సక్రమంగా నిర్వహించేందుకు రాజకీయాలకు అతీతంగా త్రికరణశుద్ధిగా అన్ని పార్టీలనేతలు నడుం కడితే తప్ప సామాన్యులు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోలేరు.

శారీరక సామర్థ్యం ద్వారా మనకు బలం రాదు. అణచిపెట్టలేనంతటి ఆత్మబలం ద్వారానే అది లభిస్తుంది.



మహాత్మాగాంధీ

వ్యక్తులు ఇతరుల బోధన ద్వారా కంటే తమ కష్టాల ద్వారానే ఎక్కువ నేర్చుకుంటారు.



వివేకానందుడు

# ప్రజావాక్కు



### కనీస గిట్టుబాటు ధర అవసరం

ఆహారాన్ని ఉత్పత్తిచేసే వారికి సురక్షితమైన జీవనోపాధిని నిర్ధారించడానికి, అందరికీ సరసమైన ధరలకు ఆహారం తగినంతగా లభ్యమయ్యేలా రైతులకు కనీస గిట్టుబాటు ధరఅవసరం. దీనికి కార్మికవర్గం, ప్రజల నుండి బేషరతు లభిస్తుంది.రైతుల నిరసనలవలన వ్యవసాయ ఉత్పత్తులకు హామీ ఇవ్వబడిన కనీస మద్దతు ధరల కోసం వారి దీర్ఘకాల డిమాండ్‌పై ప్రజల దృష్టిని కేంద్రీకరించింది. 2022జనవరిలో రైతుసంఘాలు ఢిల్లీ సరిహద్దుల్లో తమ యేడాదిపాటు చేస్తున్న ఆందోళనను నిలిపివేసినప్పుడు, ఈ డిమాండ్‌ను నెరవేరుస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది.అయితే రెండేళ్లుగా ఈ డిమాండ్‌ను నెరవేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

### ట్రోలింగ్ నిరోధించాలి

ఇటీవలకాలంలో సామాజిక మాధ్యమాలలో చేసే పోస్టింగులపై చేసే ట్రోలింగ్ హద్దు మీరిపోయింది. ముఖ్యంగా బాలికలు,మహిళలపట్ల జరిగేట్రోలింగ్ తీవ్రత కుటుంబంలో గొడవలు, హత్యలు, ఆత్మహత్యలు చేసుకునే స్థాయికి చేరింది. సాంకేతికత రోజుకు పెరుగుతుంది. ఈ సాంకేతికతను ఉపయోగించుకొని ఎదుటివ్యక్తితో ఆడుకోవడం, మానసికంగా హింసించడం పరిపాటిగా మారింది. కులం, మతం, లింగ, వర్గ, వివక్ష ఆధారంగా ఈ ట్రోలింగ్ జరుగుతోంది. మన అభిప్రాయాన్ని వ్యక్తపరచడంలో తప్పులేదు. కానీ మాట విరుపులతో, వికృత పదజాలంతో ఎదుటివారిని గాయపెట్టేలా ఉండకూడదు. ప్రస్తుతానికి ట్రోలింగును అరికట్టే చట్టాలుఏవీ లేనందువల్ల భావ వ్యక్తీకరణ చేసేటప్పుడు ఎవరికి వారు జాగ్రత్తగా వ్యవహరించడం మంచిది.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### యునెస్కో గుర్తింపునకు కృషి చేయాలి

శాతవాహనుల కాలం నాటి రాజధాని అయిన కోటి లింగాలలాంటి ప్రాంతాలను అభివృద్ధిచేసి వాటికి యునెస్కో గుర్తింపువచ్చేవిధంగా చేస్తేవాటిని పర్యాటకంగా అభివృద్ధి చేయవచ్చు.కాకతీయుల జలసంకల్పం ప్రకటించిన గంగాధర శాసనం, గణపతిదేవుడు వేయించిన గణపేశ్వర శాసనాలను,పద్మాక్షి దేవాలయాన్ని కూడా అభివృద్ధి చేసి యునెస్కో గుర్తింపు వచ్చే విధంగా చేయాలి.

-భారత అవినాష్, జనగామ

### మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

దేశానికి స్వాతంత్య్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నారు. మారుమూల గిరిజన గ్రామాలకు దశాబ్దాలుగా రహదారుల సౌకర్యాలు కలగానే మిగిలిపోతున్నాయి. ఇప్పటికీ గిరిజనులు ప్రమాదకరమైన వాగులు, వంకలు దాటి వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. వైద్యసేవలు కొరకు గర్భిణీ స్త్రీలు నేటికీ డోలు మోతలు తప్పడం లేదు. ఆదివాసీ మహిళలనురక్తహీనత సమస్య వెంటాడుతోంది. అంతేకాకుండా ఆదివాసీ మహిళలకు ప్రసవమంటే పునర్జన్మగా మారింది. సకాలంలో వైద్యం అందకపోవడంతో మాతాశిశుమరణాల రేటు పెరుగుతూ వస్తుంది. ఆదివాసీలు ఆచార, సంప్రదాయాలకు కట్టుబడి మూఢవిశ్వాసాలతో జీవనం సాగిస్తున్నారు. అలాగే తరతరాలుగా వెంటాడుతున్న రక్తహీనత సమస్యతోపాటు పౌష్టికాహార లోపంతో ఆదివాసీలు బక్కచిక్కిపోయి బలహీనపడుతున్నారు.ఇప్పటికైనా కేంద్రరాష్ట్రప్రభుత్వాలు పట్టించుకొని వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### రహదారి ప్రమాదాలను అరికట్టాలి

రహదారులపై ప్రమాదాలు జరిగి ప్రతీరోజు పదుల సంఖ్యలో మృత్యువాత పడుతున్నారు.అన్నిరహదారులు గుంతలమయం కావడం, మద్యపానం ఏరులైపారడం, నిద్రమత్తులో విపరీతమైన వేగంతో చోదకులు నడపడం వెరసి అభంశుభం తెలియని అమాయకులు అకారణంగా బలైపోతున్నారు. రహదారులపై మార్కింగ్, అక్కడక్కడా స్పీడు బ్రేకర్‌లు వేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప శాశ్వతపరిష్కారం చూపడంలేదు. రహదారి భద్రతా కమిటీ తరచూ సమావేశాలు నిర్వహించడం, బ్లాక్ స్పాట్‌లలో ప్రమాద హెచ్చరికల బోర్డులు, సూచికలు ఏర్పాటు చేసి రహదారి ప్రమాదాలను అరికట్టి అమాయకులు బలికాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

### పరీక్షలు అంటే భయపడాల్సిన అవసరం లేదు

పదవతరగతి పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు భయపడాల్సిన అవసరం లేదు. నిర్ణీత సమయంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి. ధైర్యంగా ప్రశాంతమైన వాతా వరణంలో పరీక్షలు రాయాలి. పరీక్షకేంద్రాల దగ్గర 144సెక్షన్ అమలులో ఉంటుంది. సంబంధిత అధికారులు పరీక్ష హాల్‌లో లైటింగ్, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# రాజకీయ చక్ర'బంధం'లో ఐఎఎస్‌లా?

**ప్రతియేటా ఐఎఎస్‌లపై అవినీతికేసులు పెరిగిపోతూనే ఉన్నాయి. 2015-16లో 380 కేసులు ఉండగా, 2016-17లో 484,2017-18లో 623, 2018-19లో 643, 2019-20లో 753 కేసులు నమోదయ్యాయి. ఇవి ఇంకా ప్రతి యేటా పెరుగుతూనే ఉన్నాయి.ఇవన్నీ విచారణకు కేంద్రం అనుమతించిన కేసులే ఇంకా అనుమతి కోసం వేచి ఉన్న కేసులు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. చేనుకు కంచె వలె ఉండాల్సిన ఐఎఎస్ ఎందుకు మేతకు అలవాటుపడుతున్నారు?రాజకీయ వ్యవస్థ పై నమ్మకం సడలినా కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలను జనం నమ్మకుని ఉన్నారు. అందుచేత, ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు, రాజకీయ సేవకులుగా కాకుండా ప్రజలకు రాజ్యాంగానికి విధేయులుగా పని చేయాలి.**



మన్నారం నాగరాజు

దేశవ్యాప్తంగా ప్రస్తుతం ఐఎఎస్‌ల పరిస్థితి, తాజా పరిణామాలు నిశితంగా గమనిస్తుంటేబ్యూరోక్రాట్లా? లేదా రాజకీయ బంట్రోతులా అన్న అనుమానం కలుగుతుంది. ఏ దేశంలో ఇలాంటి పరిస్థితి ఉండేదేమో.ఇక ఒకరో ఇద్దరో రిటైర్డ్ అయిన ఐఎఎస్ ఆఫీసర్లు పార్టీలు పెట్టి ఊకదంపుడు ఉపన్యాసాలు టీవీలలో ప్రవచనాలు ఇస్తూ ప్రజల నెత్తిలో టోపీ పెట్టారు. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఐఎఎస్‌అంటే కొంతమంది జీ హుజూర్ బ్యాచే అన్నట్టు తయారైంది. అవినీతిపరులైన నాయకులకు ఎదురు తిరిగే ధైర్యంలేదు. తిరిగితే సదరు అధికారికి పోస్టింగ్ ఉండదు. ప్రాతినిధ్యం లేని శాఖలకు మారుస్తూ సతాయిస్తుంటారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ నిర్ణయాలలో తప్పులున్నాయని ఎత్తిచూపితే ఐఎఎస్ ఆకునూరి మురళి పరిస్థితి ప్రజలందరికీ ప్రసార మాధ్యమంలో ఆయన ఇంటర్వ్యూల ద్వారా తెలిసిందే. వి.కె.సింగ్ సీనియర్ అధికారి ఐపిఎస్ గతతెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. నిజాయితీతో కూడుకున్న అధికారులను గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం మహిళ ఐఎఎస్, ఐపిఎస్ అని చూడకుండా కొంతమంది తెలంగాణ ఐపిఎస్, ఐఎఎస్ ఆఫీసర్లను ప్రాతినిధ్యం లేని శాఖలకు పదవులలో ఉంచి అవినీతి రాజకీయ నాయకులు మహా ఆనందం పొందారు. అందుకే కొంతమంది ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లు రాజకీయనాయకుడు అనుగుణంగా ప్రవర్తిస్తున్నారు.ఇంకా చెప్పాలంటే యధారాజా తథా ప్రజా అన్నట్టుఉంది. కొంతమంది ఐఎఎస్ ఐపిఎస్ ఆఫీసర్లు ప్రజలను కలవడానికి ఇష్టపడరు. గతంలో కొంతమంది ఆఫీసర్లు సాయంత్రం మూడు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల దాకా కలిసేవారు కానీ నేటి ఐఎఎస్ ఆఫీసర్లు ప్రజలకు ఇచ్చేటైమ్ బంగారం అయిపోయింది. దీనిపై జరగాల్సిన చర్చ మేధోవర్గాల్లో జరగడంలేదు. అసలు ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఎఎస్) అనగా భారత ప్రభుత్వ ప్రీమియర్ పరిపాలనా పౌర సేవ అన్నది అందరికీ తెలిసిందే. ఐఎఎస్ అధికారులు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాలు,పబ్లిక్ రంగ సంస్థలలో పట్టున్న, వ్యూహాత్మక స్థానాల్లో ఉంటారు. ఈఅధికారులు ప్రభుత్వ విధానాలను అమలుపరిచి పర్యవేక్షిస్తారు. ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ సమాజంలో పేరుప్రఖ్యాతులున్న గొప్ప సేవగా గుర్తింపు పొందింది. ప్రపంచవ్యాప్తంగానే పేరు ప్రఖ్యాతులు కలిగిన సర్వీసు అని పలువురు కీర్తిస్తుంటారు.ఈసేవ ద్వారా ప్రభుత్వాల ప్రధాన విధాన నిర్ణయాలను ప్రభావితం చేయగలుగుతారు. ఆ నిర్ణయాలను పక్కాగా అమలు పరచగలుగుతారు.ఈ ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్‌జిల్లా, రాష్ట్రం, దేశం, మూడు స్థాయిల్లోనూ పనిచేయగలిగిన ఏకైక సర్వీసు ఇదే.ఇండియన్ అడ్మిస్ట్రేటివ్ సర్వీస్‌కు ఎంపికైనవారుమొదట అసిస్టెంట్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపడతారు. ఆ తర్వాత పదోన్నతుల ద్వారా వరుసగా పై హోదాలకు చేరుకొని చీఫ్ సెక్రటరీ దాకా అవకాశం ఉంటుంది. కానీ నేడు ఏ స్థాయికి చేరుకున్నా వారి వైఖరిమాత్రం ప్రజల విశ్వాసాన్ని చూరగొనే విధంగా ఉండటం లేదు. భారతదేశంలో జిల్లా పరిపాలన బ్రిటిష్ రాజ్ వారసత్వమే.జిల్లా కలెక్టర్లు ఇండియన్ సివిల్ సర్వీస్ సభ్యులు, జిల్లాలోసాధారణ పరిపాలన పర్యవేక్షిస్తారు. బ్రిటిష్ ఇండియా మాజీ గవర్నర్ జనరల్ వారెన్ హోస్టింగ్స్ 1772లో జిల్లా కలెక్టర్ కార్యాలయాలను పరిచయం చేశారు. సర్ జార్జ్ కాంప్‌బెల్, 1871-1874 నుండి బెంగాల్ లెఫ్టినెంట్ గవర్నర్ ఇతనుఉద్దేశించబడింది. ఇకపై జిల్లా పెద్దగా అనేక శాఖల సేవకులు, అన్ని వ్యవహారాలకు తన సేవలందిస్తాడు. కానీ నిజానికి ప్రతి జిల్లాలో అన్ని విభాగాలపై సాధారణ నియంత్రణ అధికారం గతంలో ఉండేది.అయితే స్వతంత్ర్యం తర్వాత దేశ అభివృద్ధికి సివిల్ సర్వెంట్లు ఉపయోగపడ్డారు.నేడు సాధించిన ప్రగతిలోఎంతో మంది ఐఎఎస్‌ల కృషి ఎంతగానో ఉంది. కొత్తరాష్ట్రం ఆవిర్భావం అయిన తర్వాత ఐఎఎస్‌ల పాత్ర గణనీయమైంది. తెలంగాణ పునర్నిర్మాణంలో యువ కలెక్టర్లు ఎక్కువగా పని చేయాల్సి ఉంటుంది.కానీవారంతా స్వామిసేవ, స్వకార్యాలలో మునిగి తేలుతున్నారు. గత కెసిఆర్ పరిపాలనా విభజనలో భాగంగా 33జిల్లాలను ఏర్పాటు చేయడంలోప్రజలకు చేరువగా ప్రభుత్వ సేవలు అందే స్థితి వచ్చింది. ఈ దిశలో భాగంగా జిల్లాపాలనా రథసారథులుగా ఉన్నవారిలో ఎక్కువ మంది కలెక్టర్లు యువకులుగాఉన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగంగా పలుశాఖలు ముందెన్నడూ సాధించని ఫలితాలు సాధించాల్సి ఉన్నా ఆచరణ శూన్యం రాజ్యమేలుతుంది. ప్రభుత్వం తీసుకున్న లక్ష్యాలను, ఆలోచనలను ఆచరణలో కార్యసాధకులుగా ఉండాలి.కానీ సిఎం,మంత్రులు,ఎమ్మెల్యేల కోసం పనిచేస్తూ ఆ పదవులకే ఇబ్బందికరస్థితి తెస్తున్నారు. అవినీతిలో విపరీతంగా కూరుకుపోతున్నారు. అహంకారాన్ని అలంకారంగా మార్చుకుంటున్నారు. ప్రభుత్వ పనులుయుద్ధ ప్రాతిపదికపై చేసేందుకు కొత్త కలెక్టర్లు కార్యక్షేత్రంలోదూసుకుపోవాల్సి ఉన్నా అహంకారపు మాటలు మాట్లాడుతున్నారు. రైతులను వరి వేయవద్దని గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని గత (మాజీ)సిద్ధిపేట కలెక్టర్ మాట్లాడిన తీరు యావత్ దేశం అంతాచూసింది. కలెక్టర్లకు అంతటి అహంకారం ఎక్కడి నుంచివచ్చింది.మారుమూల గ్రామీణ ప్రాంతాలలో సౌకర్యాల కల్పనలోగిరిజన గూడెలదాకా వైద్య సౌకర్యాలు అందించడంలో చూపించని శ్రద్ధ రైతులపై ఒంటికాలిపై లేవడం దేనికిసంకేతం.అధికారపు అంధకారం అనుకోవాలా? అహంకారం అని భావించాలా? గతంలో కలెక్టర్లు నేరుగా గ్రామాలకు వెళ్లి ప్రజలతో మమేకమై పనిచేసేవారు. కానీ నేడు ప్రజలనే బానిసలుగా చూసే స్థాయికి వారు ఎదిగిపోయారు. ఎస్ఆర్ శంకరన్, నాదెండ్ల యుగేందర్, పిఎస్ కృష్ణన్, కాకి మాధవరావు, మోహన్ కందా వంటి ఇంకా ఎందరో ఐఎఎస్ వృత్తికే వన్నె తెచ్చారు. కలెక్టర్ పని చేస్తే అది కిందిస్థాయిలో సిబ్బందికి ఎంతో ప్రోత్సాహాన్ని ప్రేరణను కలిగిస్తుంది. కొత్తగూడెం జిల్లా అంటే సగం ప్రాంతం గిరిజనులు ఆదివాసీలతో నిండిన ప్రదేశం. వైద్యాన్నిగిరిజన గూడాల దగ్గరకు తీసుకుపోవాలన్న దానిపై ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. ఆ దిశగానే వైద్యరంగాన్ని సంపూర్ణంగా ప్రక్షాళన చేస్తూ మూడంచెల వైద్యవ్యవస్థను పూర్తిగా సంస్కరించాలి. ప్రధానంగా పల్లెలకు మారుమూలలకు వైద్యం అందించాలి. అందుకు బస్తీ దవఖానాల మాదిరిగా పల్లె దవఖానాలు నెలకొల్పే దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలి. రాష్ట్రవ్యాప్తంగా తల్లులకు అందించే పౌష్టికాహారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. వారి జిల్లాలో అందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి. దాంతోపాటు ఇతర శాఖ పనితీరును పర్యవేక్షించేందుకు తానే కార్యక్షేత్రంలోకి పోయి జనంలోకి చొచ్చుకుపోవాలి. గతంలో కలెక్టర్‌గా వివిధ జిల్లాల్లో చేసిన వారు కొంత మంది ఏకంగా ముఖ్యమంత్రి కాళ్లు మొక్కారు. సిఎం కూతురు కుర్చీపై కూర్చుంటే జిహుజూర్ అన్నట్టుగా కింద కూర్చున్న తీరు రాష్ట్రమంతా గమనించింది. కష్టపడి చదువుకుని కలెక్టర్లుగా మారి నేడు భాగస్వామిక భావజాలం ఉన్న వారిపై మొకారిల్లడంపై రాష్ట్ర ఐఎఎస్‌లే ఆత్మవలోకనం చేసుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది. ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ ప్రపంచంలోనే అతిపెద్ద పార్లమెంటరీ ప్రజాస్వామ్య దేశమైన భారత్లో వెన్నెముక వంటి కార్యనిర్వాహక వ్యవస్థకు మూలాధారం. ఇంత గొప్ప పేరెన్నికగన్న వ్యవస్థ కూడా నేడు తుప్పుపట్టింది. భిన్నత్వంలో ఏకత్వం సూత్రం ఆధారంగా మూడో ప్రపంచ దేశాలతోపోలిస్తేఎంతో సుభిక్షం. సుసంపన్నం, సుఖశాంతులతో భారత్ విలసిల్లడానికి ఈ వ్యవస్థ పటిష్టంగా ఉండడమే. భిన్న రంగాలు,భిన్న జాతులు,భిన్న సంస్కృతుల నుంచి వడపోతకు గురై ఎంతో పోటీని ఎదుర్కొని ఐఎఎస్‌ల్లో ఉత్తీర్ణులైన యువత చేతుల్లో దేశ పాలనావ్యవస్థ భద్రంగా ఉండబట్టే సామాన్యుడు ఇప్పటికీ మనగలుగుతున్నాడు. కాని ఎంతకొంత యంత్రమైనా కొన్నాళ్లకు మకిలిపడుతుందన్నట్లు ఈ వ్యవస్థలోనూలోపాలు పొటమరించాయి.వాటికి రాజకీయులు,అక్రమార్కులు అండదండలను అందించారు,అందిస్తూనే ఉన్నారు. గతనాలుగైదు దశాబ్దాల క్రితం కేవలం మకిలిగా బయటకు పొక్కిన అవినీతి నేడు యధేచ్ఛగా పబ్లిక్‌గా పారుతుంది. 70వ దశకం నుంచే ఇది మొదలైంది. 1967 బ్యాచ్ ఐఎఎస్ ఆద్యులుగా మారారు. గణాంకాలు పరిశీలిస్తే ప్రతియేటా ఐఎఎస్‌లపై అవినీతికేసులు పెరిగిపోతూనే ఉన్నాయి. 2015-16లో 380 కేసులు ఉండగా, 2016-17లో 484,2017-18లో 623, 2018-19లో 643, 2019-20లో 753 కేసులు నమోదయ్యాయి. ఇవి ఇంకా ప్రతి యేటా పెరుగుతూనే ఉన్నాయి.ఇవన్నీ విచారణకు కేంద్రం అనుమతించిన కేసులే ఇంకా అనుమతి కోసం వేచి ఉన్న కేసులు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. ఇక తెలంగాణ రాష్ట్ర విషయానికి వస్తే తాజాగా హెచ్ఎండిఏ మాజీ సంచాలకుడు శివబాలకృష్ణ అక్రమాల కేసులో మరో ఐఎఎస్ అరవిందుకుమార్ పేరు తెరపైకి వచ్చింది.విచారణ నిమిత్తం ఆయనకు నోటీసులకు కూడా ఎసిబి జారీ చేసింది.చేనుకు కంచె వలె ఉండాల్సిన ఐఎఎస్ ఎందుకు మేతకు అలవాటుపడుతున్నారు?రాజకీయ వ్యవస్థ పై నమ్మకం సడలినా కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలను జనం నమ్ముకుని ఉన్నారు. అందుచేత, ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు, రాజకీయ సేవకులుగా కాకుండా ప్రజలకు రాజ్యాంగానికి విధేయులుగా పని చేయాలి. ●

# ఆర్థిక వ్యవస్థపై ఆహార దుర్వినియోగ ప్రభావం

జోస్యుల వేణుగోపాల్

అభివృద్ధి చెందిన దేశాల్లోనే కాకుండా ఆహారానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చే సాంప్రదాయపు భారతంలో కూడా ఆహారం వృధా చేయడం అత్యంత శోచనీయం. ఒకప్పుడు సాంప్రదాయపు పొదుపు పద్ధతుల్లో వివాహం,లేదా ఇతర వేడుకల్లో లెక్క ప్రకారం పదార్థాలు వృధా కాకుండా సరిపడా మాత్రమే వంట చేయించేవారు. కానీ నేడు ఎటువంటి ఫంక్షన్లలోనైనా ఎదుటివారికంటే గొప్పగా మెనూ ఉండాలనే ఆరాటంతో క్యాటరింగ్‌ల పేరుతో వివిధరకాలస్వీట్స్, పరిచయం లేని పదిరకాలపైన కూరలు వడ్డించడంతో తిన్నంత తిని వదిలేసిన ఆహారం ప్రపంచవ్యాప్తంగా ప్రతి రోజు టన్నుల కొద్దీఅంటే సుమారు వండిన దానిలో మూడవ వంతు ఆహారం వీధిపాలవుతోంది. ప్రతిరోజు లక్షలాది మంది ఆకలితో అలమటించే ఈ ప్రపంచంలో ముఖ్యంగా గృహాల్లో నుంచి 60శాతం చెత్తబుట్టల్లోకి చేరుతున్న వృధా అనేది మనుషుల మధ్య ఆర్థిక అంతరాలను పెంచుతూ దేశాల ఆర్థిక మూలాలను దెబ్బతీస్తోంది. దీన్ని గురించి ప్రభుత్వాలు, విజ్ఞులు కూడా తీవ్రంగా ఆలోచించాలి. వృధాను అరికట్టే విధానం మన జీవితంలో భాగమై నేటి యువతకు మార్గదర్శనం కావాలి. ప్రతిఇంట్లోనూ,లేదా ఫంక్షన్‌లోనూ సరిపడా ఆహారం చేయడానికే ప్రాధాన్యమివ్వాలి. ఒకవేళ ఆహారం మిగిలిపోతే అనాధాశ్రమాలకు, వృద్ధాశ్రమాలకు అందించి వారి ఆకలితీర్చే ప్రయత్నం చేయాలి. 'అన్నం పరబ్రహ్మ స్వరూపం' అన్న పెద్దల మాటలు నేడు అన్నం లాగే రుచించడం లేదు. మామూలు వంటల స్థానంలో కాంట్రాక్టు క్యాటరింగ్‌లు, ఫుడ్ సప్లయి సౌకర్యాలు పెరిగాక విస్తరిలోని ఆహారంలో సగం వినియోగం మరోసగం వృధా అవుతుంది. భోజన హోటళ్లలోను, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలోనూ ఎంతో ఖరీదుపెట్టి కొన్నఆహారం కూడా వృధా చేస్తున్నారు. కడుపు నిండిన వారి కన్నంబు పెట్టిన పారవైచు దాని ఫలితమేమి? ఫంక్షన్ హాలు బయట పారవేసిన విస్తర్లలో మిగిలిన ఆహారం కోసం కుక్కలతో పోట్లాడి మరీ ఆకలి



తీర్చుకునే అభాగ్యజీవులెందరో! ఇక నచ్చిన దైవాలకు, మెచ్చిన నాయకులకు గజమాల సత్కారాలు, పూలాభిషేకాలు, పాలాభిషేకాలు, వీధివీధిన ఫ్లెక్సీలు పేరిట ఎన్నో ఆర్థిక వనరులు నీళ్లప్రాయంగా ఖర్చుచేస్తున్నారు. విహార యాత్రలకు, వినోద కార్యక్రమాలకు, విందుభోజనాలకు, విచ్చలవిడి సౌకర్యాలకు ఒక ప్రణాళిక లేకుండా అప్పులు చేసి మరీ ఆడంబరంగా ఖర్చు చేస్తున్నారు. వన్ ప్లస్ వన్ ఆఫర్లకు ఆశపడి అవసరానికి మించి ఖరీదు చేస్తున్నారు. ఆర్థిక ఇబ్బందిలేనివారు, ఫంక్షన్‌లలో వేలు, లక్షలు ఖర్చుపెడుతూ ఏర్పాటు చేస్తున్న భోజనంతోపాటు,టిఫిన్స్, ఫ్రూట్స్, ఐస్‌క్రీమ్స్,కూల్‌డ్రింక్స్ రకరకాల పాన్‌లు, వినియోగం కంటే ఎక్కువ దుర్వినియోగం అవుతున్నా లెక్క చేయడంలేదు. మానవుని ప్రాథమిక అవసరాలన్నింటిలోనికి ముఖ్యమైనది ఆహారం. అది మనం పెట్టలేకపోయినా, పెట్టే వాళ్లను చూపించలేకపోయినా,కనీసం బతుకుకు ఆధారమైన ఆహార వ్యర్థాన్ని అరికట్టేందుకు పొదుపుపాటించే ప్రయత్నమన్నా చేయాలి. ప్రకృతి ప్రసాదించిన గాలి, నీరును కూడా వృధా చేసుకుని ప్రాణవాయువుల కోసం యంత్రాల మీద ఆధారపడుతున్నట్లే ఇంటివంటలను, మితమైన ఆరోగ్యకర భోజనాలను విస్మరించి వృధాచేస్తే అంతకుమించిన ఆర్థిక వనరుల్ని ఆస్పత్రులకు ఖర్చుచేయాల్సి ఉంటుంది. గంజినీళ్ల కోసం గంపెడాశతో ఎదురుచూసే పేదలు మదిలో మెదిలిన రోజు వృధా అరికట్టబడుతుంది. ఇక వండిన ఆహారం ఇలా ఉంటే దేశవ్యాప్తంగా పండిన ఆహార ధాన్యాలు గిట్టుబాటు ధరలు లేక నిల్వలకు శీతలగిడ్డంగులు సరిపోక పురుగుపట్టి పారబోస్తున్నది లోగుట్టు వ్యవహారం. పది మంది ఉన్న ఉమ్మడి సంసారాల్లో కూడా ఇంట్లో వంటలు మానేసి ఫాస్ట్‌ఫుడ్స్ కోసం వేలాదిగా డబ్బు ఖర్చు చేయడం ఆర్థిక వ్యవస్థ దెబ్బతినడానికి, అనారోగ్య సమస్యలు పెరగడానికి ముఖ్య కారణం. ఒక ప్రభుత్వాల,పెద్దల పర్యటనల కోసం, ఇతర ప్రభుత్వ ఖర్చుల కోసం, ఎంతో డబ్బు వృధా అవుతోంది. ప్రకృతి వనరుల దగ్గర నుండి ప్రాణం నిలబెట్టే ఆహారం దాకా అన్ని విషయాల్లో పొదుపు పాటిస్తేనే వ్యక్తిగత, దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టమవుతుంది. ●

# మాతృభాష పట్ల తగ్గుతున్న మక్కువ

ఒబ్బిని సన్యాసిరావు

కొందరు ఆవేశపరులు ఆంగ్లాన్ని దుమ్మెత్తిపోస్తూనే వారి బిడ్డలను మాత్రం ఇంగ్లీషు మీడియంలోనే చదివిస్తున్నారు. ఇక్కడ ఆ ఆవేశపరులు ఎవరంటే అడుగంటిపోతున్న తెలుగుభాషా సంస్కృతులకి ఆవేదన చెంది, వాటి పరిరక్షణకు పాటుపడేవారిపై ఈ ఆరోపణలు. ఇంచుమించు గత కొన్ని సంవత్సరాలుగా ఎక్కడో ఓ దగ్గర ప్రతి రోజూ వింటూనే ఉన్నాం. దీనికి ప్రధాన కారణం ఇక్కడ అమలు చేయబడుతున్న ఆంగ్లాక్షరమ్ 'కె' అక్షర ఆకారపు ఆర్థిక రాక్షసి. శిఖరాలు, లోయలుగా ప్రజలు విభజింపబడి, ముఖం చూసి బొట్టుపెడుతున్న చందాన, పాలనా విధానాలు అనుసరించడం వలన పైవిధమైన కలహాలు రేగుతున్నాయి. సమాజంలో ఈ కయ్యాల కల్లంలో నిలబడి కొందరు, బీదరికం పోవాలంటే ఆంగ్ల మాధ్యమమే శరణ్యం అన్నట్టుగా వితండవాదంతో వాదిస్తూ వత్తాసు పలుకుతున్నారు. అయితే గణాంకాలు మాత్రం ఆ వాదనను తోసిపుచ్చుతూ, నిరుద్యోగం పెచ్చు మీరుతుందని వక్కానిస్తున్నాయి. ఇంకా ఈ వాదాలు సార్వజనీనమైన సత్యాలను, మాతృభాషల్లో ప్రాథమిక విద్యని గరపడం శాస్త్రీయం. బహువిధాల మేలు కూడా. ఒప్పుకోవడానికి ససేమిరా ముందుకురావడం లేదు. ఇప్పటి సత్యానంతర కాలంలో జనం కేవలం రాజకీయుల ఆర్భాటాల, కోరికల, స్వీయ స్వార్థాలను నెరవేర్చుకోవడంలో పనిముట్లు అన్న కాలంలో పైవిధమైన వాదనలు, జగడాలు వెరసి జాతి అస్తిత్వ నిర్వీర్యాలు సాధారణమవుతున్నాయి. సమకాలీనంగా మళ్లీ ప్రపంచమంతా దేశీయ ప్రయోజనాల రక్షణ విధానాలు సంతరించుకుంటున్నాయి. డి-గ్లోబలైజేషన్ ఊపందుకుంది. మాతృభాషలు తల్లి వేళ్ల కవితా వృక్షాలకి, అవి శరీర నరాలై మల్లెపూల పొదలా మనిషిని పుష్పింపచేస్తాయి. పుట్టింటి మధురిమలని సరిగమల్లా పలికిస్తాయి. సెలయేటి తేట నీటిని దోసిళ్లతో తాగినట్లు తల్లి భాషని సఉలువుగా పలకొచ్చు. అదే పరభాషలైతే గొట్టపు బావుల్లో నుంచి నీటిని తోడుకున్నట్లు ప్రయాస పడాల్సి వస్తుంది. కవితా దినోత్సవాలు వస్తున్నాయి, పోతున్నాయి. కానీ తల్లి వేళ్ల అయిన భాషలు అడుగంటిపోతుంటే ఇంకెక్కడి కవి



త్వం.ఇంకెక్కడి కవితా దినోత్సవాలు. ఇంకెక్కడి స్వీయా నుభూతులు, సుందరానుభూతులు. ఇంకెక్కడి మైత్రీ తంతులు, తెలుగు నేల మీద భాషావేళ్లు నరికేస్తున్నారు. ఈ వేళ్లు సజీవంగా ఉంచడానికి ప్రయత్నాలు నూతిలో గొంతుల్లా ఉన్నాయి. ఆంగ్ల భాషా సమర్థవాద రాజకీయ నినాదాలు ఈ తెలుగు నేల మీద ఎలా ఉన్నా ఊరట చెందే విషయం ఏమిటంటే అటు కన్నడ నేల మీద ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మూలంగా, కన్నడ భాషని నామఫలకాల మీద తప్పనిసరిగా రాయాలన్న నిబంధన నూటికి తొంభై శాతం అమలు అవుతున్నది. అలాగే జార్ఖండ్ ప్రభుత్వం తాజాగా గిరిజన భాషలతో పాటు మాతృభాషల్లో ప్రాథమిక విద్యని బోధించడానికి నడుం కట్టింది. పాత్రికేయ వృత్తుల్లో కూడా ప్రాంతీయ భాషా పాత్రికేయులు నిశ్శబ్దనిర్మాతలుగా కొనియాడబడుతున్నారు. సత్యాన్వేషణలో, వాస్తవ కథనాలు అందించడంలో, వారెంతో ఆధారభూతులవుతున్నారు. కేంద్రవిద్యాలయాల్లో కూడా ప్రాథమిక తరగతులకి ఆయా మాతృభాషల్లో పుస్తకాలు రూపొందించబడుతున్నాయి. విద్యాహక్కులాగే, విద్యనేర్చుకునే, నేర్పించే హక్కు కూడా అవసరమని ఈ మధ్య అభిప్రాయం వెలిబుచ్చుతున్నారు. ఉపాధ్యాయుడు, విద్యార్థి పరస్పరం విద్య నేర్చుకోవడంలో సమంగా పాలుపంచుకొనప్పుడు పెత్తందారీ భాష అన్నస్థానాలుండవు. అన్ని భాషలు సమాన స్థాయిని అందుకుంటాయి. గాంధీ గారు సంపద అంతా ఒకే చోట పోగుబడడంకూడా హింస కిందికి వస్తుందన్నారు. అలాగే వికేంద్రీకరణ లేకపోవడం గాని, బహుభాషా సమాజంలో ఆయా భాషలకి తగు ప్రాధాన్యత ఇవ్వకపోవడం గానిహింస కిందే పరిగణించవచ్చు. మళ్లీ కవిత్వం దగ్గరికివస్తే జీవితమే కవిత్వం. మనం జీవిస్తున్న సమాజమే కవితా సందర్భనం. మన భాషా సంస్కృతుల అస్తిత్వమే మన కవితా ధార. కవిత్వం జ్ఞాన తపస్సుకి మూలం. మాతృభాష ప్రకృతికి దగ్గరి చుట్టం. ప్రకృతి ఎలా ప్రేరణని అందిస్తూ, స్ఫూర్తి దాయాకమవుతుందో తల్లిభాషలుకూడా అదే కోవలో మనిషిని ప్రజ్ఞాప్రతిభల దారిలో నిలబెడతాయి. ఓ ద్వంద్వ వైఖరి అవలంబించబడుతుంది మన రాజకీయాల్లో. దేశంలోని అన్నీ రంగాల్లోనూ విదేశీ వ్యాపారాలకు తలుపులు బార్లా తెరవడమైంది. తాజాగా కార్పొరేట్ స్కూల్స్ కూడా టేక్ ఓవర్ చేయబడుతున్నాయి. విదేశీ వర్గాలచే చట్టాలు చేయడమే గాని అమలు చేయడంలో శ్రద్ధ కానరాదు. ఎన్నికలు, సీట్లు, కొట్లాటలు, కేసులు, కోర్టులు ఇటువంటి సంప్రదాయమే రాజకీయాల్లో ఎక్కువగా చోటు చేసుకుంటుంది. భాషా, కళా, సంస్కృతి సంప్రదాయాలకి నామమాత్రంగా సమయం కేటాయిస్తారు. ●

# సిఏఏ విధివిధానాలు.. ఒక పరిశీలన

## పౌరసత్వంపై కేంద్ర హోంశాఖ ప్రకటన సారాంశం..

గుజరాత్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, హర్యానా, పంజాబ్‌లో 13జిల్లాలలో నిసిస్తున్న అఫ్ఘానిస్థాన్, బంగ్లాదేశ్, పాకిస్థాన్‌నుండి హింసించబడిన ముస్లిమేతర మైనారిటీలను హిందువులు, సిక్కులు, జైనులు,బౌద్ధులు హోంశాఖ ప్రకటన ప్రకారం రూపొందించబడిన నియమాలు ప్రకారం భారతీయ పౌరస్తవం కోసం దరఖాస్తు చేసుకోండి అని చెబుంది. ఈ నోటిఫకేషన్‌ను చాలా మంది పౌరసత్వ సవరణ చట్టం సిఏఏ సవరించిన సంస్కరణగా చెప్పారు. సిఏఏ పేరుతో ప్రజలను తప్పుదారి చాలా ప్రచారాలు మొదలయ్యాయి. నిశిత పరిశీలన అయితే పూర్తిగా భిన్నమైన కథను చెబుతుంది.

హోంశాఖ ఆర్డర్ 1955లో ఆమోదించిన పాత పౌరసత్వ చట్టం ప్రకారం జారీ చేయబడింది. సిఏఏ 2019 ప్రకారం కాదు. పైన పేర్కొన్న చట్టం ప్రకారం జిల్లాల 2018లో కూడా ఇదే విధమైన ప్రకటన జారీ చేయబడింది. 1955 చట్టం ప్రకారం, ఒక వ్యక్తి సహజత్వం లేదా రిజస్ట్రేషన్ ద్వారా కూడా పౌరుడిగా మార వచ్చు. పౌరసత్వం కోసం ఇతర ప్రమాణాల మాదిరిగా కాకుండా, సహజత్వం కింద పౌరతసత్వం కోసం, భారతీయ సంతతి, జననం లేదా భారతీయ మూలం యొక్క అవసరాలు లేవు. ముందు 12 నెలల పాటు తప్పని సరిగా భారతదేశంలో నివసించాలి. అలాగే, ఈ 12 నెలలకు ముందు. ఆ వ్యక్తి పౌరసత్వం కోసం దరఖాస్తు చేయడానికి ముందు 13 నెలలపాటు తప్ప నిసరిగా భారతదేశంలో నివసించాలి. అలాగే,ఈ 12 నెలలకు ముందు, ఆ వ్యకి 14సంవత్సరాలలో మొత్తం 11 సంవత్సరాలు భారతదేశంలో నివసిస్తూ ఉండాలి.మనం ఏం తెలుసుకోవాలి అంటే హోంశాఖ ప్రకటనను హిందూ-ముస్లిం డిబేట్‌గా చూపడానికి ప్రయత్నిస్తున్నవారు ఉద్దేశపూర్వకంగా సహజీకరణ పౌరసత్వంలోని కొన్ని ముఖ్యమైన అంశాలను దాచడానికి ప్రయత్నిస్తున్నారు. పైన పేర్కొన్న జిల్లాల్లో నివసిస్తున్న మూడు దేశాలకు చెందిన ముస్లిమేతరులను భారత ప్రభుత్వం అధికారికంగా ఆస్పష్టమైన ఆధారాలతో పీడించబడిన మైనారిటీల కోసం సహజీకరణ ఎంపిక అందుబాటులో లేదు. పైన పేర్కొన్న జిల్లాల్లో నివసిస్తున్న మూడు దేశాలకు చెందిన ముస్లిమేతరులను భారత్ ప్రభుత్వం అధికారికంగా స్పష్టమైన ఆధారాలతో పీడించి బడిన మైనారిటీలుగా గుర్తించింది. పొరుగు దేశాలలో ఉన్న పరిస్థితుల ఆధారంగా, కొద్దిమంది హిందూ మైనారిటీల కోసం సహజీవన ప్రక్రియలో ప్రత్యేక ఏర్పాటు చేయబడింది. మతప రమైన హింసను ఎదుర్కొంటున్న పై కమ్యూనిటీలు తమ ప్రాణా లను, గౌరవాన్ని కాపాడుకోడానికి సరిహద్దు దాటవలసి వచ్చి నందున ఈ మినహాయింపు అందించబడింది. అలాగే, భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవాలనుకునే చట్టపరమైన వలసదారులకు, అన్ని నియమాలు ఒకే విధంగా ఉంటాయి. ముస్లింలు, ముస్లిమేతరులు అనే తారతమ్యం లేదు పాకిస్తాన్, బంగ్లాదేశ్, అఫ్ఘనిస్తాన్ నుండి ముస్లింలు కూడా అందరిలాగే చట్టపరమైన మార్గాల ద్వారా భారతీయ పౌరులు కావచ్చు. సిఏఏ కింద అందించబడిన మినహాయింపులు పైన చెప్పిన ముస్లిం శరణార్థులకు అందుబాటులో ఉండవని గుర్తుంచుకోవాలి. సిఏఏ 2019 కాదు 1955 చట్టం. ఇది సిఏఏ బ్యాక్‌డోర్ ఎంట్రీ వంటి అన్ని కుట్ర సిద్ధాంతాలకు సరైన సమాధానం.

నోటిఫికేషన్ ప్రకారం, మూడు దేశాలకు చెందిన మైనారిటీలు మాత్రమే ప్రస్తుతం భారతదేశంలో చట్టబద్ధంగా పౌరసత్వం పొం దగలరు. ఉదాహరణకు,దీర్ఘకాలిక వీసాలపై వచ్చినవారు. యాదృచ్ఛికంగా,దరఖాస్తు చేస్తున్నవారిలో ఎక్కువ మంది దీర్ఘకాలిక వీసాపై ఉన్నవారు. వారు భారతదేశంలోని 14 సంవత్సరాలలో 11 సంవత్సరాల నివాస అవసరాన్ని కూడా నెరవేర్చవలసి ఉంటుంది. (సిఏఏ 2019 ప్రకారం కేవలం ఐదు సంవత్సరాలు మాత్రమే కాకుండా)మయన్మార్‌లోని రోహింగ్యాల ను భారతదేశంలో స్థిరపడనివ్వడం లేదని ఒక వర్గం ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. పాకిస్థాన్ కేస్ స్టడీ దీనికి సంబం ధించిన సందేహాలను తొలగిస్తుంది. అధికారికంగా, 55,000 మంది రోహింగ్యాలు నేడు పాకిస్తాన్‌లో నివసిస్తున్నారు.చాలా మంది కరాచీలోని అర్కనాబాద్ పరిసరాల్లో ఉన్నారు. 1962లో బర్మాలో సైనిక అణచివేత పాలన అధికారంలోకి వచ్చిన తర్వాత, వాస్తవానికి 300,000 మంది వరకు ఉండే ఈ రోహింగ్యా కుటుంబాల్లో చాలా మంది కరాచీకి వచ్చారు. పాకిస్తాన్ చేరుకుని అర్ధశతాబ్దం గడిచినా, కరాచీలోని రోహింగ్యాలు ఇప్పటికీ పౌర సత్వం పొందలేకపోయారు. గత మూడేళ్లలో జనవరి 1,2017 నుండి ఆగస్టు 3, 2020 వరకు 2,063 మంది పాకిస్తానీ యులతో సహా మొత్తం 2,664 మంది విదేశీయలకు భారత పౌరసత్వం మంజూరు చేయబడింది. భారత పౌరసత్వం పొందేం దుకు మిగిలిన 601 మంది ఇతర 42 దేశాలకు చెందిన వారు అని ఆర్టీఐ దరఖాస్తుపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఈ కథనం స్పష్టం చేసినట్లుగా, పౌరసత్వం కోసం హోంశాఖ నోటి ఫికేషన్, సిఏఏ 2019 మధ్య ఎటువంటి సంబంధం లేదు. ధృవీకరించబడని వార్తలకు ప్రతిస్పందించే సమయంలో సామా న్య ప్రజలు సంయమనం పాటించాలి, సంక్షోభస మయంలో ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలి. అన్నింటి కంటే, ఇతర మార్గాల ద్వారా మనపై ఒత్తిడి చేయడంలో విఫలమైనందున మనదేశం లోపల నుండి బలహీనపడాలని పొరుగు దేశాలు కోరుకుం టున్నాయి.

-ఇన్నావార్సీ ఫ్రాంకోఫోన్, జర్నలిజం అధ్యయనం, జామియా మిలియా ఇస్లామియా.



## బీహార్‌లో లోక్‌సభ సీట్ల పంపకం ఖరారు
### బిజెపి 17, జెడియు16, చిరాగ్ ఐదు

**పాట్నా, మార్చి 18:** బీహార్ లోకసభ స్థానాలకు సంబంధించి ఎన్డీయే మిత్రపక్షాలమధ్య సీట్ల పంపకం ఖరారయింది. బిజెపి 17 స్థానాల్లో పోటీచేస్తుంటే బీహార్‌లో అధికారంలో ఉన్న జన తాదళ్ యునైటెడ్ 16 స్థానాలు, చిరాగ్‌పాశ్వాన్ ఆధ్వర్యంలోని ఎల్జేపి ఐదుస్థానాల్లో పోటీ చేస్తుంది. అలాగే మాజీ సిఎం జితన్‌రామ్ మాంజి హుందూస్థాన్ అవామ్‌మోర్చా, ఉపేంద్ర కుష్వాహా ఆర్ఎల్లెమ్ పార్టీలు చెరొక స్థానంలో పోటీచేస్తాయి. బీహార్‌లోని మొత్తం 40 స్థానాల్లో ఎన్నికలు పోల్‌షెడ్యూలు విడుదలచేసిన 40 రోజుల పాటు కూడా కొనసాగుతుంది. ఏడు విడ తల్లోను 40 స్థానాలకు పోలింగ్ నిర్వహించ నున్నట్లు ఎన్నికల సంఘంప్రకటించింది. బీహార్‌లో నెలకొన్న రాజకీయ అనిశ్చితి, ఇతరత్రా శాంతిభద్రతల సమస్యల కారణంగా ఈసీ ఈ నిర్ణయం ప్రకటించింది. ముందుగా రాష్ట్రాలనుంచి అభిప్రాయాలను తీసుకున్న తర్వాతనే ఎన్నికల సంఘం దశలవారీగా పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు చేసింది.

## హెడ్‌కానిస్టేబుల్ కాల్పుల్లో టీచర్ మృతి

**లక్నో, మార్చి 18:** పరీక్షల విధుల్లో ఉన్న స్కూలు టీచర్‌ను సెక్యూరిటీ విధుల్లో ఉన్న పోలీస్ హెడ్ కానిస్టేబుల్ గన్‌తో కాల్పులు జరిపి చంపేసాడు. మద్యం సేవించి ఉన్న ఆ పోలీస్ పొగాకు ఇవ్వ నుందుకుగాను టీచర్‌ను హత్యచేసాడు. ఉత్త రప్రదేశ్‌లోని ముజఫరానగర్‌లో ఈదారుణం జరి గింది.వారణాసికి చెందిన విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ ఉపాధ్యాయులు కలిసి పోలీస్‌భద్రత మధ్య బోర్డు హైస్కూలు పరీక్షల జవాబు పత్రాలను పలు కాలేజీలకు వాహనంలో తర లించారు. ఆదివారంరాత్రి చివరిగా ముజఫర్ నగర్‌లోని కాలేజికి వాటిని తెచ్చారు. అయితే వాహనంలో ఉన్న పోలీస్ హెడ్‌కానిస్టేబుల్ చం దర్‌ప్రకాష్ మద్యం సేవించి ఉన్నాడు. ప్రభుత్వ ఉపాధ్యాయుడైన ధర్మేంద్రకుమార్‌ను పొగాకు అడిగాడు. ఆ టీచర్ ఇవ్వకపోవడంతో వారిమధ్య వాగ్వాదం జరిగింది. ఈ నేపథ్యంలో తన వద్ద ఉన్న సర్వీస్‌గన్‌తో ధర్మేంద్రకుమార్‌పై కాల్పు లు




జరిపాడు. తీవ్రంగా గాయపడిన అతడిని ఆసు పత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. మరోవైపు ఉపాధ్యా యుడు ధర్మేంద్రకుమార్‌పై కాల్పులు జరిపి హత్యచేసిన పోలీస్ హెడ్‌కానిస్టేబుల్ చందం ప్రకాష్‌పై పోలీసులు కేసు నమోదు చేసారు. ఏం జరిగిందన్న అంశంపై వాహనంలో ఉన్న మిగి లిన వారిని కూడా ప్రశ్నించారు. ఈ సంఘ టనపై దర్యాప్తు చేస్తున్నారు.

# మళ్లీ అతడే అధ్యక్షుడు..

## 24 యేళ్లుగా అధికారంలోనే పుతిన్!
## గూఢచారి నుంచి అధ్యక్షుడి వరకు..

**మాస్కో, మార్చి 18:** ప్రధానిగా, అధ్యక్షుడిగా కలిపి గత 24 యేళ్ల గా అధికారంలో కొనసాగుతోన్న పుతిన్.. ఈ పదవీకాలం పూర్త యితే రష్యాను సుదీర్ఘకాలం పాలించిన నేతగా రికార్డు సృష్టిం చనున్నారు. ఒకే పార్టీ లేదా వ్యక్తి దశాబ్దాల పాటు అధికారంలో కొనసాగడం ప్రజాస్వామ్య దేశాల్లో అరుదు. కానీ, పలు దేశాల పాలనా పగ్గాలు ఎక్కువకాలం కొందరి చేతుల్లోనే ఉండిపో తున్నాయి. తాజాగా జరిగిన రష్యా అధ్యక్ష ఎన్నికల్లో 87 శాతం ఓట్లతో పుతిన్ భారీ విజయం సాధించడం కూడా ఈ కోవలోనే వస్తుంది. తాజా ఫలితంతో మరో ఆరేళ్ల పాలనను ఆయన చేతు ల్లోనే ఉంచుకోనున్నారు. గత 24 యేళ్లుగా అధికారంలో (ప్రధా నిగా, అధ్యక్షుడిగా కలిపి) కొనసాగుతోన్న ఆయన.. ఈ పదవీ కాలం పూర్తయితే రష్యాను సుదీర్ఘకాలం పాలించిన నేతగా రికార్డు సృష్టించనున్నారు. ఈ నేపథ్యంలో ఓ గూఢచారి నుంచి సుదీర్ఘ కాలంగా దేశాన్ని పాలిస్తూ ఎదురులేని నేతగా పుతిన్ ఎదిగిన క్రమాన్ని పరిశీలిస్తే..

**ఎందరో దేశాధినేతలు మారినా..** పుతిన్ రష్యా పాలనా పగ్గాలు చేపట్టినప్పటి నుంచి పలు దేశాల్లో అనేకమంది పాలకులు మారారు. 24 యేళ్ల పుతిన్ అధికార ప్రస్థానం.. ఎనిమిది ఆస్ట్రేలియన్ పార్లమెంటరీ పర్యాయాలకు సమానం. అంటే.. అక్కడ మూడుసార్లు పాలకపక్షం మారగా, ఎనిమిది మంది ప్రధానులను చూసింది. అమెరికాలో ఐదుగురు అధ్యక్షులు



మారారు. ఈ రెండున్నర దశాబ్దాల్లో బ్రిటన్‌కు ఏడుగురు వేర్వేరు ప్రధానులు వచ్చారు. భారత్‌లోనూ ముగ్గురు ప్రధానులు మారగా, మన్మోహన్‌సింగ్, నరేంద్రమోడీ పదేళ్ల చొప్పున అధికారంలో ఉన్నారు.

**గూఢచారి నుంచి అధ్యక్షుడి వరకు..** న్యాయశాస్త్రం పూర్తి చేసిన పుతిన్.. 1975లో రష్యా గూఢచార సంస్థ కెజిబిలో చేరారు. 1991లో రాజకీయ ప్రవేశం చేసిన ఆయన.. సెయింట్ పీటర్స్ బర్గ్ డిప్యూటీ మేయర్‌గా బాధ్యతలు చెపట్టారు. 1998లో రష్యా సెక్యూరిటీ సర్వీసెస్‌కు అధిపతిగా అప్పటి అధ్యక్షుడు బోరిస్ యెల్సిన్ నియమించారు. 1999లో అప్పటి ప్రధానమంత్రిని తొలగించిన యెల్సిన్.. 46 యేళ్ల పుతిన్‌ను ఆ స్థానంలో భర్తీ చేశారు. ఆ తర్వాత కొన్ని నెలలకే ఆయన రాజీనామా చేయడంతో తాత్కాలికంగా అధ్యక్ష బాధ్యతలను పుతిన్ చేపట్టారు. అనంతరం 2000లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో గెలవడంతోపాటు రెండోసారి ఆ బాధ్యతల్లో కొనసాగారు. రాజ్యాంగం ప్రకారం.. వరుసగా మూడోసారి అధ్యక్షుడిగా కొనసాగే అవకాశం లేకపోవడంతో 2008లో ప్రధాని పదవి చేపట్టారు. ఈ సమయంలోనే అధ్యక్ష పదవీకాలాన్ని ఆరేళ్లకు పెంచుతూ రాజ్యాంగ సవరణ చేశారు. మళ్లీ 2012లో మరోసారి అధ్యక్ష పగ్గాలు చేపట్టిన పుతిన్.. 2018లో నాలుగోసారి ఎన్నికయ్యారు. తాజా (2024 ఎన్నికల్లో) గెలుపుతో ఐదోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టనున్న ఆయన.. మరో ఆరేళ్లు పాలించేందుకు సిద్ధమయ్యారు.

ఇలా 1999లో తొలిసారి రష్యా పాలనా పగ్గాలు చేపట్టిన పుతిన్.. గత 24 యేళ్లుగా ఆ దేశ ప్రధానిగా, అధ్యక్షుడిగా కొనసాగుతూనే ఉన్నారు. ఈ పూర్తి పదవీకాలం అధికారంలో కొనసాగితే.. 29 యేళ్లు సోవియట్‌ను పాలించిన జోసెఫ్ స్టాలిన్‌ను (1924 నుంచి 1953) అధిగమిస్తారు. దాంతో 200 యేళ్లలో సుదీర్ఘకాలం రష్యాను పాలించిన నేతగా పుతిన్ రికార్డు సృష్టించనున్నారు.

## నేను సోనియా గాంధీతో భేటీ కాలేదు..
## అది రాహుల్ పొలిటికల్ స్టంట్ : అశోక్ చవాన్

**ముంబయి, మార్చి 18:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రస్తావించిన సీనియర్ లీడర్ని తాను కాదని బిజెపినేత, రాజ్యసభఎంపి అశోక్ చవాన్ అన్నారు. రాజీనామా తర్వాత తాను సోనియా గాంధీతో భేటీ కాలేదని స్పష్టం చేశారు. ముం బయిలో జరిగిన భారత్ జోడో న్యాయ్ యాత్ర ముగింపు కార్యక్రమంలో రాహుల్ మాట్లాడుతూ ఇక్కడ నేను పేర్లు ప్రస్తావించ దలుచుకోలేదు. మహారాష్ట్రకు చెందిన ఒక సీనియర్ నేత కాం గ్రెస్‌ను వీడారు. ఆయన మా అమ్మతో మాట్లా డుతూ సోనియాజీ వారితో పోరాడే శక్తి నాకు లేదు. నేను జైలుకు వెళ్లాల నుకోవడం లేదు. ఇలా మాట్లాడుతున్నందుకు సిగ్గుగా అనిపిస్తోంది అని కన్నీటిపర్యంతమ య్యారు అని అన్నారు. ఈ వ్యాఖ్యలు అశోక్ చవాన్‌ను ఉద్దేశించే అని వార్తలు వచ్చాయి. దీనిపై ఆయన వీడియో సం దేశం విడుదల చేశారు. ఆయన చెప్పింది నా గు రించే అయితే ఆ మాటలు నిరాధారమైనవి. నేను రాజీనామా చేసేవరకు ఆ విషయం ఎవరికీ



తెలీదు. నా నిర్ణయం ప్రకటించేవరకు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలోనే పని చేశాను. నేను సోనియాగాంధీతో భేటీ కాలేదు. నేను ఆమె తో మాట్లాడి, కన్నీరు పెట్టుకున్నానన్నది నిరా ధారమైనవ్యాఖ్య. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రకటనలు చేశారు అని ఆ వార్తలను తోసిపు చ్చారు. ఇదిలాఉంటే, ఈ మాజీ సిఎంపై పలు కేసులున్నాయి.ఆదర్శ్‌హౌసింగ్ సొసైటీ కుంభ కోణంలో ప్రమేయముందన్న ఆరోపణలతో 2010లో సిఎం పదవికి రాజీనామా చేశారు.

## ఆప్‌నేత సత్యేందర్ జైన్‌కు సుప్రీంలో చుక్కెదురు



**న్యూఢిల్లీ, మార్చి 18:** మనీలాండరింగ్ కేసులో ఆప్ నేత సత్యేందర్ జైన్ సాధారణ బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమ వారం కొట్టేసింది. ఇప్పటికే మధ్యంతర బెయిల్‌పై బయట ఉన్న ఆయన్ను వెంటనే లొంగిపోవాలని న్యాయమూర్తులు బేలా ఎం త్రివేది, పంకజ్ మిథాల్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. లొంగి పోయేందుకు వారం రోజుల గడువు ఇవ్వాలంటూ జైన్ న్యాయ వాది చేసిన అభ్యర్థనను అత్యున్నత న్యాయస్థానం తోసిపు చ్చింది. వైద్య కారణాతో 2023 మే 26న జైన్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. వైద్య కారణాలతో 2023 మే 26న జైన్‌కు మధ్యంతర బెయిల్ మం జూరు చేసిన అత్యున్నత న్యాయస్థానం దానిని పొడిగిస్తూ వచ్చింది. 2015-16 సమయంలో జైన్ సంస్థలకు హవాలా నెట్ వర్క్ ద్వారా పలు షెల్ కంపెనీల నుంచి సుమారు రూ.4.81 కోట్లు ముట్టినట్లు ఇడి దర్యాప్తులో గుర్తించింది. ఈ క్రమంలో ఆయన కుటుంబానికి చెందిన రూ.4.81 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్‌చేసింది. 2022 మే 30న ఆయన్ను అరెస్టు చేసింది.

## బంగారం స్మగ్లింగ్ కేసులో నేపాల్ మాజీ స్పీకర్

**ఖాట్మండు, మార్చి 18:** నేపాల్ ప్రతినిదుల సభ సీనియర్‌సభ్యుడు, అధికార పార్టీకి చెందిన ఎంపి మాజీ స్పీకర్ కృష్ణబహాదూర్ మహా రాను పోలీసులు అరెస్టుచేసారు. భారీ ఎత్తున బంగారం స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న కేసుల్లో మాజీ స్పీకర్‌ప్రమేయం ఉందని పోలీసులు నిర్ధారించారు. ప్రధాని పుష్పకమాల్‌దహాల్‌ప్రచండ అధికార నేపాల్ కమ్యూనిస్టుపార్టీ మవోయిస్టు సెంటర్‌కు చెందిన కీలక నాయకుడు. కపిలవాస్తు జిల్లాలోని పకాడి వద్ద ఆయన్ను అరెస్టుచేసారు. అక్క డినుంచి భైరాహవా ఎయిర్‌పోర్టునుంచి రాజధానికి తీసుకు వచ్చారు. రాజధానికి చేరినవెంటనే 65 ఏళ్ల మహారాను నేపాల్ పోలీసులు సిఐబి విభాగం అదుపులోకి తీసుకుంది. ఇందుకు సంబంధించి మహారా పై కేసు నమోదయిందని, ఇందుకు సం బంధించి పూర్తి వివరాలతో నివేదికను అటార్నిజనరల్ కార్యాల యానికి పంపించామని తెలిపారు. మహారా రిమాండ్‌ను పొడి గించేందుకు ఆయన్ను కోర్టులో హాజరుపరుస్తున్నట్లు తెలిపారు. నేపాల్ డిప్యూటీ ప్రధాని హోంమంత్రి రబీ లమిచానే మాట్లాడుతూ భారీ ఎత్తున బంగారం స్మగ్లింగ్‌పై విచారణ కమిషన్‌లోభాగంగానే అరెస్టుజరిగిందని కమిషన్‌కుహైకోర్టు మాజీ చీఫ్‌జడ్జి నేతృత్వంలో విచారణ నివేదికను కూడా అందచేసారని తెలిపారు. మాజీ స్పీకర్ మహారాతోపాటు నేపాల్ పోలీస్ చీఫ్, కమ్యూనిస్టుపార్టీ ఆఫ్ నేపాల్ యుఎంఎల్ నాయకుడు సర్బేంద్ర ఖనాల్‌లను విచారిం చాలని కూడా సిఫారసులు చేసింది. విచారణ కమిషన్ నివేదికను



ప్రధానికి పంపించారు. అంతేకా కుండా విచారణకమిషన్ సిఫా రసులు అమలుకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. దీనితో వెంటనే విచారణను ప్రారంభించిన సిఐబి నేపాల్ మాజీ స్పీకర్‌పై వేటువేసింది. ముందుగా మోటార్ బైక్ బ్రేక్‌షూస్ లో ఉంచి 60 కిలోల బంగారాన్ని రవాణాచేసారని, తొమ్మిది కిలోల బంగారాన్ని ఈసిగరెట్లలో ఉంచి రవాణాచేసినట్లు కమిషన్ నివేదికలో పొందు పరిచింది. మహారా కుమారుడు రాహుల్ కూడా తొమ్మిది కిలోల బంగారం స్మగ్లింగ్‌లోఅనుమానితుడుగా ఉన్నారు. అంతేకాకుండా గత ఏడాది రాహుల్‌ను సిఐబి అరెస్టుచేసింది. తండ్రీకొడుకులిద్దరూ కూడా చైనా బంగారం స్మగర్లుగా కొనసాగుతున్నట్లు సిఐబి గుర్తించింది. గత ఏడాది దీపేష్ పున్ అనే వ్యక్తినిఅరెస్టుచేసి 60.716 కిలోల బంగారం స్మగ్లింగ్‌కేసు నమోదుచేసింది. వెంటనే స్వాధీనం కూడాచేసుకుంది. దీపేష్ వాస్తవానికి ఆల్ నేపాల్ నేషనల్‌ఫ్రీ స్టూడెంట్స్‌యూనియన్ ప్రధానకార్యదర్శిగా ఉన్నారు. స్మగ్లింగ్‌లో కింగ్‌పిన్‌గా ఉన్న దావా చిరింగ్‌కు అత్యంత సన్ని హితుడని తేల్చారు.

## కాంగ్రెస్ రెబల్ ఎమ్మెల్యేల అనర్హతపై స్టేకు సుప్రీం నిరాకరణ



**న్యూఢిల్లీ, మార్చి 18:** హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ రెబల్ ఎమ్మెల్యేలపై ఆ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ విధించిన అనర్హత వేటుపై స్టే విధించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. దీనిపై దాఖలైన పిటిషన్‌పై సోమవారం విచారణ జరిపిన జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం అసెంబ్లీ స్పీకర్‌కు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా దీనిపై స్పందన తెలియజేయాలని కోరింది. ఆరుగురు ఎమ్మెల్యేలు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ కోర్టు పరిధిలో ఉన్నందున అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనేందుకు ఓటుహక్కును వినియోగించుకునేందుకు వారిని అనుమతించ కూడదని స్పష్టం చేసింది. ఈ ఆరు స్థానాలో ఉప ఎన్నికలు నిర్వహించాలని ఇసి ప్రకటించిన నేపథ్యంలో దానిపై స్టే విధించే అంశాన్ని పరిశీ లించాల్సి ఉందని తెలిపింది. తదుపరి విచా రణను మే 6కు వాయిదా వేసింది. సార్వత్రిక ఎన్నికల కోసం ఇటీవల షెడ్యూల్ ప్రకటించిన ఎన్నికల సంఘం హిమాచల్‌ప్రదేశ్‌లో అనర్హత వేటు పడిన ఆరుస్థానాల్లో ఉప ఎన్నిక చేపట్టేం దుకు సిద్ధమైంది. ఇందుకు మే 7నుంచి నామి నేషన్ల స్వీకరణ ఉంటుందని ప్రకటించింది. గత నెలలో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో పార్టీ విప్ ధిక్కరించి ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారు. వీరిపై ఫిబ్రవరి 29న స్పీకర్ అనర్హత వేటు విధించారు. దీనిపై వారం తా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మరోవైపు ఎమ్మెల్యేలపై వేటుతో అసెంబ్లీలో కాంగ్రెస్ సం ఖ్యాబలం 40 నుంచి 34కి పడిపోయింది.

## ఢిల్లీ జల్‌బోర్డు కేసులోనూ.. ఇడి సమన్లకు కేజ్రీవాల్ డుమ్మా



**న్యూఢిల్లీ, మార్చి 18:** దేశ రాజధాని లోని నీటి మం డలిలో అవకతవ కలకు సంబం ధించిన మనీ లాం డరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దర్యాప్తు ముమ్మరం చేసింది. ఈ క్రమం లోనే ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సమన్లు జారీచేయగా, విచారన్‌కు ఆయన గైర్హాజరయ్యారు. ఈ కేసులో సోమవారం ఇడి కార్యాలయానికి వచ్చి వాంగ్మూలం ఇవ్వాలని సిఎంకు ఆదివారం సమన్లు జారీచేశారు. అయితే వీటిపై ఆమ్ ఆద్మీ పార్టీ స్పందిస్తూ, నోటీసులు చట్టవ్యతిరేకమని ఆరోపించింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కేంద్రంలోని బిజెపి దర్యాప్తు సంస్థలతో కేజ్రీవాల్‌ను టార్గెట్ చేసిం దని దుయ్యబట్టింది. సోమవారం విచారణకు సిఎం హాజరుకారని వెల్లడించింది. కానీ మనీ లాండరింగ్ చట్టం కింద కేజ్రీవాల్‌కు సమన్లు జారీ అయిన రెండోకేసు ఇది. ఇప్పటికే ఢిల్లీ మద్యం కేసులో ఆయనపై అభియోగాలు రాగా, ఇడి పలుమార్లు నోటీసులు జారీచేసింది. అవి న్యాయ విరుద్ధమైనవిగా పేర్కొంటూ విచారణకు సిఎం గైర్హాజరయ్యారు. ఈ వ్యవహారంపై కోర్టులో విచారణ పెండింగ్‌లో ఉంది. ఈ క్రమం లోనే ఈ నెల 21న దర్యాప్తు సంస్థ ఎదుట హాజరుకావాలని ఇడి ఇటీవల తొమ్మిదో సారి సమన్లు పంపింది.

## అఫ్ఘానిస్థాన్‌లో పాక్ వైమానిక దాడులు: 8 మంది మృతి

**కాబుల్, మార్చి 18:** ఆఫ్ఘానిస్థాన్‌లో పాక్ సైన్యం సోమవారం వైమాణిక దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో 8మంది మరణించినట్లు తాలిబన్ ప్రభుత్వ ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ తెలిపారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఆరుగురు పిల్లలు ఉన్నట్లు వెల్లడించారు. పాక్ సరిహద్దుకు సమీపంలోని పక్త్వికా ప్రావీన్సుల్లో పాక్ దాడులకు పాల్పడిందని పేర్కొన్నారు. ఈ అటాక్స్‌ను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఇవి తమ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘిం చడ మేనని అభివర్ణించారు. ఇటీవల పాక్‌భూ భాగం లోనూ దాడులు జరగ్గా ఏడుగురు పాక్ సైని కులు మరణించారు. దీనికి తప్పకుండా ప్రతీ కారం తీర్చుకుంటామని ఆ దేశ అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారీ ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే అఫ్ఘన్ భూభాగంపై పాక్ దాడులకు పాల్పడడం విశేషం.2021లో తాలిబన్ ప్రభుత్వం అధి



కారాన్ని చేపట్టినప్పటి నుంచి పాక్, ఆఫ్ఘానిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. ఆఫ్ఘాన్‌లోని ఉగ్ర వాదులు తరచూ తమపై దాడులకు పాల్ప డుతున్నాయని పాక్ ఆరోపిస్తున్నది. అలాగే పాక్‌లో ఉన్న తెహ్రీక్-ఇ-తాలిబన్ వంటి ఉగ్రవాద సంస్థలు ఆఫ్ఘాన్ సరిహద్దుల్లో పనిచేస్తున్నాయి. 2022లోనూ పాక్ దాడి చేయగా 47 మంది చనిపోయినట్లు తాలిబన్లు ప్రకటించారు. దీంతో రెండు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

## బాలికపై డిఎస్‌పి లైంగిక దాడి: కేసు నమోదు, అరెస్టు

**గువాహతి, మార్చి 18:** తన ఇంట్లోపనిచేసే మైనర్ యువతిపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఫిర్యాదులు రావడంతో డిఎస్‌పి స్థాయి అధికారిని అసోం పోలీసులు అరెస్టు చేసారు. గోలాఘాట్‌జిల్లాలో లచిత్‌బోర్ఫుఖన్ పోలీస్ అకాడమిలో డిఎస్‌పిగా పనిచేస్తున్న కిరణ్‌నాథ్ అని పోలీసులు చెప్పారు. ప్రాథమికంగా కేసు నమోదుచేసిన పోలీసులు ముందురోజు సాయంత్రం ఆయన్ను అరెస్టు చేసారు. 15 ఏళ్ల బాలిక తనను అనేక పర్యాయాలు లైంగికంగా వేధించాడని, తన ఇంట్లోనే బంధించి తనను హింసిచే వాడని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. బాలిక కుటుంబసభ్యులు ఈ సమాచారంతో పోలీసులకు ఫిర్యాదుచేయడంతో ఐపిసి 376 లైంగిక దాడి, 506 నేరపూరితంగా భయకంపితులనుచేయడం, పోక్సో చట్టం సెక్షన్ ఆరు కింద కేసునమోదు చేసినట్లు డిజిపి జిపిసింగ్ తెలిపారు. ఆధారాలు లభించడంతో కిరణ్‌ను అరెస్టు చేసారన్నారు. బాలిక ఆమె తల్లితండ్రులనుంచి వాంగ్మూలం సేకరించిన తర్వాత దర్యాప్తును వేగవంతంచేసినట్లు డిజిపి తెలిపారు.

## బెంగాల్ కొత్త డిజిపిగా వివేక్ సహాయ్

**కోల్‌కత్తా, మార్చి 18:** పశ్చిమబెంగాల్‌కు కొత్త డిజిపిని నియమించారు. సీనియర్ ఐపిఎస్ అధికారి వివేక్ సహాయ్‌ను కొత్త డిజిపిగా బెంగాల్‌ప్రభుత్వం నియమిం చింది. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు డిజిపిని మార్చిన సంగతి తెలి సిందే. సాయంత్రం ఐదు గంటల్లోపు ముగ్గురు సీనియర్ల జాబితాను అందిం చాలని కూడా ఎన్నికల సంఘం ఆదేశించింది. వీటితో



ప్రస్తుత డిజిపి రాజీవ్ మల్లిక్‌ను తప్పించి ఆయన స్థానంలో సహాయ్‌ను నియమించారు. 1988 బ్యాతచ్ ఐపిఎస్ అధికారి అయిన సహాయ్ పలు విభాగాల్లోపనిచేసి సమర్ధుడిగా పేరు తెచ్చుకున్నారు. కాగాప్రస్తుత డిజిపి రాజీవ్‌మాలిక్ 2016 అసెంబ్లీ ఎన్నికలు, 2019లోక్‌సభ ఎన్నికల సమయంలో కూడా విధులనుంచి తప్పిం చారు. ఆయనపై ఎన్నికల్లో అనేక వివాదాస్పద ఫిర్యాదులు రావడంతో ఈసారి కూడా మమతా ఆయన్ను డిజిపి హోదానుంచి తప్పించారు. ఆయన్ను ఇన్ ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ శాఖకు తరలించారు.

## 'ప్రమాణస్వీకారానికి జైలు నుంచి పార్లమెంటుకు తీసుకెళ్లండి': ఢిల్లీ కోర్టు

**న్యూఢిల్లీ, మార్చి 18:** మద్యం కుంభకోణం కేసులో మనీలాండరింగ్‌కు సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆమ్ ఆద్మీ పార్టీ నేత సం జయ్‌సింగ్ ప్రస్తుతం జైల్లో ఉన్న సంగతి తెలి సిందే. రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన ఆయనను ప్రమాణస్వీకారం కోసం మార్చి 19న తీహాడ్ జైలు నుంచి పార్లమెంటుకు తీసుకెళ్లాలని ఢిల్లీ కోర్టు ఆదేశించింది. ఇందుకు అవసరమైన భద్రత కల్పించాలని జైలు అధికారులకు సూచించింది. రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేయడం కోసం 19,03,2023న నిందితుడిని పార్లమెం టుకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేయండి. అది పూర్తయిన తర్వాత జైలుకు సురక్షితంగా తీసుకురండి' అని తీహాడ్ జైలు సూపరిం టెండెంట్‌కు ప్రత్యేక న్యాయమూర్తి ఎంకె. నాగ్‌పాల్ ఆదేశాలు జారీ చేశారు. ఆ సమ యంలో సంజయ్‌సింగ్ మొబైల్ వాడకుండా చూ




డడంతో పాటు ఇతర నిందితులు, సాక్షులు, మీడియాతోనూ సంభాషించకుండా చూడాలని అందులో పేర్కొన్నారు. కేవలం అతడి న్యాయ వాది, కుటుంబసభ్యులతో మాత్రమే మాట్లాడేం దుకు అనుమతిచ్చారు. ఇదిలా ఉంటే, ఆప్ నేత సంజయ్‌సింగ్ రాజ్యసభపదవీకాలం ఈ యేడాది జనవరి 27తో ముగిసింది. ఈ క్రమంలోనే సం జయ్‌ని ఆమ్ ఆద్మీపార్టీ రెండోసారి ఎంపిగా నామినేట్ చేసింది. అయితే ఢిల్లీ మద్యం కుంభ కోణానికి సంబంధించి నమోదైన సిబిఐ కేసు ఆధారంగా దర్యాప్తు చేస్తోన్న ఇడి, సంజయ్ సింగ్‌ను గతేడాది అక్టోబర్ 4న అరెస్టు చేసింది.

## తల్లిదండ్రులను నిరాదరణకు గురిచేస్తే క్రిమినల్ కేసులు నమోదు : కలెక్టర్ హెచ్చరిక



ప్రభాతవార్త-ఏలూరు : తల్లితండ్రులను నిరాదరణకు గురిచేసే పిల్లలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ద్వారకా తిరుమల తహసీల్దార్ ను ఆదేశించారు. కలెక్టరేట్ లో సోమవారం విధులు అనంతరం క్యాంపు కార్యాలయానికి బయలుదేరిన జిల్లా కలెక్టర్ ను ద్వారకా తిరుమల మండలం పి.కన్నాపురం గ్రామానికి చెందిన బొప్పన చిట్టెమ్మ కలిసి తన బాధను తెలిపి తనకు న్యాయం చేయాలని కోరింది. తనకు ముగ్గురు కుమారులని, తన పెద్ద కుమారుడు, మూడో కుమారుడు మరణించారని, తన రెండవ కుమారుడు తనను పట్టించుకోవడంలేదని, నిరాదరణకు గురిచేస్తున్నాడని, తనకు ఎటువంటి ఆధారం లేదని తనకు న్యాయం చేయాలని కలెక్టర్ వద్ద తన బాధను తెలిపి విలపించింది. చిట్టెమ్మ బాధను అర్ధం చేసుకున్న జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ వెంటనే స్పందించి ద్వారకా తిరుమల తహసీల్దార్ కు ఫోన్ చేసి వివరాలు తెలియజేసి, వెంటనే విచారణ చేయాలన్నారు. వయోవృద్ధులు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక చట్టాన్ని తీసుకువచ్చారని, తల్లితండ్రులను నిరాదరణకు గురిచేసే వారిని ఎట్టి పరిస్థితులలోనూ ఉపేక్షించవద్దని, అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. తన సమస్యపై వెంటనే స్పందించి అధికారులకు ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ కు చిట్టెమ్మ కృత్ఞతలు తెలిపింది.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# అధికారులకు పరీక్ష....





అటు ఏలూరు ఇటు పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్లకు పరీక్ష కాలంగా మారింది. 10 ఇంటర్ పరీక్షల సందడితోపాటు ఎన్నికల హడావుడి కూడా మొదలైంది. మరోవైపు దాల్వా పంటకు నీరు అందించే క్రమంలో కూడా టెన్షన్ మొదలైంది. పోలింగ్ నిర్వహణ నిఘా తదితర పనులతో సతమతమవుతున్నారు. ప్రభాతవార్త

## జిల్లాలో ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు :

### -1758 మంది విద్యార్థులు గైర్హాజరు :

### -పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ వెంకటేష్ :



ప్రభాతవార్త-ఏలూరు : పదవ తరగతి పరీక్షలు ఏలూరు జిల్లాలో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం నుండే ఏలూరు జిల్లాలో ఏర్పాటు చేసిన 139 పరీక్షా కేంద్రాల వద్దకు విద్యార్థులు వేల సంఖ్యలో బారులు తీరడంతో ఆయా పరీక్షా కేంద్రాల వద్ద సందడి వాతావరణం నెలకొంది. పరీక్ష రాసే విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రుల సైతం పరీక్షా కేంద్రాల వద్దకు రావడంతో పరీక్షా కేంద్రాల వద్ద కిక్కిరిసిన వాతావరణం నెలకొంది. అయితే పరీక్షా కేంద్రాల్లోనికి కేవలం విద్యార్థులను మాత్రమే క్షుణ్ణంగా తనిఖీ చేసి లోనికి అనుమతించారు. కట్టుదిట్టమైన భద్రతా చర్యల నడుమ 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కావడంతో పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదని చెప్పవచ్చు. సోమవారం జరిగిన పరీక్షకు మొత్తం 25939 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 24181 మంది విద్యార్థులు ఆయా పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు రాయగా 1758 మంది విద్యార్థులు గైర్హాజరు కావడంతో తొలి రోజు విద్యార్థుల హాజరు 93.22 శాతంగా నమోదయింది.

**-పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ వెంకటేష్ :**

జిల్లాలో ఎస్ఎస్సి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ చెప్పారు. ఏలూరు జిల్లాలో సోమవారం ప్రారంభమైన ఎస్ ఎస్ సి పరీక్షల నిర్వహణను ఏలూరు నగరంలోని సెయింట్ థెరెసా ఉన్నత పాఠశాలలో కలెక్టర్ వెంకటేష్ పరిశీలించారు. పరీక్షా హాలులో తాగునీరు, ఫ్యాన్లు, బల్లలు వంటివి విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. వేసవి దృష్ట్యా పరీక్ష హాలులో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడా మాస్ కాపీయింగ్ జరగకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థుల వెంట సెల్ ఫోన్, ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించవద్దని, వాటిని భద్రపరిచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల హాజరు పట్టీ ప్రకారం విద్యార్థులు ఉన్నారో, లేదో అన్న విషయాన్నీ కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఓఆర్ ఎస్ ప్యాకెట్లు తగినన్ని సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట డీఈఓ ఎస్. అబ్రహం, ప్రభృతులు పాల్గొన్నారు.

## నిబద్దతో పనిచేయాలి :కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ



భీమవరం మార్చి 18 ప్రభాతవార్త :ఎన్నికల కంట్రోల్ రూమ్ లో పని చేస్తున్న వారంతా నిబద్ధతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు.సోమవారం కలెక్టర్ ఎన్నికల కంట్రోల్ రూమ్ ను సందర్శించి అన్ని విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బందితో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి కాల్స్ వస్తున్నదీ, వాటిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ఆరా తీశారు. ఫిర్యాదుల కోసం కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన ల్యాండ్ లైన్ నెంబర్ల వద్ద నిత్యం కాల్స్ కు హాజరు కావాలని సూచించారు. కంట్రోల్ రూమ్ లో నున్న 08816-299616, 08816-299617 నెంబర్లకు మోడల్ కోడ్ ఉల్లంఘన పై అందిన ఫిర్యాదులను రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జె.ఉదయ భాస్కర రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టరు, జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి కానాల సంగీత్ మాధుర్, సంబంధిత జిల్లా అధికారులు, ఎలక్షన్ సూపర్డెంటు సి.హెచ్. దుర్గాప్రసాదు, ఎలక్షన్ డిప్యూటీ తశీల్దారు యం.సన్యాసి రావు, డిప్యూటీ తశీల్దార్లు, సచివాలయం డిజిటల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ వి డి మహిళా డిగ్రీ కళాశాలలో ఇంగ్లీష్ అతిధి ఉపన్యాసం



నిడదవోలు మార్చి 18 (ప్రభాతవార్త) : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులోని ఎస్విడి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంగ్లీష్ అతిధి ఉపన్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్ టి. సంధ్యారాణి మాట్లాడుతూ ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడేందుకు ఏ విధంగా తర్ఫీస్ పొందాలి వాక్యం ఇన్ ఇంగ్లీష్ లో ఇంటర్వ్యూలకు హాజరైనప్పుడు ఏ విధంగా ఇంగ్లీషులో మాట్లాడాలి అనే దాని మీద సూక్ష్మంగా విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ రుద్ర పలువురు అధ్యాపకులు విద్యార్థినీలు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు వివిధ రకాల ఉపకరణాలు పంపిణీ



భీమవరం మార్చి 18 ప్రభాతవార్త : పశ్చిమగోదావరి జిల్లా భీమవరం స్థానిక సత్యసాయి కళ్యాణమండపం నందు షిరిడి సాయిబాబా భక్తుల సహకారంతో... ఏపీ పీహెచ్ జేఏసీ అధ్యక్షులు దిడ్ల సురేష్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు "చేయూత"నిచ్చే కార్యక్రమంలో భాగంగా సుమారు 30 వేల రూపాయల వివిధ రకాల ఉపకరణాలు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగినది.. ఈ సందర్భంగా దిడ్ల సురేష్ మాట్లాడుతూ.. భీమవరం స్థానిక షిరిడి సాయిబాబా భక్తులు దివ్యాంగులను వారి బాధలను దృష్టిలో ఉంచుకొని చేయూతనిచ్చే ఆలోచనతో ప్రతి సంవత్సరం వీరికి ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని, దీనిలో భాగంగా ఈరోజు సుమారు 30 వేల రూపాయల విలువగల వివిధ రకాల ఉపకరణాలు పంపిణీ చేయడం జరిగినది, అలాగే కొంతమంది నిరుపేదలకు నెలకి సరిపడా కిరణ సరుకులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. వీరికి ఆ షిరిడి సాయిబాబా ఆశీస్సులు మెండుగా ఉండాలని మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని దివ్యంగుల తరుపున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని అన్నారు, సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు దివ్యాంగులు నిరుపేదలు అనుభవించే వారి బాధలను శ్రమలను గుర్తించి వారికి తగిన రీతిలో సహాయపడి సమాజంలో మంచిని పెంపొందించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో కె.కృష్ణ ,దిడ్ల సురేష్ఎం.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళికి సహకరించండి -ఎండిఓ మంగా కుమారి



చాట్రాయి,మార్చి18, ప్రభాతవార్త : ఎన్నికల నియమావళికి రాజకీయ నాయకులు సహకరించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని మంగా కుమారి చెప్పారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయినందున ప్రతి ఒక్కరూ ఎన్నికల కోడ్ ను ధిక్కరించరాదని ఆమె స్పష్టం చేశారు. చాట్రాయి మండలంలో అన్ని పోలింగ్ బూత్ లలో పోలింగ్ పట్టిష్టంగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం అన్ని ఏర్పాట్లు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు ఆమె తెలిపారు. గ్రామాలలో ఉన్న ఫ్లెక్సీలను ఇప్పటికే తొలగించామని ఇకముందు ఎన్నికలు అయ్యే వరకు ఎవరు రాజకీయపరమైన ఫ్లెక్సీలను ఏర్పాటు చేయకూడదని ఆమె చెప్పారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. గ్రామాలలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయం పాటించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఈవో ఆర్ డి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సమరానికి సిద్ధం -సంక్షేమం, అభివృద్ధి చూపించే ఓటు అడుగుతున్నాం

### - 75 సచివాలయాల నిర్మాణాలతో నెంబర్ వన్. - నీతివంతంగా లబ్ధి చేకూర్చాం.

### - రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ప్రసాదరాజు.



నరసాపురం - ప్రభాతవార్త: నరసాపురం నియోజక వర్గంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో వున్న సమస్యలను పరిష్కరించామని నియోజక వర్గంలో సంక్షేమ కార్యక్రమాలతోపాటు ప్రభుత్వ పధకాలను అభివృద్ధిని సాధించటంలో ప్రణాళికాబద్దంగా ముందుకు వెళ్ళామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విఫ్ నరసాపురం నియోజక వర్గ వైఎస్ఆర్ పార్టీ అభ్యర్ధి ముదునూరి ప్రసాదరాజు అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజక వర్గంలో పెండింగ్ పనులను చేయడంలో ముందడుగు సాధించామన్నారు. 75 సచివాలయాలను 13.80 కోట్లు ఖర్చుచేసి నిర్మించామని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచామన్నారు. 70 వేల కుటుంబాలు నియోజకవర్గంలో వుండగా ప్రభుత్వం అమలుచేస్తున్న పధకాలను వారికి అందించడంలో సమర్ధవంతంగా పనిచేసి ఈ 5 ఏళ్ళలోను 1425 కోట్లు పైగా వారికి అందించడం జరిగిందన్నారు. మంచినీరు, రోడ్లు,కాలువ పనులు, డ్రెయినేజీలు తదితర పనులకు వందలాది కోట్లు ఖర్చుచేసినట్లు వివరించారు. స్వాతంత్ర్యం వచ్చాక ప్రభుత్వపరంగా నియోజక వర్గంలో ఒక్క జూనియర్ కళాశాలలు కూడా లేవని ఇప్పుడు 2 జూనియర్ కళాశాలలతో పాటు సరిపల్లిలో డిగ్రీ కళాశాలను కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. అక్వా యూనివర్సిటికి రూ. 350 కోట్లు మంజూరై తరగతులు జరుగుచున్నాయన్నారు. వశిష్ట వంతెనకు రూ.516 కోట్లు మంజూరయ్యాయని ఏప్రియల్ 11 న టెండర్లు తెరుస్తారన్నారు. బియ్యపుతిప్ప హార్బర్‌కు రూ. 400 కోట్లు మంజూరు కాగా పనులు ప్రారంభిస్తారన్నారు.133 కోట్లతో ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ పనులు చేస్తారన్నారు. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు రూ.1486 కోట్లు మంజూరయ్యాయన్నారు. 347 కొత్త బిల్డింగ్‌లకు 143 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. పేరుపాలెం బీచ్ రోడ్డు, ఏటిగట్టు ఆధునీకరణ, నరసాపురం మున్సిపాలిటిలో జరిగిన వివిధ పనులు వివరించారు. 385 రోడ్డు పనులకు 299 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. 31586 మందికి పెన్షన్‌లు ఇస్తున్నామన్నారు. అమ్మఒడి క్రింది 22 వేల మంది లబ్దిపొందారన్నారు. రైతు భరోసాలో 15804 మంది లబ్ధి పొందారన్నారు.14 వేల 833 మందికి ఇళ్ళ స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మిస్తున్నామన్నారు. 4,186 మందికి సొంత స్థలం వుండగా ఇళ్ళ నిర్మాణానికి ఆర్థిక చేయుత అందించడం జరిగిందన్నారు. ప్రతి రంగంలో పేద మధ్య తరగతి వారిని ఆదుకోవటం జరిగిందన్నారు. ఎన్నికల ప్రచారాన్ని గొంది నుండి ప్రారంభిస్తామన్నారు. జిల్లా కేంద్ర భీమవరంలో పెట్టటానికి ప్రభుత్వ పాలసీ డెసిషన్ తప్ప తాను పూర్తి స్థాయిలో కృషిచేయడం జరిగిందన్నారు. అయితే నియోజక వర్గంలో ఏ ఒక్క అభివృద్ధి పని ఆగలేదని అనుకున్న దానికన్న ఎక్కువ పనులు సాధించామని సంక్షేమాన్ని కూడా ఒక్క పైసా అవినీతి లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరు అందుకున్నారని స్పష్టం చేసారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ బర్రె శ్రీ వెంకట రమణ, పట్టణ అధ్యక్షులు భూసారపు జయప్రకాష్, కౌన్సలర్ వైకెఎస్, రాష్ట్ర నాయకులు కామన బాలసత్యనారాయణ (బుజ్జి),జెడ్‌పిటిసి బొక్కా రాధాకృష్ణ, నేతల జయరాజు, దొంగ మురళి, గోరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మాధవ్ పై క్రమశిక్షణ చర్య తప్పదు

### అధిష్టానం పరిశీలనలో ఉంది -రామరాజు సిబిరంలో సంచలన వ్యాఖ్యలు



ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు తెలుగుదేశం పార్టీని నడిరోడ్డుకు లాగారని ఆయన చేసిన ఉద్యమాలు ఆయన స్వలాభమ్ కోసం తప్ప పార్టీ పటిష్టతకు మునగడకు చేసింది కాదని నరసాపురం తెలుగుదేశం రామరాజు శిబిరం లోని నాయకులు ఎండ గట్టారు. పార్టీని కష్ట సమయంలో ఆదుకున్నది రామరాజు కొవ్వలి రామ్మోహన్ రావు నాయుడు తప్పమాధవనాయుడు ఏమీ చెయ్య లేదన్నారు . తనకు పార్టీ పగ్గాలు వద్దని చెప్పటం వల్లే చంద్రబాబు నర్సాపురంలో నాయకుడిని ఎంపికచేసారన్నారు. ఇప్పుడు పార్టీ అధికారంలోకి రాబోతోంది కాబట్టి మాధవ నాయుడు మళ్ల పగ్గాలు చేపట్టడానికి ఎత్తుగడ తప్ప మరొకటి కాదన్నారు. రామరాజు నాయుడు సిబిరం నుండి ఏ ఒక్కరూ ఆయన చెంతకు వెళ్ళమన్నారు. పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపును అందుకుని రామరా%జ%జు కృషి చేసారన్నారు. రెచ్చగొట్టే ధోరణి ఎవరికి మంచిది కాదు అన్నారు. 31వ ఒక వార్డు గెలిపిస్తే మిగతా 30 వార్డులకు బాధ్యత ఎవరు తీసుకుంటారు అని ప్రశ్నించారు. గురువింద గింజ మాదిరి రాజకీయాలు చేయకూడదన్నారు. జోగి పండు ఎస్ నరసింహారావు జక్కం శ్రీమన్నారాయణ గుబ్బల నాగరాజు భూపతి నరేష్ గుత్తుల రాధా కృష్ణ సెంకరపు వెంకటేశ్వర్లు మాట్లాడారు. అధికారి అనంత రామారావు కొల్లు పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

## నిష్పక్షపాతంగా ఎన్నికల నియమావళి అమలు

### - కంట్రోల్ రూమ్ ఏర్పాటు - తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో చెన్నయ్య

తాడేపల్లిగూడెం,మార్చి18 ప్రభాతవార్త : ఎన్నికల నియమావళిని పటిష్ఠంగా అమలు చేసేందుకు తాడేపల్లిగూడెం ఆర్డీవో కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ఆర్డిఓ, రిటర్నింగ్ ఆఫీసర్ కె.చెన్నయ్య తెలిపారు. సోమవారం ఆర్డిఓ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాలను అమలు చేసేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన సమస్యలను తెలియజేసేందుకు తాడేపల్లిగూడెం కంట్రోల్ రూమ్ నెంబర్ 08818 229699 కు ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. పట్టణంలో నియోజకవర్గంలో ఇప్పటికే రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు, బ్యానర్లు తొలగించామన్నారు. విగ్రహాలకు ముసుగులు కప్పేమన్నారు. .రాజకీయ పార్టీ నాయకుల పేర్లు ఉన్న శిలాఫలకాలను పేపర్ తో మూసివేసామన్నారు. నిష్పక్షపాతంగా వివక్ష లేకుండా ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధం చేశామన్నారు. 85 సంవత్సరాలు పైబడిన వృద్దులు, దివ్యాంగులు కోసం హెూమ్ ఓటింగు ను ఏర్పాటు చేశామని, సుమారు 200 నుంచి 220 మంది వృద్ధులను గుర్తించామన్నారు. ఎన్నికల విధుల్లో వాలంటీర్లు పాల్గొనే అవకాశం లేదన్నారు. నియోజవర్గ పరిధిలో 63 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామన్నారు. ఈ సమావేశంలో తాసిల్దార్ బి.మురళికృష్ణ,తదితరులు ఎలక్షన్ డిటి అనురాధ పాల్గొన్నారు.

# వరి పొట్ట దశలో ఉంది - సాగునీరు ఇవ్వండి





పెనుమంట్ర, మార్చి–18, ప్రభాతవార్త: పెనుగొండ మండలంలోని దేవ, తామరద గ్రామాల్లో పొట్టదశలో ఉన్న పంటపోలాలకు సాగునీరివ్వాలని కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెనుగొండ మండలం బ్యాంకు కెనాల్–01 కాలువ పరిధిలో దేవ, తామరాడ గ్రామాల్లో గత పదిరోజులుగా వరిపొలాలకు సాగునీరు అందకపోవడంతో నెర్రలు తీశాయని అన్నారు. పొట్ట, ఈనిక దశలో నీరు అందకపోతే పంట దిగుబడి తగ్గిపోయే పరిస్థితి వుందని కౌలురైతులు ఆందోళన వ్యక్తం చేశారన్నారు. కాలువ నిండా తూడూ, డెక్కా, గడ్డి తీవ్రంగా పెరిపోవటంతో సాగునీరు వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులుకు తెలిపారు. ఈసందర్భంగా ఆయన సమస్యను ఇరిగేషన్ డి.ఇ సత్యనారాయణ, ఏ.ఓ స్పందన దృష్టికి తీసుకెళ్లి మాట్లాడారు. అధికారులు మాట్లాడుతూ సమస్యను పరిశీలించి తక్షణమే సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని హామిఇచ్చారు. కౌలురైతులు చిలుకూరు శ్రీనివాస్, నెక్కంటి దొరయ్య,నెక్కంటి మోహన్, కేతారావు,చిలుకూరు చిన్న పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు...

ఉండి. మార్చి18. ప్రభాతవార్త .: మొదటిరోజు పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ఎటువంటి మాస్ కాపీయింగ్ తావు లేకుండా తొలిరోజు పరీక్ష ముగిసింది. మండల పరిధిలో ఐదు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఎండ గండి , ఎన్ ఆర్ పి అగ్రహారం, ఉప్పులూరు, ఉండి ఏ. బి. రెండు పరీక్ష సెంటర్లుగా ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం 658 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా 594 మంది పరీక్షలకు హాజరయ్యారు. 64 మంది పరీక్షలకు గైరాజరయ్యారు.

## వెలివర్రు వీర పేరంటాలమ్మ మొక్కు తీర్చుకున్న సతీష్ రాజు

ఉండి. మార్చి 18.ప్రభాతవార్త .: వె లి వరు గ్రామంలో ఏం చేసియున్న శ్రీ శ్రీ వీర పేరంటాలమ్మ భక్తులు కోరిన కోర్కెలు తీర్చే చల్లని తల్లిని ఆలయ మాజీ చైర్మన్ కల్లేపల్లి సతీష్ రాజు అన్నారు. ఆలయంలో సతీష్ రాజు సోమవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సతీష్ రాజు తన కోరిక తీరటం వల్ల అమ్మవారికి మొ క్కు చెల్లించుకున్నారు. వైసిపి ఉండి నియోజకవర్గం అసెంబ్లీ సీటు నరసింహారాజు కు ఖరారు చేస్తే మొక్కు చెల్లించుకుంటానని అమ్మవారి నీ ఆశించడం జరిగింది. సతీష్ రాజు అమ్మవారిని ఆశించినట్లుగా ఉండి అసెంబ్లీ సీట్లు నరసింహారాజుకు ఖరారు కావడంతో 150 కొబ్బరి టెంకాయలను అమ్మవారికి మొక్కుగా చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సతీష్ రాజు మాట్లాడుతూ అమ్మ ఆశీస్సులు నరసింహారాజు మీద ఉ ండాలని ఆకాంక్షించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఉండి నియోజకవర్గము నుండి నరసింహారాజు అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలవడమే కాకుండా కంచుకోటలో వైసీపీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గాదిరాజు వెంకట్రాజు, వైసీపీ సీనియర్ నాయకులు గుండా బత్తుల సుబ్బారావు , గలవిల్లి ధనుంజయ, అచ్చారావు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నేత చక్రపాణి వైసీపీ తీర్థం



పెనుమంట్ర, మార్చి–18, ప్రభాతవార్త: పోడూరు మండలం తూర్పు పాలెం క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు సమక్షంలో సోమవారం బిజెపి నేత ఏడిద కోదండ చక్రపాణి వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే శ్రీ రంగనాథరాజు ఆయనకు వైసీపీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆచంట నుంచి గతంలో 2019 ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా చక్రపాణి పోటీ చేశారు. ఓటమి పాలైన తర్వాత కూడా ఏడిద కోదండ చక్రపాణి ఆ పార్టీలోనే కొనసాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను పార్టీలో ఆహ్వానించిన ఎమ్మెల్యే రంగనాథ రాజుకు ధన్యవాదాలు తెలిపారు. వైసిపి పటిష్టత కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని గెలిపించడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉండి పురవీధుల్లో కేంద్ర బలగాలు కవ్వాత్తు...



ఉండి. మార్చి 18.ప్రభాత వార్త. : రానున్న శాసనసభ పార్లమెంట్ ఎన్నికల దృష్టిలో పెట్టుకొని శాంతి భద్రత దృష్ట్యా కేంద్ర బలగాలు ఉండి పురవీధుల్లో పెద వంతెన సెంటర్లు లో( కొవ్వాత్తు) ప్లాగ్ సోమవారం నిర్వహించారు. స్థానిక ఎస్సై ఎం .లక్ష్మణ్ ఈ ఫ్లాగ్ కు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మణ్ మాట్లాడుతూ శాంతి భద్రతలకు విగాతం కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అసంఘిక కార్యకలాపాలు నిర్వహించిన ప్రోత్సహించిన సహించేది లేదన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరిగేందుకు ఉండి పురవీధుల్లో కేంద్ర బలగాలతో రిహార్సల్ చేస్తున్నామని తెలిపారు. ప్రజలందరూ తమ ఓటును నిర్భయంగా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ఓటర్లు అంత తమకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## పగడ్బందీగా పదో తరగతి పరీక్షలు - 38 మంది విద్యార్థులు గైర్హాజరు



చాట్రాయి, మార్చి18, ప్రభాతవార్త : పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుండి ప్రారంభం కావడంతో అధికారులు ఏర్పాట్లు పూర్తిస్థాయిలో చేశారు. చాట్రాయి మండలంలో రెండు పదో తరగతి పరీక్ష కేంద్రాలకు అనుమతి ఉండగా ఒకటి జిల్లా పరిషత్ హై స్కూల్ కాగా మరొకటి ఆర్.సి.యం స్కూలులో పరీక్షలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లా పరిషత్ హై స్కూల్ లో మొత్తం 223 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 205 మంది విద్యార్థులు హాజరైనట్లు అదేవిధంగా ఆర్ సి ఎం స్కూల్లో 173 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 153 మంది విద్యార్థులు హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారి వి బ్రహ్మాచారి చెప్పారు. దీనితో రెండు రెండు సెంటర్లలో మొత్తం 38 మంది విద్యార్థులు హాజరు కాలేదని ఆయన వివరించారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆయన వివరించారు. ఎటువంటి మాస్ కాపీయింగ్ జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని 100 మీటర్ల లోపు ఎవరు సంచరించకుండా చాట్రాయి తహశీల్దార్ 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారని ఆయన తెలిపారు. విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలని మంచి మార్కులు పొందాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## ఆర్టీసీ ప్రయాణికులకు బహుమతులు .



అత్తిలి – మార్చి 18( ప్రభాత వార్త ): తణుకు బస్ స్టేషన్ ప్రాంగణం లో మార్చి 1 నుండి 15వ వరకు తణుకు –నర్సాపురం, తణుకు – రాజమండ్రి ( ఉండ్రాజవరం ), తణుకు – భీమవరం ( ఈదూరు ) రూట్ల లో ప్రయాణించిన ప్రయాణికుల టికెట్స్ కు డ్రా నిర్వహించి డిపో మేనేజర్ సప్పా గిరిదర్ కుమార్ విజేతలను ప్రకటించారు. మార్చి 1వ తేది డ్రా విజేతలకు షాలేం పెన్ కార్నర్ వారు స్పాన్సర్ చేసిన బహుమతులని డిపో మేనేజర్ సప్పా గిరిధర్ కుమార్, షాలేం పెన్ కార్నర్ యజమాని అమర్నాథ్ అందచేశారు. ఈ కార్యక్రమం లో సూపరింటెండెంట్ వెన్నా రమణమూర్తి, టి. ఐ2 బి వి కే రావు, గారేజ్ ఇంచార్జి శ్రీనివాస్,జనరల్ ఏ డి సి రామకృష్ణ, ఏ డి సి రమణ, డి యమ్ ఈ షేక్ లాల్ ప్రయాణికులు పాల్గొన్నారు.

## అమర్ ఆర్ట్ అకాడమీ విద్యార్థులకు బహుమతులు.



అత్తిలి – మార్చి 18( ప్రభాత వార్త ):విజయవాడ డ్రీం చిల్డ్రన్ ఆర్ట్ అకాడమీ వారు నిర్వహించిన జాతీయ చిత్ర లేఖనం పోటీలలో అత్తిలి అమర్ ఆర్ట్ అకాడమీ విద్యార్థులు బంగారు , వెండి పతకాలతో పాటు ఉత్తమ ఆర్ట్ స్కూల్ అవార్డులు కూడా పొందినట్లు అకాడమీ నిర్వాహకుడు అమర్ మిత్రా తెలిపారు. అత్తిలి ఎస్ ఐ. వి. రాంబాబు ద్వారా విద్యార్థులకు పతకాలు అందచేశారు. విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించటానికి ఇటువంటి పోటీలు ఉ పయోగపడతాయని ఎస్. ఐ. రాంబాబు తెలిపారు. 15 బంగారు , 5 వెండి పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. అమర్ , విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 553వ రోజుకు చేరుకున్న అన్న కాంటీన్



అత్తిలి – మార్చి18( ప్రభాత వార్త ):తణుకు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ,మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో అత్తిలి మండల టిడిపి కార్యాలయం వద్ద కొనసాగుతున్న అన్నా క్యాంటీన్ 553వ రోజుకు చేరుకుంది . అత్తిలి మండలం అత్తిలి కి చెందిన కొత్తపల్లి రాజేంద్రప్రసాద్ జ్ఞాపకార్థం కుమారుడు శేషగిరి కుటుంబ సభ్యుల సహకారంతో పేదలకు అన్న దానం చేశారు.మండల టీడీపీ అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణ , అల్లి సత్యనారాయణ , పోలిశెట్టి చంటి , రంగారావు , బోడపాటి సూర్యచంద్రరావు , దాసరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ పరీక్షలు ప్రారంభం .



అత్తిలి – మార్చి 18( ప్రభాత వార్త ):తణుకులో 10వ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో మొదలయ్యాయి .పరీక్షా కేంద్రం వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. తణుకు డివిజన్లో 42 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 8.45నుండి 9.30వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. పరీక్షా కేంద్రాలవద్ద పోలీస్ బందోబస్తీ తో పాటు 144 వ సెక్షన్ అమలు చేస్తున్నారు.తణుకు డివిజన్ లో 7475 మందికి 6 871 మంది పరీక్షకు హాజరయ్యారు. 614 మంది ఆబ్సెంట్ అయ్యారు. అత్తిలి మండలంలో 597 మందికి 564 మంది , ఇరగవరం మండలం లో466 మందికి 425 మంది , తణుకు మండలం లో 2612 మందికి 2516 మంది పరీక్షకు హాజరయ్యారు.

## టెన్త్ పరీక్షలు ప్రారంభం .

అత్తిలి – మార్చి 18( ప్రభాత వార్త ):తణుకులో 10వ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో మొదలయ్యాయి .పరీక్షా కేంద్రం వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. తణుకు డివిజన్లో 42 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 8.45నుండి 9.30వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. పరీక్షా కేంద్రాలవద్ద పోలీస్ బందోబస్తీ తో పాటు 144 వ సెక్షన్ అమలు చేస్తున్నారు.తణుకు డివిజన్ లో 7475 మందికి 6 871 మంది పరీక్షకు హాజరయ్యారు. 614 మంది ఆబ్సెంట్ అయ్యారు. అత్తిలి మండలంలో 597 మందికి 564 మంది , ఇరగవరం మండలం లో466 మందికి 425 మంది , తణుకు మండలం లో 2612 మందికి 2516 మంది పరీక్షకు హాజరయ్యారు.

## గుమ్మంపాడులో లక్ష్మి నరసింహస్వామి కళ్యాణం



అత్తిలి – మార్చి 18( ప్రభాత వార్త ): అత్తిలి మండలం గుమ్మంపాడు శ్రీహరి ప్రహ్లాదపురం లో గల సుబ్రహ్మణ్యేశ్వర గో మహాలక్ష్మి సమేత నారికేళ వరాహ లక్ష్మి నరసింహ స్వామి వారి కళ్యాణం ఈ నెల 21 న జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ పూలవర్తి గిరిజ , ప్రధాన నిర్వాహకుడు రవీంద్ర ఫణి గోపాల్ తెలిపారు. ఆలయ ధర్మ కర్త స్వర్గీయ పూలవర్తి వెంకట సత్యనారాయణ ఆశీస్సులతో 26 వ వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 21 రాత్రి కళ్యాణం , 22 న భజన కార్యక్రమం, 23 న చక్ర స్నానం , ప్రహరీ సేవ , తెప్పోత్సవం, 24 న భజన కార్యక్రమం , 25 న సదస్యం , పుష్ప యాగోత్సవం , ద్వారబంధనం కార్యక్రమాలు జరుగుతయని అర్చకులు శ్రీహరి గోపాల్ , పూర్ణిమ తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమాలలో పాల్గొనాలని వారు కోరారు.

## ఐటీడీఏలో గిరిజన దర్బార్

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : కామవరపుకోట మండలం కోట రామచంద్రాపురం ఐటీడీఏ ప్రాజెక్టు కార్యాలయంలో ప్రతీ బుధవారం నిర్వహించే గిరిజన దర్బార్ కార్యక్రమం ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసే వరకు రద్దు చేసినట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూర్యతేజ ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్లెక్సీ ల తొలగిస్తున్నాం



ఆచంట (పోడూరు), మార్చి–18, ప్రభాతవార్త:ఆచంట నియోజకవర్గంలో ఎన్నికల నిబంధనల్లో భాగంగా ఫ్లెక్స్ లు, తొలగింపు, విగ్రహాలకి సున్నితమైన క్లాత్ తో చుట్టి, సిమెంట్ బెంచీలు దాతలు ఇచ్చిన పార్టీ పరంగా ఉన్నట్టయితే వైట్ వాష్ తో గాని లేదన్న సంబంధించిన క్లాత్ తో గానీ అది కప్పి వేసే చర్యలు తీసుకుంటున్నట్లు ఆచంట ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.స్వామి నాయుడు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులకు, గ్రామ విఆర్వోలకి సూచనలు జారీ చేయడం జరిగింది అన్నారు. పోడూరు, కవిటం, నెగ్గిపూడి, నడిపూడి గ్రామాల్లో ఎంసీసీ పట్ల అలసత్వం వహించిన కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్టు తెలిపారు.



నర్సాపురంలో సీఆర్పీఎఫ్ కవాతు



## పోలింగ్ కేంద్రాల వద్ద ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలి



గణపవరం ప్రభాతవార్త మార్చి 18: గణపవరం మండలం పిప్పర పి. హెచ్. సి పరిధిలోని సి. హెచ్. అగ్రహారం గ్రామములో సోమవారం జరుగుతున్న డాక్టర్ ఫ్యామిలీ కార్యక్రమంను పశ్చిమగోదావరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి. మహేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలక్షన్ కమిషన్ కోడ్ నియమ నిబంధనలు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలు అమలు సిబ్బంది పాటించారా లేదా అని పరిశీలించారు.ఎన్నికలు పూర్తి యైనంత వరకు అధికారులు ఆదేశాలు పంటించాలని తెలియ జేశారు.ఆరోగ్య శిబిరంలో కూడా ఎన్నికల నియమాలు పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యస్ సంతోష కుమార్ రెడ్డి, సిసి మహీధర్, ఆరోగ్య సహాయకుడు నామాల రాజు, ఎం ఎల్ హెచ్ పి మాధురి, ఏ ఎన్ ఎం ఎసమ్మ, డి ఈ ఓ వసంత, ఆశ కార్యకర్తలు భవాని, దుర్గ ,తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 21వ తేదీ లోపు సాగునీరు అందిస్తాం




యలమంచిలి (పోడూరు), మార్చి–18, ప్రభాతవార్త: యలమంచిలి మండలం కాజా శివారు భూములకు సాగునీరు రాక ఇబ్బంది పడుతున్నామని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సదరు విషయంపై నర్సాపురం రెవిన్యూ డివిజనల్ అధికారి డాక్టర్ అచ్యుత్ అంబరీష్ ఇరిగేషన్, రెవిన్యూ శాఖ అధికారులతో కలిసి సోమవారం కాజా గ్రామంలో శివారు ప్రాంత పంట పొలాలను పరిశీలించి, ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులు మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీ లోపు నీరు పూర్తిగా అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో అచ్యుత అంబారిష్ రైతులతో మాట్లాడుతూ ప్రతి శివారు పంట భూమికి నీరు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో రైతులు ఎవరు అదైర్య పడవద్దు అన్నారు. ఇబ్బందులు ఏమైనా ఉన్నట్లయితే అధికారుల దృష్టికి తీసుకొస్తే పరిష్కార చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం ఇరిగేషన్ డి ఈ సిహెచ్ సత్యనారాయణ, యలమంచిలి తాసిల్దార్ సిహెచ్ విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి శ్రీశ్రీశ్రీ దండు మారెమ్మ అమ్మవారి వార్షిక మహోత్సవాలు



గణపవరం ప్రభాతవార్త మార్చి 18: గణపవరం గ్రామంలో గణపవరం గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ దండు మారెమ్మ అమ్మవారి వార్షిక మహోత్సవాలు మంగళవారం సాయంత్రం గవళ్ళ గుడుపు సేవతో ప్రారంభమవుతాయి ఈ గవళ్ళ గుడుపు సేవ లో శ్రీశ్రీశ్రీ రాజేశ్వరి కాళీక నృత్య ప్రదర్శన, శ్రీ లక్ష్మీ దుర్గ డీకే తీన్మార్ శ్రీ సాయిబాబా మ్యూజికల్ ఫుల్ బ్యాండ్ పార్టీ శ్రీ కనకమహాలక్ష్మి ఈవెంట్స్ జై భజరంగ్ డీజే మిక్సింగ్ శ్రీ ధానేశ్వరి చందా మేళం కేరళ డ్రమ్స్ శ్రీ డి ఎం ఎస్ నాసిక్ డోలు వంటి కార్యక్రమాలతో జరుగును 20 న రాత్రి 8 గంటలకు కూచిపూడి మరియు జానపద నృత్య ప్రదర్శన 21న నాని ఆర్కెస్ట్రా ఈవెంట్స్ 22న బాలనాగమ్మ వెరైటీ బుర్రకథ 23న సత్య హరిచంద్ర నాటకం 24న స్వాతి ఆర్కెస్ట్రా మ్యూజికల్ నైట్ 25న సినీ మ్యూజికల్ నైట్ 27న అఖండ అన్న సమారాధన జరుగుతుందని ఉత్సవ కమిటీ తెలియజేసింది

## ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు.ఎంఈఓ శేషు



గణపవరం ప్రభాతవార్త మార్చి 18: గణపవరం మండలంలో సోమవారం జరిగిన 10వ తరగతి తెలుగు పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు గణపవరం మండల విద్యాశాఖ అధికారి పుచ్చల శేషు అన్నారు. సోమవారం పరీక్ష వ్రాసిన విద్యార్థుల వివరాలను వెల్లడించారు. గణపవరం మండలంలో మొత్తం 852 మంది విద్యార్థిని విద్యార్థులు ఉండగా ఈరోజు 785 మంది పరీక్షలు వ్రాశారని 67 మంది గైరాజనం అవ్వడం జరిగిందన్నారు. గణపవరం బాయ్స్ హై స్కూల్లో 188 మంది కి 183 మంది పరీక్షలు వ్రాశారని ముగ్గురు గైర్హాజరు, గణపవరం బాలికల హైస్కూల్లో 205 మంది విద్యార్థులు గాను 170 మంది పరీక్ష వ్రాశారని 35 మంది గైరాజాలైనట్లు తెలిపారు. పిప్పర జడ్పీ హైస్కూల్లో 179 మందికి 170 మంది పరీక్షలు వ్రాశారని 9 మంది గైర్హాజరు. అర్ధవరం హై స్కూల్లో 114 మంది కి 110 మంది వ్రాశారని నలుగురు గైర్హాజర్, కాశిపాడు హైస్కూల్లో 24 మందికి 19 మంది వ్రాయిగా ఐదుగురు గైర్హాజరు, పిప్పర ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 142 మందికి 133 మంది పరీక్షలు వ్రాయిగా తొమ్మిది మంది తెలిపారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

### జిల్లా ఖజానా గణాంక అధికారి గణేష్ కు సత్కారం



భీమవరం మార్చి 18 ప్రభాతవార్త : ఫ్యామిలీ పెన్షనర్స్ పుట్టిన తేదీ నమోదు చేయడంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని జిల్లా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సభ్యులు కోరారు. భీమవరం సబ్ ట్రెజరీ ఇన్ స్పెక్షన్ లో భాగంగా భీమవరం వచ్చిన జిల్లా ఖజానా గణాంక అధికారి ఏ గణేష్ ను భీమవరం యూనిట్ కార్యదర్శి పి సీతారామరాజు, జిల్లా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గాతల జేమ్స్, కార్యదర్శి సాగిరాజు సత్యనారయణ రాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎవి భాస్కరరావు, కార్యవర్గ సభ్యులు ఎస్ కే చాన్ భాషా, సీనియర్ పెన్షనర్స్ బి సత్యనారయణ రాజు, చెరుకువాడ రంగసాయి, జీఎస్ రాజు వారిని కలిసి పలు సమస్యలపై వినతులు అందించి సత్కరించారు. కొత్తగా మంజూరైన పిపివోలో పాత జిల్లా కేంద్రమైన ఏలూరు డిటివో కార్యాలయం నుంచి భీమవరం ట్రెజరీకు రావాల్సి ఉందని, ప్రెసిడెన్షియల్ ఆర్డర్స్ వచ్చే వరకు ఇదే విధంగా జరుగుతుందని తెలిపారు. టెక్నికల్ ఇబ్బందులు ఉన్నవి తప్ప వారికి వచ్చిన అందరి పిపివో లను ఆయా సబ్ ట్రెజరీ లకు వెంటనే పంపుతున్నామని అన్నారు.

## శ్రీ జగదాంబను దర్శించుకున్న మొడియం సూర్యచంద్రరావు



జీలుగుమిల్లి, మార్చి–18, ప్రభాతవార్త: మండల కేంద్రం జీలుగుమిల్లిలో కొలువైయున్న శ్రీ జగదాంబ అమ్మవారిని టిడిపి, జనసేన పార్టీలనుండి టికెట్ ఆశిస్తున్న మొడియం సూర్యచంద్రరావు సోమవారం దర్శించుకున్నారు. ఆయనకి ఆలయ కమిటీ వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉమ్మడి అభ్యర్థిగా పోటీలో ఉన్నట్లు ఆయన తెలిపారు. పోలవరం టిక్కెట్టు తనకు కేటాయిస్తే జనసేన, బిజెపి టిడిపి తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కక్కిరాల రాము, మాజీ ఎంపీటీసీ చిర్రి వెంకటేశ్వరరావు, నాయకులు కక్కిరాల చక్రి, తదితరులు పాల్గొన్నారు.

## పత్తేపురంలో గడపగడపకి జనసేన

నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం పత్తేపురం గ్రామంలో గడప గడపకు కార్యక్రమంలో భాగంగా చిన్న నింద్రకొలను ( పత్తేపురం ) గ్రామంలో జనసేన తెలుగుదేశం బిజెపి తో కలసి ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి పచ్చమట్ల ధర్మరాజు పత్తేపురం పాడిదిబ్బ నుండి గడపగడపకు ప్రచారం మొదలుపెట్టి మార్గమధ్యలో ఆర్ అండ్ బి రహదారి సెంటర్రు ఉన్నలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి గడపగడపకు ప్రచారం ప్రారంభించారు మధ్యాహ్నం12.30 వరకు కొనసాగించారు అనంతరం ఫతేపురం గ్రామంలో భోజన ఏర్పాట్లు పూర్తయిన అనంతరం ప్రారంభించిన పత్తేపురం గ్రామం లో మహిళలు ఇంటింటికి హారతులు పూలతో స్వాగతం పలికారు ఇదే గ్రామంలో పంచాయతీ ఎలక్షన్ లో ఒక వార్డు నెంబరుకు లక్ష లక్షలు ఖర్చుపెట్టి దాఖలాలు ఉన్నాయి

## మూడు రంగులను తొలగిస్తున్న గ్రామ కార్యదర్శి




నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం. సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు గ్రామాల్లో ఉ న్న మూడు రంగులు ఫ్లెక్సీలను. పోస్టింగులను తొలగించే కార్యక్రమంలో భాగంగా నిడమర్రు మండల ఎంపీడీవో జి శివరామ కృష్ణయ్య నిడమర్రు మండలంలో కార్యదర్శిలుకు విఆర్వోలుకు మూడు రంగులను ఫ్లెక్సీలను ఓటింగ్లను తొలగించాలని ఆదేశించారు దీనిలో భాగంగా నిడమర్రు ఇందిరమ్మ కాలనీ దగ్గర ఉన్న పందికోడు వంతెన ఇరువైపులా గోడలకు వైయస్సార్ పార్టీ మూడు రంగులను తొలగించిన కార్యదర్శి పి నరసింహస్వామి. వీఆర్వో మనోజ్ వీఆర్ఏలు

## మన ఊరికి –మన వాసన్న

నిడమర్రు ప్రభాతవార్త : ఉంగుటూరు, మండలం వెల్లమెల్లి గ్రామంలో జగనన్న ప్రభుత్వంలో జరిగిన సంక్షేమ అభివృద్ధి ని తెలియజేస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటేయమని తెలియజేస్తున్న ఉంగుటూరు శాసనసభ్యులు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థి పుప్పాల వాసు బాబు గడపగడపకు వెళ్లి ప్రచారం చేశారు ఆయనతో వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షులు వైఎస్ఆర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# శ్రీ ఉమా మూలేశ్వర స్వామికి లక్ష బిల్వార్చన



వీరవాసరం,,ప్రభాతవార్త,,మార్చి 18: మండలంలోని రాయకుదురు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా మూలేశ్వర స్వామి వారి దేవస్థానము నందు సోమవారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా నుదురుపాటి కోదండ రామమూర్తి - సీతామహాలక్ష్మి వేద పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో లక్ష బిల్వార్చన నిర్వహించారు ఈ సందర్భంగా 15 మంది వేద పండితుల ఆధ్వర్యంలో వినాయకునికి గరిక పూజ, మ్మలేశ్వర స్వామి వారికి ఏకాదశ మహన్యాస పూర్వక రుద్రాభిషేకము, వివిధ రకముల పండ్ల రసములు, రసద్రవ్యములతో ఘనంగా అభిషేకములు నిర్వహించారు. అనంతరం స్వామివారికి లక్ష బిల్వార్చన., పార్వతీదేవి అమ్మవారికి లక్ష కుంకుమార్చన ఘనంగా జరిగినవి. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కాయల నాని బాబు, ఈవో కొండవీటి రామచంద్ర రావు, నుదురుపాటి బాలగంగాధర శాస్త్రి, నుదురుపాటి భానుమూర్తి, నియోగి సూర్య శేఖర్, సతీష్ కుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని, అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# కాళ్లలో వైభవంగా గంగా పార్వతి సమేత సోమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు

కాళ్ల మార్చి 18(ప్రభాతవార్త) : మండల కేంద్రమైన కాళ్ళ గంగాపార్వతి సమేతసోమేశ్వరస్వామి వారి దేవాలయంలో స్వామివారి కళ్యాణ మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ గనిశెట్టి షణ్ముఖేశ్వరరావు-వెంకటలక్ష్మి, కురెళ్ళ లక్ష్మీ వెంకట పవన్ కుమార్- నీరజ దంపతులచే శైవాగమ శాస్త్ర ప్రకారం కళ్యాణ్ మహోత్సవాలు జరిపారు. పుల్లేటికుర్తి శేషు మణిదీప్ శర్మ మరి కొంతమంది రుత్వికులచే త్రయాహ్నిక దీక్ష ప్రకారం విఘ్నేశ్వర పూజ , గవ్యాంతపూజ, అంకురారోపణ, ధ్వజారోహణ, అగ్ని ప్రతిష్టాపన, స్వామివారి కళ్యాణ మహోత్సవాలు నిర్వహించారు. శివ శివ హర హర అంటూ దేవాలయంలో శివనామస్మరణతో మార్మోగింది. భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు.



కార్యక్రమంలో కార్య నిర్వహణాధికారి కూచంపూడి శ్రీనివాసరాజు భక్తులకు కావలసిన వసతులు సమకూర్చారు. కళ్యాణ అనంతరం వివిధ రకాల హారతులు స్వామివారికి అమ్మవారికి ఇచ్చారు. కార్యక్రమంలో ధర్మకర్తలు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# శేరేపాలెంలో జనంలోకి జనసేన బొమ్మిడి

మొగల్తూరు మార్చి18 ప్రభాతవార్త : మొగల్తూరు మండలం శేరేపాలెం గ్రామంలో జనంలోకి జనసేన కార్యక్రమాన్ని నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బొమ్మిడి నాయకర్ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలతో కలసి ఇంటింటికి జనసేన కార్యక్రమాన్ని సొమవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో జక్కం బాబ్జి, వలవల నాని, ఆకన చంద్రశేఖర్, బందెల రవీంద్ర, గుబ్బల మార్రాజు, నిప్పులేటి తారక రామారావు,కొత్తపల్లి రాంబాబు, అందే దొరబాబు, లక్కు బాబీ తిరుమాని ఏడుకొండలు, తోట నాని, దేసినీడి గంగాధర్, గ్రంధి నాని, గన్నాబత్తుల ప్రసాద్, ఒడుగు ఏసుబాబు, గజ్జరపు మురళి, పోలిశెట్టి నళిని, బెల్లంకొండ నాయుడు, ఇంటి మురళి, కూనపరెడ్డి రామక్రిష్ణ, కత్తుల చిట్టిబాబు, కత్తుల శ్రీను, కొండేటి తాతాజి దూసనపూడి అంజి కత్తుల బాబీ, కత్తుల వాసు, చెన్ను బాలాజీ, రంగిశెట్టి ముత్యాలు మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు

# లాంచనంగా ప్రారంభమైన గుడాల ఎన్నికల ప్రచారం

పాలకొల్లు, మార్చి-18, ప్రభాతవార్త: యలమంచిలి మండలం కంచుస్తంభ పాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని పాలకొల్లు వైకాపా అభ్యర్థి లాంఛనంగా సోమవారం ప్రారంభించారు. గ్రామంలో ప్రజలు ఆయన స్వాగతిస్తూ గడప గడపక హారతులు పట్టారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా వెంటనే మీ గోపన్న ఉన్నాడని, ఫోన్ చేస్తే చాలు క్షణాల్లో మీకు అందుబాటులో ఉంటానని భరోసా కల్పించారు. ప్రతి గడపలోనూ జగనన్న ప్రభుత్వం చాలా అద్భుతంగా ఉందని ప్రతి ఇంట్లోను పార్టీలకు అతీతంగా జగనన్న అందిస్తున్న నవరత్నాలు, వాలంటరీ, సచివాలయం వ్యవస్థ స్థాపించి ఈ ప్రభుత్వం చాలా అద్భుతంగా పని చేస్తుందని వచ్చే ఎన్నికలలో మేమందరం గోపన్న వెంటే ఉన్నామని ప్రజలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో గోపన్నను గెలిపించుకుంటామని ప్రజలు నినాదాలు చేశారు. కార్యక్రమంలో నర్సాపురం పార్లమెంటరీ అభ్యర్థి గూడూరి ఉమ బాల, సీనియర్ నాయకులు గుణ్ణం నాగబాబు, రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లె%శీ% ఆనంద్ ప్రకాష్, మాజీ డీసీఎంస్ చైర్మన్ యడ్ల తాతాజీ, యలమంచిలి మండలం కన్వీనర్ పొత్తూరి బుచ్చి రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుకూరి కుమార దత్తాత్రేయ వర్మ, ఎంపీపీ రావూరి వెంకటరమణ, బుజ్జి, ఏఎంసి మాజీ చైర్మన్ సాల నరసయ్య పాల్గొన్నారు.

# గుమ్మంపాడులో టీడీపీ అభ్యర్థి ఉమ్మడి ఎన్నికల శిబిరం ప్రారంభం

.అత్తిలి - మార్చి 18( ప్రభాత వార్త ):తణుకు నియోజకవర్గ తెలుగుదేశం,జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ ఆదేశాల మేరకు గుమ్మంపాడు గ్రామంలో నియోజకవర్గంలోనే ప్రధమంగా ఎన్నికల శిబిరాన్ని అత్తిలి మండల టిడిపి అధ్యక్షులు ఆనాల ఆదినారాయణ రావు ప్రారంభించారు. రాజధాని లేని రాష్ట్రంగా,పోలవరాన్ని పూర్తి చెయ్యకుండా,యువత కు ఉపాధి అవకాశాలు చూపకుండా రాష్ట్రాన్ని అన్నివిధాల భ్రష్టు పట్టించిన వై ఎస్ ఆర్ సిపి ని తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధం గా ఉన్నారని టిడిపి,జనసేన,బిజెపి కూటమి రాష్ట్రంలో అధికారంలోకి రావడం తథ్యమని ఆయన అన్నారు.

## వైసిపి పార్టీకి రాజీనామా చేసి టిడిపి జనసేన బిజెపి పార్టీలో చేరిన చింతలపూడి ముస్లిం యువ నాయకులు షేక్ అబ్దుల్ గఫూర్ వినోద్ తమ అనుచరులు.

చింతలపూడి ప్రభాతవార్త మార్చి 18.... 2014లో కూడా టిడిపి పార్టీతో పాటు టిడిపి జనసేన బిజెపి కలసి పోటీ చేసి విజయం సాధించడం జరిగిందని ముస్లిం యువనాయకులు షేక్ గఫూర్ అన్నారు చింతలపూడి మండలం పట్టాయిగూడెం టిడిపి సీనియర్ నాయకులు సూరపినేని గోపి ఇంటి వద్ద చింతలపూడి టిడిపి పార్టీ అభ్యర్థి సొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో చింతలపూడి ముస్లిం యువ నాయకులు షేక్. అబ్దుల్ గఫూర్,జర బాల వినోద్. వైసిపి పార్టీకి రాజీనామా చేసి అతని అనుచరులతో పాటు సుమారు 500 మంది జాయినింగ్ అయ్యారు ఈ సందర్భంగా షేక్ అబ్దుల్ గఫూర్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ టిడిపి పార్టీతో కలిసి పోటీ చేసిన జనసేన బిజెపి పార్టీలు ముస్లిం మైనారిటీస్ నాయకులను ఎప్పుడూ నష్టపరచలేదు బిజెపి కేంద్ర ప్రభుత్వంఅందించిన పలు సంక్షేమ కార్యక్రమాలు మైనార్టీస్ సోదరులకు అందించడం జరిగింది అప్పుడు తెలుగుదేశం రాష్ట్ర ప్రభుత్వంలో ముస్లింలను అప్పుడు ఎప్పుడు అన్యాయం చేయలేదని 20 24 లో ఎందుకు అన్యాయం చేస్తారని మనం ముస్లిం సోదరుల అపోహలు మాత్రమే తప్ప తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలు ముస్లిం సోదరులకు అందుబాటులో ఉంటారని తెలిపారు బిజెపి ప్రభుత్వం అమిత్ షా ఆధ్వర్యంలో



హిందూ సోదరులతో పాటు ముస్లిం సోదరులకు కూడా సమాన హక్కును కల్పించారని ఒక ప్రకటనలో తెలిపారు ఒక చట్టం న్ని కూడా తీసుకు వస్తారని తెలిపారు వైసీపీని వీడి టిడిపిలో చేరడానికి ఒక ముఖ్య కారణం ఉందని ఆ విషయం ఏమిటంటే ప్రజాస్వామ్యంలో భావితరాలు పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే టిడిపి ప్రభుత్వం రావాలని ఆయన అన్నారు టిడిపి ప్రభుత్వాన్ని దెబ్బతీసే విధంగా పలువురు ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు సుమారు 500 మందితో టిడిపి పార్టీలో జాయిన్ అయి టిడిపి కండువాలు కప్పించుకున్నామని అన్నారు వైసీపీ పార్టీలో పేద ప్రజలకు జరిగింది అంత శూన్యమని అభివృద్ధి లేదని ఆయన అన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా కళ్ళజోళ్ళ పంపిణీ

నిడదవోలు మార్చి 18 (ప్రభాతవార్త) : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉజ్జిన జవహర్లాల్ నెహ్రూ ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో అధ్యక్షులు కీర్తి ఆంజనేయులు 52 మంది కి ఉచితంగా కళ్ళజోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అనేక నేత్ర వైద్య శిబిరాలు నిర్వహించి దృష్టి దోషం ఉన్న వారిని గుర్తించి వారికి ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు అలాగే పలువురికి అవసరమైన ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ పోలదాసు శ్రీనివాసరావు, గుంటుపల్లి




శివకుమార్ ,చిక్కాల రాజా, గోన్నబత్తుల రామారావు, కాళ్ల రాంబాబు, పొన్న సుబ్రహ్మణ్యం, గోపిరెడ్డి శ్రీనివాస్, ఆకుల రామచంద్రరావు, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లాలో 23,171 రాజకీయ ప్రకటనలు తొలగించాం : జడ్పీ సీఈవో

ప్రభాతవార్త-ఏలూరు : జిల్లాలో సార్వత్రిక ఎన్నికల కోడ్ వచ్చిన సందర్భంగా రాజకీయ ప్రకటనలకు సంబంధించి 23 వేల 171 పోస్టర్లు, బ్యానెర్లు, ఫోటోలు, తదితరాలు తొలగించడం జరిగిందని జిల్లా పరిషత్ సిఈఓ మరియు జిల్లా ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు నోడల్ అధికారి కెఎస్. ఎస్.సుబ్బారావు తెలిపారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ప్రభుత్వ పథకాలకు సంబంధించి పబ్లిక్ ఆస్తుల వద్ద ఉన్న సంబందించిన ఫొటోలతో కూడిన 883 వాల్ రైటింగ్లు, 5717 పోస్టర్లు, 5634 బ్యానెర్లు, 2140 హోర్డింగ్లు, జెండాలు వంటివి మొత్తం 14 వేల 374 తొలగించడం జరిగిందని, ఎన్నికల కోడ్ నిబంధన ప్రకారం దేశ, రాష్ట్ర నాయకులకు చెందిన 2697 విగ్రహాలకు ముసుగులు వేయడం జరిగిందన్నారు. అదే విధంగా ప్రైవేట్ ప్రదేశాలలో ఉన్న 558 వాల్ రైటింగ్లు, 3778 పోస్టర్లు, 2981 బ్యానెర్లు, 1480 హోర్డింగ్లు, జెండాలు వంటివి మొత్తం 8 వేల 797 తొలగించడం జరిగిందని, దేశ, రాష్ట్ర నాయకుల చెందిన 4052 విగ్రహాలకు ముసుగులు వేయడం జరిగిందన్నారు.

## నిడదవోలులో కళ్యాణ వెంకటేశ్వర స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవం

# 20 నుండి 24 వరకు



నిడదవోలు మార్చి 18 ప్రభాతవార్త : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు చిన్నకాశీ రేవులో వేంచేసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాలు ఈనెల 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు పచ్చిపులుసు ఆదినారాయణ కార్యదర్శి నడిపల్లి ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. ఏలూరి లక్ష్మీనరసింహ దంపతులు నడిపల్లి సంపత్ కుమార్ దంపతులచే 20వ తేదీ సాయంత్రం 6:30 నిమిషాలకు శ్రీ వెంకటేశ్వర స్వామి అలివేలుమంగా పద్మావతి అమ్మవారి లకు దివ్య కళ్యాణ మహోత్సవం స్మార్త ఆగమ కళ్యాణ విధానముగా పంచాయిత దీక్షతో అత్యంత వైభవంగా కళ్యాణం నిర్వహించనున్నామని భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య కళ్యాణం తిలకించి స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. నాలుగు రోజులు ప్రతిరోజు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నామని, 24వ తేదీ ఆదివారం భారీ అన్న సమారాధన నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

## మాలల సంక్షేమానికి కట్టుబడ్డ పార్టీకే తమ మద్దతు



పోడూరు, మార్చి-18, ప్రభాతవార్త: ని పోడూరు మండలం పండితు విల్లూరు గ్రామంలో సోమవారం మాల మహానాడు మండల ప్రధాన కార్యదర్శి సదమల్ల నరేష్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు నల్లి రాజేష్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం దళితులకు కల్పించిన హక్కులను, సంక్షేమానికి, నిధులను 100% ఖర్చు పెడతామని ఏ పార్టీ అయితే తమ మేనిఫెస్టోలో చేర్చుతుందో ఆ పార్టీకే తమ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు కర్ని జోగయ్య, జిల్లా అధ్యక్షులు గుండె నగేష్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు సరెళ్ళ శ్రీనివాస్, పోడూరు మండల ఉపాధ్యక్షులు చికిలే సంపూర్ణ రాజు, పోడూరు మండల యువజన ఉపాధ్యక్షులు సరెళ్ళ రఘు, పోడూరు మండల కార్యదర్శి పాతగొలుసు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలు ప్రశాంత నిర్వహణకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు : ఎస్పీ ప్రశాంతి వెల్లడి



ప్రభాతవార్త-ఏలూరు :జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడానికి పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి స్పష్టం చేశారు. సోమవారం నుండి జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన పది పరీక్షల్లో భాగంగా తీసుకున్న భద్రతా చర్యలపై ఎస్పీ ప్రశాంతి పలు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఏలూరు భాష్యం స్కూలు, కెపీడీటి హై స్కూల్, అమలోద్భవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలను పరిశీలించి ఏర్పాట్లు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాత పరీక్షలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అన్ని పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వివరించారు. అదేవిధంగా బందోబస్తు నిర్వహిస్తున్న సిబ్బంది, అభ్యర్థులు సెల్ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాల్లోనికి తీసుకెళ్లకుండా తనిఖీలు నిర్వహిస్తున్నారన్నారు. అలాగే పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల ఉండే జిరాక్స్ సెంటర్లు మూసి వేయించామని, పరీక్ష పూర్తయ్యే వరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద నియమ నిబంధనలను తప్పనిసరిగా అందరూ పాటించాలని, మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ వంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ ఎస్పీ ప్రశాంతి హెచ్చరించారు.



# 'తెల్లం' దంపతులను కలిసిన వైసీపీ నాయకులు

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : బుట్టాయగూడెం మండలం దుద్దుకూరు గ్రామంలో పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, ఆయన సతీమణి పోలవరం వైసీపీ అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మిని వైసీపీ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అందరం సమన్వయంతో ఏర్పడి సమష్టిగా పనిచేసి వచ్చే ఎన్నికల్లో పోలవరం నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగురవేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని రాజ్యలక్ష్మికి భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో బుట్టాయగూడెం మండల వైసీపీ కన్వీనర్ అల్లూరి రత్నాజీ,



మార్కెట్ కమిటి అధ్యక్షుడు ఆరేటి సత్యనారాయణ, పోలవరం ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాట గంగానమ్మను దర్శించుకున్న రోషన్‌కుమార్

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : చింతలపూడి టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి అభ్యర్థి సొంగా రోషన్‌కుమార్ జంగారెడ్డిగూడెం మండలం పేరంపేట రోడ్డులో వేంచేసియున్న బాట గంగానమ్మ వారిని సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం ఆలయం వద్ద అన్నసమారాధన నిర్వహించారు. ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బుట్టాయగూడెంలో ట్రైటిల్ జయహో... !

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : బుట్టాయగూడెంలో విద్యారోహిణి ఇంగ్లీష్ మీడియం డిజిటల్ స్కూలులో లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కార్యక్రమం నిర్వహించారు. ట్రైటిల్ జయహో ధరణి జయహో ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశ్యంతో ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతినిధి జెట్టి నాగేంద్రబాబు, ఎల్ఆర్.కృష్ణ, కరస్పాండెంట్ కొండేపాటి రామకృష్ణ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : కామవరపుకోట మండలం కోటరామచంద్రాపురం ఏపీటీడబ్ల్యూఆర్ (బాలుర) హైస్కూలులో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని సోమవారం ఐటీడీఏ పీవో సూర్యతేజ సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. తాగునీరు వసతి అందుబాటులో ఉందా ? లేదా ? అని గమనించారు. విద్యార్థులకు అందుబాటులో ఉన్న సదుపాయాలను గమనించిముఖ్య పర్యవేక్షకులకు పలు సూచనలు చేశారు.



# పదో తరగతి పరీక్షలు ప్రారంభం

ఆగిరిపల్లి మార్చి 18 ప్రభాతవార్త :ఆగిరిపల్లిలోని మూడు పరీక్షా కేంద్రాల్లో సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమై నాయి. ఎడ్యుకేషనల్ ఆఫీసర్ వన్ సర్వేశ్వరరావు ఆగిరిపల్లి మండల రెవెన్యూ ఆఫీసర్ బండి మృత్యుంజయరావు ఎస్సై బి సురేంద్ర కుమార్ మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ సర్వేశ్వరరావుమాట్లాడుతూ ఆగిరిపల్లి లో మూడు సెంటర్ల గాను మొదటి సెంటరు జిల్లా పరిషత్ హై స్కూల్ లో మొత్తం 232 మందికి గాను 223 మంది హాజరయ్యారు, ఎస్ ఎఫ్ ఎస్ హై స్కూలు నందు 194 మందికి గాని 178 మంది హాజరయ్యారు, ఎస్ వి పబ్లిక్ స్కూల్ లో



236 మందికి గాను 218 మంది హాజరయ్యారు, మొత్తం ఆగిరిపల్లి సెంటర్లో 662 మంది గాను 619 మంది హాజరయ్యారు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యార్థులు పరీక్ష ప్రశాంతం జరగడానికి అన్ని ఏర్పాట్లు చేసాము అని మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ 1 సర్వేశ్వరరావు తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థుల భవితవ్యం కోసం శబ్ద కాలుష్యాన్ని నివారించండి,

నిడమర్రు ప్రభాతవార్త: నిడమర్రు మండలంఎస్. ఐ శ్రీను మాట్లాడుతూ ఈనెల 18 వ తేదీ నుండి పదవ తరగతి పబ్లిక్ పరిక్షలు నిడమర్రు , అడ వికొలను, పెద్ద నింద్రకొలను గ్రామాల్లో ఉన్న హై స్కూల్ లో జరగనున్న పదో తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ గ్రామాలలో ఈనెల 18 నుండి పదవ తరగతి పరీక్షలు పూర్తయ్యే వరకూ ఆయా గ్రామాల చర్చిలు, మసీదులు, హిందూ దేవాలయాలు నిర్వహించే సంబంధిత కమిటీల నాయకులు తమ ఆలయాలలో మైకులు, ఇతర శబ్ద కాలుష్యం చేసే పరికరాలను పరిమితి మేరకు మాత్రమే శబ్దం వినిపించేలా చేసుకుని విద్యార్థుల ఏకాగ్రతకు భంగం కలుగకుండా చర్యలు తీసుకుని పోలీసులకు సహకరించాలని. కానిపక్షంలో వాల్యూ శబ్దం నివారించని ఎడల చట్టపరమైన చర్యలు తీసుకొనడం జరుగుతుందన్నారు పదవ తరగతి పరిక్షల సమయాల్లో విద్యార్థులు పరీక్షలకు ఆలస్యం కాకుండా ఉండేందుకు ప్రజలు, వాహనదారులు కూడా మానవత్వంతో స్పందించి విద్యార్థులను పరిక్షా కేంద్రాలకు చేర్చడానికి తమ వంతు సహాయ సహకారాలందించాలని మండలం ప్రజలకు తెలియజేయడం జరిగింది, అలాగే ప్రభుత్వం ఆర్టీసీ బస్సులలో పదవ తరగతి అల్ టెక్టివ్ ఉన్న ప్రతి విద్యార్థికి వాళ్లు ఉన్న ప్లేస్ నుండి పరీక్ష కేంద్రాలకు దింపేందుకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## దిన దిన చేరికలతో జనసేన పార్టీ మరింత బలపడుతుంది.

నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం ఫతేపురం గ్రామంలో నియోజకవర్గంలో ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో జనసేన పార్టీలోకి చెరుతున్నారని ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు అన్నారుఈ రోజు భీమడోలు మండలం ఆగడాలంక గ్రామానికి చెందిన కొంతమంది యువత ఉంగుటూరు జనసేన - టీడీపీ- బీజేపీల పార్టీల ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి పత్సమట్ల ధర్మరాజు సమక్షంలో పత్తేపురం గ్రామంలో జనసేన పార్టీలో చేరారు. వారికి ధర్మరాజు పార్టీ కండువా కప్పి జనసేన పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన పలువురిని ధర్మరాజు అభినందించి జనసేన పార్టీ గెలువు కోసం కృషి చేయాలనని కోరారు. కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న జనసేన నాయకులు,నియోజకవర్గం,మండల నాయకులు గ్రామ జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు

## టిడిపి, జనసేన,బిజెపి కూటమితోనే లబ్ధి - నిమ్మల సూర్యకుమారి

### - అర్ధకట్ల గ్రామంలో ఇంటింటి ప్రచారం

పాలకొల్లు.. ప్రభాతవార్త: రాష్ట్రంలో మరో రెండు నెలల్లో అధికారంలోకి రాబోయే టిడిపి, జనసేన, బిజెపి కూటమితోనే అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి కలుగుతుందని నిమ్మల సూర్య కుమారి అన్నారు. మన పాలకొల్లు మన రామానాయుడు ఇంటింటి ప్రచారంలో భాగంగా సోమవారం పాలకొల్లు మండలం అర్ధకట్ల గ్రామంలో ఆమె టిడిపి, జనసేన శ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఎన్నికల్లో పాలకొల్లు నియోజకవర్గ టిడిపి,జనసేన, బిజెపి కూటమి ఉమ్మడి అభ్యర్థి ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ను గెలిపించాలని అభ్యర్థించారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ అమలు చేస్తుందని సూర్య కుమారి తెలిపారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, కుటుంబంలో 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు ఏడాదికి రూ 18 వేలు, నిరుద్యోగ భృతిగా రూ 3వేలు వంటివి అమలు జరుగుతాయి అన్నారు. రాష్ట్రంలో జగన్ రాక్షస పాలన అంతమైందని, ఇక రాబోయేది ప్రజలు మేలుకోరే ప్రభుత్వమేనన్నారు. గ్రామాల్లో అభివృద్ధి గత టిడిపి హయంలో జరిగినవేనని, ఈ ఐదేళ్ల జగన్ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం అని సూర్య కుమారి అన్నారు. నియోజకవర్గ అభివృద్ధితోపాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేసే రామానాయుడును గెలిపించుకుంటేనే మేలు జరుగుతుందన్నారు ప్రచార కార్యక్రమంలో నాయకులు పొత్తూరి కుమారస్వామి రాజు, చింతపల్లి సత్యనారాయణ, చింతపల్లి శ్రీనివాస్, పొత్తూరి విజయకుమార్ రాజు, పొత్తూరి రఘుపతి రాజు, కడియం లక్ష్మీపతి, పోలిశెట్టి లక్ష్మీపతి, దాసరి చిట్టిబాబు, ఇళ్ల ఆంజనేయులు, ఉన్నమట్ల ప్రేమ్ కుమార్, రేగులగడ్డ విష్ణు , లక్కు శివకుమార్, అల్లు మెల్ల రమేష్, పోలిశెట్టి దొరబాబు, వలవల సూర్యనారాయణ, పోలిశెట్టి జయరాజు, శంకు శేషు, కడియం సాయిబాబు, కామిశెట్టి కోటేశ్వరరావు, కామిశెట్టి వెంకటేష్, లక్కు జగదీష్ కొల్లు పవన్, వలవల దుర్గారావు, చిన్నమిల్లి సుబ్బారావు, లక్కు కిరణ్, లక్కు కిషోర్ , కునప రాజు విజయ్ కుమార్, మాదాసు లలిత కుమారి, చింతపల్లి లక్ష్మీ కుమారి, ద్రాక్షారపు జ్యోతి, తంబిళ్ళ జ్యోతి, సంగుల విజయలక్ష్మి, గుడాల సత్యవాణి, పరువు సుజాత, బండారు ఆదిలక్ష్మి, తాళ్లూరు విజయలక్ష్మి, బీర వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సోడదాసి గంగయ్య

కాళ్ల మార్చి 18, (ప్రభాతవార్త): పోలవరం ప్రాజెక్టునిర్మాణం, రాష్ట్ర రాజధాని, విభజన హామీలు అమలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సోడదాసి గంగయ్య అన్నారు. మండలంలోని కాళ్ల కూరులో ఆయన నివాసంలోవద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గంగయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వడంతో పాటు విభజన హామీలు నెరవేరుస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏడుగ్యారంటీహామీలను ప్రజల్లోకితీసుకెళతామన్నారు. రాష్ట్రంలో ఉన్న అధికార పార్టీ వైసిపి, ఎన్ .డి.ఏ. కూటమిలో భాగస్వామ్య పక్షాలైన బిజెపి, తెలుగుదేశం, జనసేన పార్టీలకు ఓటు వేస్తే ప్రజలకు భవిష్యత్తు ఉండదన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. ఉండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వేగేశ్న వెంకట గోపాలకృష్ణంరాజు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో పిసిసి సభ్యులు అంకెం సీతారాం, జిల్లా యూత్ అధ్యక్షులు సోము నాగ కేశవ బాబు, జిల్లా కార్యదర్శి కొండా రాజేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతా ఆదిశేషు, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సోము అప్పలరాజు, ఉండి నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు బోరాడ గౌరీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అన్యోన్యత పెరగాలంటే..



ఈ తరానికి ఓపిక తక్కువ. చాలామంది పెద్దవాళ్లు అనే మాటే ఇది. పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే ఆలుమగలిద్దరూ పనిచేయక తప్పని పరిస్థితి. ఆ ఒత్తిళ్లు, అసమానాలు ఇంటి దాకా రావడం ఒకెత్తయితే. ఇద్దరి మధ్యా అన్యోన్యత తగ్గడం ఒక కారణం. కొనసాగిస్తే.. పిల్లలపైనా ప్రభావం పడదూ? అలా జరగొద్దంటే..

✦ ఎడతెరిపిలేని పనులతో ఒత్తిడి, ఆందోళన వేధిస్తున్నప్పుడు ఆత్మీయుల పలకరింపు చాల బాగుంటుంది కదూ! పెదాలపై చిరునవ్వు పూయించడమే కాదు. మనసు భారాన్నీ తగ్గించేస్తుంది. ఆఫీసులో ఏమాత్రం విరామ దొరికినా భాగస్వామికి ఓ మెసేజ్ పెట్టండి. తిన్నావా అన్న ప్రశ్న. పోనీ ఒక స్మైలీ చిన్నదేకానీ. మనసుల్ని దగ్గర చేస్తుంది. ఎంతసేపూ నేనే పెట్టాలా అన్న పోటీ వద్దు. మీవంతుగా పెడుతూ వెళ్లండి. అటు నుంచీ పలకరింపు ప్రారంభమవుతుంది.

✦. శ్రీవారూ.. మీకు ఒక్క బాధ్యతే! దానికే తలనొప్పి వస్తోంటే.. ఇల్లు, పిల్లలు.. ఆఫీసు పనులనూ చూసుకుంటున్న ఇల్లాలి సంగతేంటి? చిన్న చిన్న పనులు అందుకోండి. తను ధరించిన దుస్తులు, వంట.. ఇలా ఏది బాగున్నా.. చిన్న మెచ్చుకోలు ఇవ్వండి. ఆ గుర్తింపు చాలరూ.. ఆమెకు మీపై ప్రేమ పొంగడానికి?

✦ ఇద్దరూ ఉద్యోగస్తులైతే వచ్చామా.. వేళకింత తిన్నామా అన్నదాంతోనే సరిపోతుంది. ఇక కబుర్లు చెప్పుకోవడానికి సమయమేది? ఇది కూడా దూరానికి కారణమే. రోజూ కలిసి భోజనం చేయడం.. వారంలో ఒకరోజు భాగస్వామికే అని పెట్టుకోవడం చేయండి. మరీఅత్యవసరం అయితే తప్ప నియమాలను విస్మరించొద్దు. అప్పుడు అన్యోన్యత పెరుగుతుంది.

✦ నేనే కష్టపడుతున్నా అనుకోవడంలో తప్పు లేదు. కానీ ఎదుటివారి జీత తక్కువనో సామర్థ్యాన్ని తక్కువ అంచనా వేయడమో చేస్తేనే ఇద్దరి మధ్యా దూరం తెలియకుండానే పెరుగుతుంది. ఆందోళనతో ఉన్నప్పుడు సాయం చేయండి. నేనున్నా అంటూ భరోసా ఇవ్వండి. కోపంలో ఏమైనా అన్నా మీరూ తిరిగి అనాలనుకోవద్దు. ఆ క్షణం మౌనంగా ఉన్నా చాలు. తర్వాత వాళ్లే కారణం చెబుతారు. లేంటే మీరే తెలుసుకొని తోచిన సలహాను ఇవ్వండి. ఇది వారికి మనోధైర్యాన్నిస్తుంది. ఎలాంటి పరిస్థితి ఎదురైనా తన కంటూఒకరున్నారన్న ఆలోచన కొత్త శక్తినిస్తుంది. ఏ నిర్ణయమైనా ఉమ్మడిగా తీసుకుంటూ ఒకరికొకరు అండగా నిలుస్తూ సాగండి చిన్న చిన్న అలకలే కానీ.. విభేదాలకు తావుండదు. ఇక అసహనాలు, కొట్లాటలకు ఆస్కారమేది? ◻

# తొలి మహిళా క్యూరేటర్



క్రికెట్ ఫీల్డ్‌లోని ఒక్కొక్క రంగంలో నెమ్మదిగా మహిళా కేతనం ఎగురుతోంది. గతంలో మొదటి మహిళా క్రికెట్ అంపైర్ వృందా రతి, మొదటి ఐసిసి మహిళా మ్యాచ్ రిఫరీగా జి.ఎస్.లక్ష్మి చరిత్ర సృష్టిస్తే ఇప్పుడు దేశంలోనే మొదటి మహిళా పిచ్ క్యూరేటర్‌గా జసింత కల్యాణ్ ఘనత సాధించింది. బెంగళూరులో జరుగుతున్న విమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో పిచ్ క్యూరేటర్‌గా జసింత తన బాధ్యతను నిర్వర్తిస్తోంది. ఆమె పరిచయం.

క్రికెట్ అంటే సచిన్, ద్రవిడ్, గంగూలి అనేవారు ఒకప్పుడు, మిథాలీ రాజ్, హర్మన్ ప్రీత్‌కౌర్, స్మృతి మంధాన అంటున్నారు ఇప్పుడు, క్రికెట్ కామెంటేటర్స్ అంటే హర్ష భోగ్లే, సునీల్ గవాస్కర్ అనేవారు మొన్న. ఫిమేల్ క్రికెట్ యాంకర్స్‌గా మందిరా బేడీ, సంజనా గణేశన్ పేరు గడించారు ఇవాళ. మహిళా అంపైర్లు ఇదివరకే రంగంలోకి వచ్చారు. వారి వరుసలో చేరింది జసింత కళ్యాణ్, అమె భారతదేశంలో తొలి మహిళా పిచ్ క్యూరేటర్.



**1980 నుంచి...**

మనదేశంలో పిచ్ క్యూరేటర్లు 1980 వరకూ లేరు. స్టేడియంలో గడ్డి పెంచే మాలీలే పిచ్‌ను కూడా తయారు చేసేవారు, తెలిసినంతలో చూసుకునేవారు. కాని వాన పడితే పిచ్‌ను తడవడానికి వదిలేయడం, స్టంప్స్ వదిలేసి పోవడం జరిగేది. దానివల్ల మ్యాచ్ కొనసాగే సమయంలో పిచ్ అనూహ్యంగా మారేది. అలా కాకుండా స్టేడియంలోని మట్టిని బట్టి, రుతువులను బట్టి, ఆట సమయానికి పిచ్‌ను శాస్త్రీయంగా తయారు చేసేందుకు 'పిచ్ క్యూరేటర్లు' రంగం మీదకు వచ్చారు. వీరు పిచ్‌ను తీర్చిదిద్దుతారు. రకరకాల వాతావరణ పరిస్థితుల నుంచి కాపాడి పిచ్‌ను ఎప్పుడూ ఆటకు వీలుగా ఉంచుతారు. అయితే ఈ నలభై ఏళ్ల నుంచి కూడా పురుషులే పిచ్ క్యూరేటర్లుగా ఉన్నారు. ఒక స్టేడియంలోని పిచ్‌లను స్త్రీలకు అప్పజెప్పడం ఎప్పుడూ లేదు. మొదటిసారి అలా బాధ్యత తీసుకున్న మహిళ జసింత కల్యాణ్.

**బెంగళూరులో జసింత...**

బెంగుళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా జరుగుతోన్న డబ్ల్యూపిఎల్ కోసం పిచ్‌ను తయారు చేసే బాధ్యతను అందుకున్నారు జసింత కల్యాణ్. బెంగళూరు నుంచి 80 కిలోమీటర్ల దూరంలో ఉన్న హరొబెలె అనే ఊరిలో జన్మించిన జసింత తండ్రి వరి రైతు, చిన్నప్పుడు ఆర్థిక కష్టాలు పడిన జసింత బెంగళూరు చేరుకుని 'కర్నాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్'లో రిసెప్షనిస్ట్‌గా చేరింది. ఆ తర్వాత అడ్మినిస్ట్రేటర్‌గా ప్రమోట్ అయ్యింది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆమె ఆఫీసు ఉన్నా మ్యాచ్‌లు చూసేది కాదు. సిక్సర్లు, ఫోరునటల వినిపిస్తే తప్ప. అయితే ఆమెకు స్టేడియంలోని పచ్చగడి అంటే ఇష్టం. ◻

# పిల్లలకు మంచినే నేర్పుదాం ?

**పిల్లలు ఏదైనా తప్పు చేసినప్పుడు.. చాలాసార్లు స్కూల్లో ఇదే నేర్పుతున్నారా అనేస్తుంటాం. పాఠ్యపుస్తకాలు నేర్పలేని బోలెడు విషయాలు ఉంటాయి. తల్లిదండ్రులుగా వాటిని మనమే వాళ్లకి నేర్పాలి.**

1. డబ్బులు పొదుపు చేయాలి. లేనివారికి సాయం చేయాలి



వంటివి స్కూల్లో మాటల ద్వారా నేర్చుకుంటారు. నిజ జీవితంలో మనమే అలవాటు చేయాలి. అవసరమైన సాధన వారితో చేయించాలి. ఉదాహరణకు మార్కెట్ నుంచి చిన్న చిన్న వస్తువులు తెమ్మని చెప్పండి. అలాగే డబ్బులు దాయడం, పేదవారికి వారి చేతే సాయమందివ్వడం లాంటివి చేయండి. ఏదీ సులువుగా రాదన్న విషయం అర్థమవుతుంది. తోటివారికి తోడ్పడాలనే గుణమూ అలవాడుతుంది.

✦ పిల్లలన్నాక గొడవలుండవా? అలాగని వారి మధ్య దూరిపోవద్దు. వీలైనంత వరకూ వారి మధ్య వివాదాలను వాళ్లే పరిష్కరించుకోనివ్వండి. వీలైతే.. ఇద్దరూ కూర్చొని మాట్లాడుకుంటే సమస్యలు ఎలా తొలగిపోతాయో వివరిస్తే చాలు. పొరపాటు అని తెలిసినా కూడా కొందరు పిల్లలు సారీ చెప్పడం నామోషీగా భావిస్తుంటారు. స్నేహంలో భేషజాలకు తావుండదని వివరించగలిగే సరి. ఈ విధమైన తర్ఫీదు చిన్నతనంలోనే వారిలో నాయకత్వ లక్షణాలు పెంపొందడానికి సాయపడతాయి.

✦ చిన్నప్పుడు వాళ్లేం చేసినా ముద్దుగానే ఉంటుంది. బెదిరించినా, కొట్టినా, తెలిసీ తెలియక తప్పుగా మాట్లాడినా మురిసిపోతుంటాం. పెద్దల ప్రోత్సాహం ఉందనిపిస్తే పిల్లలు దాన్నే కొనసాగిస్తారు. నలుగురిలోనో, స్కూల్లోనో అలా ప్రవర్తించినప్పుడు పరువు పోయినట్లుగా భావిస్తాం. దండిస్తాం. అసలు తాము చేసిన తప్పేంటో తెలియక సత మత మవు తుంటాయి ఆ చిన్న మనసులు. తొలిసారే వారిని సరిచేస్తే తర్వాత ఈ సమస్యలుండవు. ఎదుటివారితో మర్యాదగా ప్రవర్తించడం, నవ్వుతూ పలకరించడం ముందు పరిచయం చేస్తే వాళ్లే కొనసాగిస్తారు.

✦. సందేహాలడిగి చంపేస్తున్నారనో.. ఇల్లంతా చిందర మందర చేయకుండా ఉంటారనో.. మరాం చేస్తున్నారనో చేతిలో ఫోన్ పెట్టి ఊరుకోవద్దు. మానవ సంబంధాల విలువ తెలియదు. పైగా మెదడుపై దుష్ప్ర భావం కాబట్టి, ఓపికగా చెప్పండి. లేదా పుస్తకాలు అలవాటు చేయండి. ఇంకా ఆరు బయట ఆడుకునేలా చూడండి. దీనివల్ల వారు శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఎదుగుతారు. ◻

# కురులకు గుడ్డు సొన

నిగనిగలాడే నల్లటి వాలు కురులు అంటే ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి. ఈ రోజుల్లో ఆహారపు అలవాట్లతో పాటు మారుతోన్న జీవనశైలి ప్రభావం కురులపై కూడా పడుతోంది. వీటికి తోడు స్టైలింగ్ కోసం ఉపయోగించే ఉత్పత్తులు కేశాలను నిర్జీవంగా మార్చేస్తున్నాయి. దీనికి పరిష్కారంగా ఇంట్లోనే సులభంగా చేసుకునే హెయిర్‌ప్యాక్‌ను ప్రయత్నించి చూడండి.



**కావాల్సినవి :** కోడిగుడ్డ సొన-1, తేనె-ఒక చెంచా, ఆలివ్ ఆయిల్- ఒక చెంచా, ఆముదం నూనె- ఒక చెంచా, ఆర్గన్ ఆయిల్- ఒక చెంచా,

**తయారీ :** ముందు కోడిగుడ్డు సొన ఒక పాత్రలో వేసుకుని బాగా గిలకరించాలి. తర్వాత తేనె, ఆలివ్ ఆయిల్, ఆముదం నూనె, ఆర్గన్ ఆయిల్ కూడా ఏవసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకి పట్టించి అరగంట పాటు ఆరనివ్వాలి. తర్వాత మంచి షాంపూ, కండిషనర్‌తో జుట్టుని శుభ్రపరుచుకుంటే సరి. నిగనిగలాడే కురులు సొంతమవుతాయి. ◻

# ఇంట్లోనే పార్లర్ నిగారింపు..



**గత ఏడాది ఆన్‌లైన్‌లో ఎక్కువగా వెదికిన వాటిల్లో అందానికి ఇంటి చికిత్సలూ ఒకటి. ఎన్ని రకాల క్రీములున్నా.. సహజమైనవి చేసే మేలే ఎక్కువ మరి. మీరూ ఆ ప్రయోజనం పొందాలి అనుకుంటున్నారా? అయితే వీటిని ప్రయత్నించేయండి.**

**అరటి-తేనె..** బాగా పండిన అరటి పండులో చిన్న ముక్క తీసుకొని గుజ్జులా చేయాలి. దానికి చెంచా తేనె, నాలుగైదు చుక్కలు నిమ్మరసం కలిపి, మెత్తని మిశ్రమంలా చేసుకోవాలి. దీన్ని శుభ్రమైన ముఖానికి పట్టించి, పావుగంటసేపు వదిలేయాలి. ఆపై గోరువెచ్చని నీటితో కడిగేస్తే సరి. అరటిలో పుష్కలంగా ఉండే ఎ,బి,ఇ విటమిన్లు చర్మాన్ని మృదువుగా మార్చడమే కాఉ.. నల్లమచ్చలనీ తగ్గస్తాయి. తేనెలోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని తేమగా ఉంచుతాయి.


**బేకింగ్ సోడా-యాపిల్ సిడార్ వెనిగర్..** చర్మంపై పేరుకుపోయిన మృతకణాలను తొలగించడంలో వంట సోడా బాగా పని చేస్తు ంది. చెంచా వంటసోడాలో రెండు చెంచాల యాపిల్ సిడార్ వెనిగర్ చేర్చి, పేస్టులా చేసుకోవాలి. ముకాన్ని కడిగి, తడి లేకుండా తుడిచాక ఈ మిశ్రమాన్ని పట్టించాలి. పది నిమిషాల తర్వాత గాఢత తక్కువ ఉండే ఫేస్వాఆష్‌తో కడిగేస్తే సరి. మెరిసే చర్మం మీ సొంతం.

**నిమ్మ..** చర్మాన్ని మెరిపించడంలో నిమ్మదీ ప్రత్యేక పాత్రే. దీనిలోని విటమిన్ సి సహజ ఎక్స్‌ఫోటోయేగట్టు పనొ చేస్తు. ఒక నిమ్మచెక్కను సన్నటి చక్కెరలో ముంచి ముఖంపై మృదువుగా మర్దనా చేస్తే చాలు. అయిదు నిమిషాలయ్యాక గోరువెచ్చని నీటితో శుభ్రం చేస్తే సరి. చర్మరంధ్రాలను లోతుగా శుభ్రం చేసి, చర్మాన్ని మెరిసేలా చేస్తుంది. దీనిలోని యాంటీ ఇన్‌ప్లమేటరి గుణాలు అలర్జీలు, యాక్నె రాకుండానూ చూస్తుంది.

**నారింజ తొక్కలతో..** చెంచా నారింజ తొక్కల పొడికి, చెంచా తేనె, చిటికెడు పసుపు కలిపి మెత్తని చూర్ణంలా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని శుభ్రమైన ముఖానికి పట్టించి ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసి, మాయిశ్చరైజర్‌ను రాస్తే సరి. దీనిలో ఉండే సి విటమిన్ ముఖంపై ముడతలు, గీతలను తగ్గించడంలో సాయపడుతుంది. ◻

# పెర్‌ఫ్యూమ్‌తో తాజాదనం..

**ఎంత మదిదోచే పెర్‌ఫ్యూమ్ అయినా.. కాసేపటికే దాని ప్రభావం తగ్గిపోతుంది. అలా కాకుండా ఎక్కువసేపు పరిమళాలు వెదజల్లుతూ.. మిమ్మల్ని ఉత్సాహంగా ఉంచాలంటే..**



**చెవుల వెనుక :** ఇక్కడ చర్మం చలాలా సున్నితంగా ఉంటుంది. సువాసన నిలిచి ఉండాలన్నా, వ్యాపించాలన్నా పరిమళాన్ని అక్కడ స్ప్రే చేయాలి. పార్టీలు, వేడుకలప్పుడు.. ఆత్మీయులతో కాస్త దగ్గరగా మసులుతుం టాం కాబట్టి ఈ విధంగా ప్రయత్నించి చూడండి. అలాగని అతిగా ఉపయోగించొద్దు. చర్మానికి హాని కలగొచ్చు. తలనొప్పి వంటి సమస్యలూ ఎదురవుతాయి.

**మెడ చుట్టూ :...** ఇక్కడ రక్తనాళాలు చర్మ ఉపరితలానికి దగ్గరగా ఉంటాయి. అందుకే మెడ దగ్గర స్ప్రే చేస్తే పరిమళం చక్కగా వ్యాపిస్తుంది. ఎక్కువ సేపు ఆ తాజాదనం నిలిచి ఉంటుంది. కానీ రాళ్లు పొదిగిన ఆభరణాలపై పడితే వాటి నాణ్యత దెబ్బతినే అవకాశం ఉంది.

**మణి కట్టు :** చర్మం సున్నితంగా ఉంటుందిక్కడ. ఇక్కడ పెర్‌ఫ్యూమ్ రాసి, రుద్దితే.. చేతి కదలికల వల్ల సువాసన వ్యాపిస్తుంది. రోజంతా తాజాగా ఉన్న భావన కలుగుతుంది.

**మోకాళ్ల వెనుక :** ఈ ప్రాంతంలో వెచ్చగా ఉంటుంది. ఇక్కడ పెర్‌ఫ్యూమ్ రాసి, రుద్దితే.. చేతి కదలికల వల్ల సువాసన వ్యాపిస్తుంది. రోజంతాతాజాగా ఉన్న భావన కలుగుతుంది.

**మోకాళ్ల వెనక :** ఈ ప్రాంతంలో వెచ్చగా ఉంటుంది. ఇక్కడ స్ప్రే చేస్తే సుమాసన చుట్టుపక్కలకు సులభంగా వ్యాపిస్తుంది. ◻

# ఈ సమస్యలకు తులసితో ఉపశమనం !

**మచ్చలేని సౌందర్యాన్ని సొంతం చేసుకోవడానికి మార్కెట్లో లభించే వివిధ సౌందర్య ఉత్పత్తులే కాదు.. సహజసిద్ధమైన పదార్థాలు కూడా ఉపయోగపడతాయి. మన ఇంట్లో ఉండే తులసి ఆకులు కూడా ఇదే కోవకు వస్తాయంటున్నారు నిపుణులు.**



మొటిమలకు..


✦ తాజా తులసి ఆకులను తినడం వల్ల మొటిమలు క్రమంగా తగ్గు ముఖం పడ తాయి. తాజా ఆకులను మెత్తగా చేసుకొని మొటిమలపై రాసినా ఫలితం ఉంటుంది.

✦ తులసి ఆకులను నీటిలో ఉడికించి చల్లార్చి ఆ ద్రావణాన్ని టోనర్‌గా కూడా వాడుకోవచ్చు. దీనివల్ల మొటిమలు తగ్గడమే కాదు. ముఖచర్మం కాంతివంతంగా కూడా తయారవుతుంది.

✦ తులసి పొడిని రోజ్‌వాటర్‌తో కలిపి ముఖానికి పట్టిస్తే చర్మ రంధ్రాలు తెరుచుకొని మొటిమలు, ఇతర చర్మ సంబంధ సమస్యలు తగ్గుతాయి.

✦. అదేవిధంగా తులసి ఆకుల రసానికి పుదీనా ఆకుల రసం కలిపి ముఖానికి పట్టిస్తే మొటిమల నుంచి ఉపశమనం కలుగుతుంది.

**నల్లమచ్చల నివారణకు..**



ముఖంపై నల్లని మచ్చలను నివారించడంలో తులసి బాగా పని చేస్తుంది. తులసి ఆకుల రసానికి అంతే మెతాదులో నిమ్మరసం కలిపి ముఖానికి పట్టించాలి. అరగంట తర్వాత చల్లని నీటితో కడగాలి. ఇలా క్రమం తప్పకుండా రోజుకు ఒకసారి చేయడం వల్ల ముఖంపై ఉన్న నల్లమచ్చలు తగ్గడంతో పాటు చర్మం కాంతివంతంగా మారుతుంది. ◻

# వాడిన పూలతో..

**దేవుడికో, జడలోనో అలంకరించేస్తాం.** తర్వాత వాటిని వ్యర్థంగా భావించి తీసి బయట పారేస్తాం. కానీ, వీటితో బోలెడు ప్రయోనాలున్నాయని మీకు తెలుసా ! అక్టోబరులో సీజన్‌లో బంతి పూలు ఎక్కువే పూస్తుంటాయి. పండగల్లో అలంకరణ లోనూ ఎక్కువగానే వాడ తాం. అవి కాస్తా ఎండిపోయాక తీసి పారేయకండి. వీటితో ఇంట్లోకి దోమలు, కీటకాలు రాకుండా చేయొచ్చు. ఇందుకోసం మిక్సీ జార్‌లోకి గుప్పెడు బంతి పూల రేకల్ని తీసుకుని, అందులో కాస్త బేకింగ్ సోడా, మూడు వెల్లుల్లి రెబ్బలు, కొన్ని నీళ్ల కూడా చేర్చి మెత్తగా రుబ్బుకోవాలి. దీన్ని వడకట్టి ఓ స్ప్రే సీసాలోకి నింపి ఉదయం, సాయంత్రం కిటికీలూ, మూలల్లో చల్లితే సరి. లోపలకేవీ రావు.




✦ అందమైన గులాబీలు వాడిపోయాక పరేయొద్దు. వీటిని రేకలుగా విడదీసి, కాస్త మైనం కలిపి మిక్సీలో వేసి మెత్తగా చేయండి. దీనికి రెండు చుక్కల రోజ్ ఆయిల్‌ని చల్లి ఈ మిశ్రమాన్ని గాజు సీసాలో పోసి మధ్యలో దారం ఉంచాలి. ఆపై దాన్ని రోజంతా ఫ్రిజ్‌లో ఉంచితే సరి. దీన్ని వెలిగిస్తే ఇల్లంతా వెలుగులు నిండడమే కాదు. సువాసనా వెదజల్లుతుంది.

✦. అలానే మల్లె, సంపంగి వంటి సువాసన ఇచ్చే పూలలో కొద్దిగా రోజ్ వాటర్ కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. ఆ మిశ్రమాన్ని వడకట్టి అందులో కొన్ని చుక్కల లావెండర్ ఆయిల్ వేసి గదిలో స్ప్రే చేసుకుంటే తాజా అనుభూతి కలుగుతుంది. ◻

# ఆధ్యాత్మిక వ్యాకులత ..





ఓ శిష్యుడు **చాలాకాలం** గురుకులంలో అభ్యసించాడు. ఓ రోజు గురవర్యా! నాకు భగవంతుడి దర్శనం ఎప్పుడు కలుగుతుంది? అనడిగాడు. అప్పుడు ఆచార్యుడు శిష్యుణ్ణి ఓ చెరువు వద్దకు తీసుకువెళ్లాడు. ఇద్దరూ తటాకంలో స్నానం చేస్తుండగా ఆకస్మాత్తుగా గురువు శిష్యుడి తలను నీళ్లలోకి వంచి, కొన్ని క్షణాల పాటు అదిమిపట్టి తర్వాత వదిలాడు శిష్యుడు ఊపిరాడక గలగిలలాడుతూ తలపైకెత్తి నిలబడ్డాడు. గురువు అతన్నే చూస్తూ శిష్యా తల నీళ్లలో ఉన్నప్పుడు ఏమనిపించింది? అనడిగాడు. శిష్యుడు ఉక్కిరి బిక్కిరయ్యాను. ఊపిరి ఎప్పుడు అందుతుందా? అనిపించింది గురవర్యా! అని బదులిచ్చాడు. అప్పుడు ఆచార్యుడు నాయనా? భగవంతుడి కోసం కూడా అలా మనసు విలవిల్లాడినప్పుడే ఆయన దర్శనం కలుగుతుంది. పరమాత్మ కోసం అలా తపించాలి అని హితవు పలికాడు. ప్రముఖ బెంగాలి రచయిత బంకించంద్ర ఛటర్జీ ఆధ్యాత్మిక పరితాపం గురించి ప్రశ్నించినప్పుడు. రామకృష్ణ పరమహంస ఈ కథ చెప్పారు. తల్లికోసం పసిబిడ్డ అల్లాడినట్లు. ఈత రాక నీళ్లలో చిక్కుకున్నప్పుడు బాధితుడు ఊపిరి కోసం విలవిల్లాడినట్లు భగవంతుడి దర్శనం కోసం తపనపడాలి. అదే అసలైన ఆధ్యాత్మిక వ్యాకులత అని ఉద్ఘాటించారు. ◻

ఆధ్యాత్మికం

# పొగడ్తలకు పడిపోతున్నారా?

పగడ్తలు.. వీటికి ఇల్లలే కాదు, కొన్నిసార్లు పెద్దలు కూడా పడ పోతుంటారు. అది మానవుల్లో ఉండే సహజమైన స్పందన. అయితే కొంతమంది పిల్లలకు వారు చేసే ప్రతి పనికీ శభాష్ అనిపిస్తుంది. పొగడ్తలు: వీటికి పిల్లలే కాదు, కొన్నిసార్లు పెద్దలు కూడా పడిపోతుంటారు. అది మానవుల్లో ఉండే సహజమైన స్పందన. అయితే కొంతమంది పిల్లలకు వారు చేసే ప్రతి పనికీ శభాష్ అనిపించుకోకపోతే నిద్ర పట్టదు. పిల్లలను పొగిడితే తప్పేమీ లేదుకానీ అది శృతిమించేతనే ఇబ్బంది అంటున్నారు. చాలామంది తల్లితండ్రుల ఫిర్యాదు ఏంటంటే.తమ పిల్లలు పొగడ్తలను తెగ ఇష్టపడేతున్నారని! రాను రాను వాటికి అలవాటు పడిపోయి..తామే గొప్ప అనే భావంలోకి వెళుతున్నారనేది వాళ్ల ఆందోళన. అయితే ఇక్కడ గుర్తుంచుకోవాల్సింది.. ఆ భావన పిల్లల్లో సాధారణం. అలాగే ఆరోగ్యకరం కూడా ! ప్రముఖ మనస్తత్వవేత్తల ప్రకారం.. పిల్లలు ఎదిగే క్రమంలో తమపై ఎదుటివారు వ్యక్త పరిచే అభిప్రాయాలు, స్వీయభావం తరువాత ప్రముఖ పాత్ర పోషిస్తాయి. వారి వ్యక్తిత్వాన్ని ఆవిష్కరిస్తాయి. అయితే ఏదైనా సరే అతి అనర్థానికి దారి తీస్తుంది. కనుక పిల్లల్లో ఆత్మస్తుతి అధికమవడానికి మూలం ఏమిటన్నది వెతికి పట్టుకోవాలి. కనుక పిల్లల్లో అత్యస్తుత్తి అధికమవడానికి మూలం ఏమిటన్నది వెతికి పట్టుకవాలి. అందుకు కారణాలు పాజిటివ్ కావచ్చు. నెగటివ్ కూడా కావచ్చు. కొందరు వేరొకరిని అనుకరిస్తుం టారు. మరికొందరు గెలుపు తప్ప మరేదీ గొప్పది కాదని భావించే వాతావరణంలో పెరిగి ఉండవచ్చు. ఏదిఏమైనా సున్నితమైన వారి మనసుగాయపడ కుండా వాస్తవికత అర్థమయ్యేలా చేయడం తల్లిదండ్రుల బాధ్యత. ◻

## భారత్ మహిళా క్రికెట్‌లో
# శ్రేయాంక అద్భుతాలు




**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** భారత మహిళా క్రికెట్‌లో ప్రస్తుతం శ్రేయాంకపాటిల్ సంచలనాలకు కేంద్ర బిందువుగా మారుతోంది. ప్రపంచ వ్యాప్తంగా క్రేజీ లీగ్ అయిన మహిళా ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో అంచనాలకు మించి రాణిస్తోంది. టీమిండియాలో పట్టుమని పది మ్యాచ్‌లు కూడా ఆడకుండానే అద్భుతాలు సృష్టిస్తోంది. మహిళా ప్రీమియర్ లీగ్‌లో రాయల్ చాలెంజర్స్ తరపున ఆడుతున్న ఈ బెంగుళూరు అమ్మాయి 2023 సీజన్‌లో అత్యధిక వికెట్లు తీసిన ప్లేయర్‌గా నిలిచింది. ఒక్క సీజన్‌కే తన ప్రదర్శన పరిమితం కాకుండా తాజాగా జరిగిన మహిళా ప్రీమియర్ లీగ్‌లో టాప్ వికెట్ టేకర్‌గా నిలిచి అందరి దృష్టిని తనవైపునకు తిప్పుకుంది. ఈ లీగ్‌లో మొత్తం 8 మ్యాచ్‌లోలన 13 వికెట్లు పడగొట్టి పర్పుల్ క్యాప్ అందుకుంది. శ్రేయాంక బౌలింగ్ యావరేజ్ కేవలం 12 మాత్రమే ఉండటం క్రీడా రంగంలో ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ముఖ్యంగా ఈమె నాకౌట్ మ్యాచ్‌ల్లో ఆడిన తీరు అత్యద్భుతమని చెప్పుకోవాలి. ముంబైతో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో 4 ఓవర్లలో కేవలం 16 పరుగులే ఇచ్చి మ్యాచ్‌ను మలుపు తిప్పింది. ఈ మ్యాచ్‌లో హర్మన్ ప్రీత్‌కౌర్ వికెట్ తీసి ఓడిపోయే మ్యాచ్‌ను రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు (ఆర్సీబీ) వైపు తిప్పింది. ఇక ఈ నెల 17న జరిగిన ఫైనల్లో నాలుగు వికెట్లు పడగొట్టి ఢిల్లీక్యాపిటల్స్ వెన్ను విరిచింది. 3.3 ఓవర్లలోనే 12 పరుగులు మాత్రమే ఇచ్చింది. ఓ వైపు వికెట్లు తీస్తూనే మరోవైపు పొదుపుగా బౌలింగ్ చస్తూ స్టార్ బౌలర్‌గా మారింది. దీంతో ఇప్పుడు ఒక్కసారిగా ఈమె ఎవరు అని ప్రపంచ క్రికెట్ ఆరా తీస్తున్నారు. కాగా 21 ఏళ్ల శ్రేయాంకపాటిల్ కర్నాటకలోని బెంగుళూరుకు చెందిన భారతీయ యువ క్రీడాకారిణి. ఈమె ఇప్పటికే టీ20లు, వన్డేలోలన భారత సీనియర్ మహిళల జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. జనవరి 2020లో జరిగిన కర్నాటక క్రికెట్ స్టేట్ అసోసియేషన్ (కెఎస్‌సిఎ) ఉమెన్స్ లీగ్‌లో శ్రేయాంక అసాధారణ ప్రదర్శన చేసింది. స్వస్తిక్ యూనియన్ క్రికెట్ క్లబ్‌పై రాజాజీనగర్ క్రికెటర్స్ తరపున ఆడిన ఈమె కేవలం 4 పరుగులకే 6 వికెట్లు తీయడం ఆమె కెరీర్‌లో హైలెట్‌గా నిలిచాయి. ఈ క్రమంలో ఐపీఎల్ ప్రాంచైజీ దృష్టిలో పడి తనను తాను నిరూపించుకొని స్టార్‌గా మారింది.

# వన్డేల్లో బంగ్లాదేశ్ విజయం
## నాలుగు వికెట్ల తేడాతో 2 పరుగుల ఆధిక్యం
## 235 పరుగులకే ఆలౌట్ అయిన శ్రీలంక



**హైదరాబాద్, మార్చి 18, ప్రభాత వార్త:** టీ20 సిరీస్‌ను కోల్పోయిన బంగ్లా పులులు వన్డేలలో మాత్రం 2-1 తేడాతో లంకేయులపై గెలిచారు. వన్డే ఇంటరేషన్ క్రికెట్ టోర్నీలో శ్రీలంకపై బంగ్లాదేశ్ 6 వికెట్ల నష్టానికి 237 పరుగులు చేసి విజయం సాధించింది. శ్రీలంక నిర్దేశించిన 236 పరుగుల లక్ష్యాన్ని బంగ్లాదేశ్ 40.2 ఓవర్లలో ఛేదించింది. ఆ జట్టు ఓపెనర్ తాంజిద్ హసన్ 81 బంతుల్లో 84 పరుగులు, 9 ఫోర్లు, 4 సిక్సర్లు చేయడంతో పాటు, రిషద్ హోసేన్ 18 బంతుల్లో 48 పరుగుల నాటౌట్‌తో 5 ఫోర్లు, 4 సిక్సర్లు చేసి రాణించడంతో బంగ్లా మ్యాచ్‌తో పాటు సిరీస్‌ను గెలుచుకుంది. అలాగే అన్మూల్ హుక్ 22 బంతుల్లో 12 పరుగులు, ఒక ఫోరు, తాహిద్ హోర్డీ 36 బంతుల్లో 22 పరుగులు, ముషిఫర్ రహీమ్ 36 బంతులోలన 37 పరుగులు, 3 ఫోర్లు, ఒక సిక్సరు, హుస్సేన్ మిరాజ్ 40 బంతుల్లో 25 పరుగులు, 3 ఫోర్లు చేసి స్కోరు పెరిగేందుకు దోహదపడ్డారు. ఇక సిరీస్ డిసైడర్ అయిన మూడో వన్డేలో శ్రీలంక తడబడింది. టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న లంకకు 15 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. బంగ్లాదేశ్ పేసర్ల ధాటికి 235 పరుగులకే ఆలౌట్ అయింది. శ్రీలకం 74 పరుగుల స్కోరుకు వచ్చే సరికే పథుమ్ నిసంక 8 బంతుల్లో ఒకే ఒక పరుగు, అవిష్క ఫెర్నాండో 4 పరుగులు, కుశాల్ మెండిస్ 29 పరుగులు, సమరవిక్రమ 14 పరుగులతో పెవిలియన్ చేరారు. ఆ దశలో క్రీజులోకి వచ్చిన జనిత్ మాస్టర్ క్లాస్ ఇన్నింగ్స్ ఆడాడు. టెయిలెండర్లతో కలిసి విలువైన భగస్వామ్యాలు నెలకొల్పి జట్టుకు పోరాడగలిగే స్కోర్ అందించాడు. లంక ఇన్నింగ్స్‌కు వెన్నుముకలా నిలిచిన జనిత్ ఆఖరి ఓవర్‌లో బౌండరీ కొట్టి తొలి సెంచరీ సాధించాడు. జనిత్ 102 బంతుల్లో 11 ఫోర్లు, 2 సిక్సర్లతో 101 పరుగులు చేసి చెలరేగడంతో బంగ్లాదేశ్ ముందు మోస్తరు లక్ష్యాన్ని నిర్దేశించింది. ఒక టాపార్డర్ విఫలమైనా మిడిలార్డర్ ఆదుకోవడంతో లంక పోరాడగలిగే స్కోర్ చేయగలిగింది. చరిత అసలంక 37 పరుగులతో రెండో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. బంగ్లా బౌలర్లలో తస్కిన్ అహ్మద్ మూడు, ముస్తాఫిజుర్, మెహిదీ హసన్ మిరాజ్‌లు రెండేసి వికెట్లు పడగొట్టారు.




# రెజ్లింగ్ సమాఖ్య అడ్‌హాక్ కమిటీ రద్దు
## మళ్లీ రెజ్లింగ్ ఫెడరేషన్ చేతికి పగ్గాలు

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) అడ్ హాక్ కమిటీ రద్దు అయింది. గత ఏడాది ఏర్పాటైన ఈ కమిటీని రద్దు చేస్తున్నట్లు సోమవారం భారత ఒలింపిక్ అసోసియేషన్ (ఐఓఏ) ఒక ప్రకటనలో తెలిపింది. గత నెలలో ప్రపంచ రెజ్లింగ్ సమాఖ్య (యూడబ్ల్యూడబ్ల్యూ) భారత రెజ్లింగ్ సమాఖ్యపై నిషేధం ఎత్తివేసిన నేపథ్యంలో ఇకపై అడ్‌హాక్ కమిటీ అవసరం లేదని తెలిపింది. భారత ఒలింపిక్ అసోసియేషన్ తాజా నిర్ణయంతో ఇక నుండి సంజయ్ సింగ్ నేతృత్వంలోని ప్యానెల్ భారత రెజ్లింగ్ సమాఖ్యను నడిపించనుంది. భారత ఒలింపిక్ అసోసియేషన్‌పై ఉన్న నిషేధాన్ని ఫిబ్రవరిలో ఎత్తివేసింది. ఈ నేపథ్యంలో డిసెంబరులో ఢిల్లీ హైకోర్టు ఆదేశాలతో ఏర్పాటైన అడ్ హాక్ కమిటీని రద్దు చేయాలని నిర్ణయించామని పేర్కొంది.




## పారిస్ పారాలింపిక్స్‌కు తైక్వాండో ప్లేయర్
# అరుణ

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** ఈ ఏడాది జరగబోయే పారిస్ పారాలింపిక్స్‌కు భారత తైక్వాండో క్రీడాకారిణి అరుణ తన్వార్ అర్హత సాధించింది. చైనాలో తాజాగా జరిగిన ఏషియన్ పారాలింపిక్స్ క్వాలిఫయర్ టోర్నీలో అరుణ 47 కేజీ కేటగిరీలో స్వర్ణ పతకం సాధించింది. దీంతో పారాలింపిక్స్ బెర్త్‌ను ఖాయం చేసుకుంది. కాగా పారాలింపిక్స్‌లో పాల్గొనడం అరుణకు ఇది వరుసగా రెండో సారి కానుంది. టోక్యో పారాలింపిక్స్‌లో అరుణ ప్రాతినిధ్యం వహజంచడంతో పారాలింపిక్స్‌కు అర్హత సాధించిన తొలి భారత తైక్వాండో క్రీడాకారిణిగా రికార్డు నెలకొల్పింది. గత ఏడాది ఏషియన్ పారా గేమ్స్‌లో అరుణ కాంస్య పతకం సాధించింది.

# భారత్-ఆస్ట్రేలియా టెస్టు సిరీస్ వేదికలు ఖరారు!
## కంగారూలతో ఐదు టెస్టులు ఆడనున్న టీమిండియా



**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** భారత్-ఆస్ట్రేలియా మధ్య వన్డే ఇంటర్నేషనల్ (ఒడిఐ) టెస్టు సిరీస్ వేదికలు దాదాపు ఖరారయ్యాయి. ఈ ఏడాది నవంబరులో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్ల నున్న భారత్ జట్టు అక్కడ సుమారు రెండున్నర నెలల పాటు ఉండనుంది. అక్కడ భారత్ జట్టు కంగారూలతో ఐదు టెస్టుల సిరీస్ ఆడనుంది. వరల్డ్ ఛాంపియన్‌షిప్-2023-25లో భాగంగా బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ జరగాల్సి ఉంది. ఈ మేరకు క్రికెట్ ఆస్ట్రేలియా ఐదు టెస్టులకు వేదికలు ఖరారు చేసినట్లు సమాచారం. అక్కడ ప్రఖ్యాత పెర్త్ క్రికెట్ స్టేడియం తొలి టెస్టుకు ఆతిథ్యం ఇవ్వనుండగా, డే అండ్ నైట్ టెస్టు ఆడిలైట్‌లో జరగనుంది. ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా పెర్త్‌లో తొలి టెస్టు జరగాల్సి ఉండగా, అడిలైడ్‌లో రెండ టెస్టుకు ఆతిథ్యమివ్వనుంది. మూడో టెస్టు బ్రిస్బేన్‌లో నిర్వహించాల్సి ఉండగా, ఆస్ట్రేలియాకు అత్యంత ఇష్టమైన నాలుగో టెస్టు బాక్సింగ్ డే టెస్టు మెల్‌బోర్న్‌లో జరగనుంది. చివరిదైన ఐదో టెస్టుకు సిడ్నీ గ్రౌండ్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఇక ఈ సిరీస్‌కు సంబంధించిన షెడ్యూల్ ఇంకా పూర్తి స్థాయిలో వెలువడాల్సి ఉంది. ఈ నెల చివర్లో కానీ లేదా వచ్చే నెలలో కానీ క్రికెట్ ఆస్ట్రేలియా ఈ షెడ్యూల్‌ను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలియవచ్చింది. డిసెంబరు-జనవరిలో ఆస్ట్రేలియాలో బిగ్ బాష్ లీగ్ కూడా ఉన్నందున ఆ షెడ్యూల్‌తో టెస్టు సిరీస్ క్లాష్ కాకుండా ఉండేందుకు ఆస్ట్రేలియా జాగ్రత్తలు తీసుకుంటోంది. గత రెండు పర్యటనల్లో భారత్ జట్టు విజేతగా నిలిచిన నేపథ్యంలో ఈసారి మాత్రం టీమిండియాకు ట్రోఫీ వదులు కోకూడదనే పట్టుదలతో కంగారూలు ఉన్నారు.

# వాణిజ్యం

# అదానీ గ్రూప్ 1.2 లక్షల కోట్ల పెట్టుబడుల ప్లాన్



**ముంబై, మార్చి 18:** రానున్న ఆర్థిక సంవత్సరానికి అదానీ గ్రూప్ భారీ పెట్టుబడి ప్రణాళిక ప్లాన్ చేసింది. దాని వివిధ కంపెనీలలో రూ.1.2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడి పెట్టాలని యోచిస్తోందని నివేదిక వెల్లడించింది. పోర్ట్స్, ఇందానా, ఎయిర్‌పోర్ట్స్, సిమెంట్, మీడియా బిజినెస్‌లతో సహా అదానీ గ్రూప్‌లోని వివిధ పోర్ట్‌ఫోలియో కంపెనీలలో పెట్టుబడి పెట్టబడుతుంది. ఈ పెట్టుబడిలో ఎక్కువ భాగం పర్యావరణ అనుకూల ఇంధన రంగాలపై వెచ్చించనుంది. నివేదిక ప్రకారం, పునరుత్పాదక ఇంధనం, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎవాక్యుయేషన్ వంటి పర్యావరణ అనుకూల ప్రాంతాల కోసం అదానీ ప్రణాళికాబద్ధమైన మూలధన వ్యయం దాదాపు 100శాతం ఉంటుంది. 70శాతం ఖర్చు అవుతుంది. మిగిలిన శాతం ఖర్చులో 30శాతం విమానాశ్రయం, పోర్ట్ వ్యాపారం కోసం కేటాయించబడుతుంది. గత డిసెంబరులో వైబ్రంట్ గుజరాత్ సదస్సులో గౌతమ్ అదానీ రాబోయే 7 నుంచి 10 సంవత్సరాలలో 100 బిలియన్ డాలర్ల మూలధన వ్యయం కోసం ఖర్చు చేస్తానని చెప్పారు. 2023 కేలండర్ సంవత్సరంలో అదానీ గ్రూప్ పోర్ట్‌ఫోలియో లేదా లిస్టెడ్ కంపెనీలు అద్భుతంగా పని చేశాయి. 9.5 బిలియన్ల ఎబిటా సంపాదించారు. ఇక్కడ ఎబిటా అంటే వడ్డీ, పన్ను, తరుగుదల మొదలైన వాటికి సంపాదన. ఈ ఎబిటా 2022 శాతంతో పోలిస్తే, 34.4 శాతం పెరిగింది. 9.5బిలియన్ ఎబిటా దాని గరిష్టస్థాయి. మార్చి నుంచి సెప్టెంబర్ 2023 మధ్య కాలంలో అదానీ గ్రూప్ పోర్ట్‌ఫోలియో నికర రుణం కూడా 4శాతమే. గత 12 నెలల్లో ఈ పనితీరు అదానీ గ్రూప్‌కు తన పోర్ట్‌ఫోలియో కంపెనీలపై విశ్వాసం కలిగించింది.

# టిఅండ్ఒ పద్ధతిలో ట్రేడర్ల ఖాతాల్లోకి సొమ్ములు: ఎన్ఎస్ఇ



**ముంబై, మార్చి 18:** భారత్ స్టాక్ మార్కెట్లను నియంత్రంచే సంస్థ సెబి ఇటీవల నూతన మార్పులకు శ్రీకారం చుట్టింది. దేశంలో ఇన్వెస్టర్ల సంఖ్య పెరుగుతున్న వేళ సరికొత్త విధానాలతో వేగాన్ని, సేవల్లో సమర్థతను పెంచుతూ ముందుకు సాగుతోంది. మార్కెట్ రెగ్యులేటర్ సెబి షేర్ల కొనుగోలు, అమ్మకం విధానంలో పెద్దమార్పును తీసుకొస్తోంది. దీని కింద ట్రేడర్లు చేసే ట్రాన్సాక్షన్లు అదే రోజున సెటిల్ చేయబడతాయని తెలుస్తోంది. ఇందుకోసం టిఅండ్ఒ పద్ధతిలో షేర్ డీల్స్‌ను సెటిల్ చేసే విధానాన్ని సెబి ఆమోదించింది. అంటే షేర్లను అమ్మిన రోజు ఖాతాదారుడి ఖాతాకు డబ్బులు వస్తాయి. ఈ విధానాన్ని తొలుత మార్చి28 నుంచి ప్రారంభించనున్నారు. టిఅండ్ఒ సెటిల్‌మెంట్ సిస్టమ్ బీటా వెర్షన్‌ను అమలు చేయడానికి సెబి ఆమోదించింది. తొలుత ఇది 25 షేర్లకు అమలు చేయబడుతుంది. అలాగే పరిమిత బ్రోకర్లు మాత్రమే దీనిని ఉపయోగించగలరని తెలిసింది. కొత్త విధానంపనితీరును రానున్న 6 నెలల పాటు సెబి క్షుణ్ణంగా పర్యవేక్షించనున్నట్లు తెలిసింది. ఈ టెస్టింగ్ పిరియడ్ తర్వాత పూర్తి స్థాయిలో విధానాన్ని అమలులోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. కొత్త నిబంధనల వల్ల మార్కెట్లో లిక్విడిటీ పెరగడంతో పాటు రిస్క్ కూడా తగ్గుతుందని సెబి పేర్కొంది. టిప్లస్‌వన్ సెటిల్‌మెంట్ సిస్టమ్ ప్రస్తుతం స్టాక్ మార్కెట్లో కొనసాగుతున్న విషయం విదితమే. టిఅండ్ఒ విధానంలో స్టాక్ మార్కెట్లో క్రయవిక్రయాలు జరిగిన రోజునే షేర్ డీల్ సెటిల్ అవుతుంది. అంటే పెట్టుబడిదారుడు ఉదయం షేర్లను విక్రయిస్తే సాయంత్రానికి అతని ఖాతాలో డబ్బు మొత్తం జమ అవుతుంది. టిప్లస్ఒ విధానాన్ని రెండు దశల్లో అమలు చేయాలని సెబి ప్రతిపాదించింది. ఇందులోమధ్యాహ్నం 1:30 గంటలకు డీల్ కుదిరితే సాయంత్రం 4:30 గంటలకు సెటిల్ అవుతుంది. అలాగే మధ్యాహ్నం 3:30 గంటల వరకు జరిగే అన్ని లావాదేవీలకు ప్రత్యామ్నాయ పరిష్కార సౌకర్యం అందుబాటులో ఉంటుంది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌నగదు, ఫ్యూచర్స్ విభాగాల్లో ట్రేడింగ్ కోసం లావాదేవీల ఛార్జీలను ఒక శాతం తగ్గించింది. ఈ తగ్గింపు ఏప్రిల్1 నుంచి వర్తిస్తుంది. ఈ నిర్ణయంతో ఇన్వెస్టర్లు నేరుగా లబ్ధి పొందనున్నారు. ఇకపై వారు చౌకగా షేర్లను క్రయవిక్రయాలు చేపట్టగలరు. ఎన్ఎస్ఇ తీసుకున్న ఈ నిర్ణయంతో యేడాదికి ఆదాయం దాదాపు 130 కోట్ల రూపాయల మేర ప్రభావితం అవుతుందని తెలిసింది.

# వర్క్‌ఫ్రమ్ హోమ్ ఉద్యోగులకు ప్రమోషన్లు నిల్: డెల్




**న్యూఢిల్లీ, మార్చి 18:** ప్రముఖ టెక్ కంపెనీ డెల్ వర్క్ ఫ్రమ్ హోమ్ ఉద్యోగులకు గట్టిషాక్ ఇచ్చింది. రిమోట్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులు వర్క్ ఫ్రమ్ హోమ్ కొనసాగించవచ్చని, అయితే వారికి ఇకపై ప్రమోషన్లు ఉండవని స్పష్టం చేసింది. ఈ అంశం ఇప్పుడు టెక్ రంగంలో చర్చనీయాంశం అయింది. కరోనా మహమ్మారి కంటే ముందు నుంచే డెల్ కంపెనీ హైబ్రిడ్ పని విధానాన్ని కొనసాగిస్తోంది. సుమారు 10-12 యేళ్ల నుంచి ఈ వర్క్ మోడల్‌ను కంపెనీ నిర్వహిస్తోంది. కానీ ప్రస్తుతం ఉద్యోగులందరూ విధిగా ఆఫీసులకు వచ్చే పనిచేయాలని నిబంధనలను కఠినతరం చేసింది. ఇటీవల డెల్ హైబ్రిడ్ ఉద్యోగులు వారంలో కనీసం మూడు రోజులు ఆఫీసు నుంచి పనిచేయాలని మెమో జారీచేసింది. రిమోట్ వర్క్ మోడల్ అనుసరించే వారికి ప్రమోషన్లు రావని, కంపెనీలో అంతర్గతంగా రోల్స్‌ను మార్చడానికి కుదరదని పేర్కొంది. డెల్ పనితీరును మాత్రమే పరిగణిస్తుందని, ప్రతి టీమ్‌లో 10-15 శాతం ఉద్యోగులు రిమోట్‌వర్కర్లేనని ఒఉద్యోగి తెలిపారు. కానీ కంపెనీ తాజా నిబంధన కొంత ఆశ్చర్యానికి గురిచేసింది. కంపెనీ ఈ స్థాయిలో మార్పులు చేయడం వల్ల ఉద్యోగులు నిరాశకు గురయ్యారని ఆయన చెప్పారు. డెల్ అధినేత మైఖేల్ డెల్ కూడా వర్క్ ఫ్రమ్ హోమ్‌కు ఎక్కువ సానుకూలంగా ఉండేవారు. ఇతర కంపెనీలు కూడా రిటర్న్ టూ ఆఫీస్ విషయంలో ఉద్యోగులను ఒత్తిడి చేయడం సరికాదని చెప్పేవారు. ఇప్పుడు ఈ వ్యవహారంలో యూటర్న్ తీసుకోవడం కొంత అసంతృప్తిగా ఉందని ఉద్యోగులు వెల్లడించారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ సూచీలు



**ముంబై, మార్చి 18:** దేశీయ స్టాక్ మార్కెట్లు స్వల్ప లాభాల్లో ముగిసాయి. వడ్డీ రేట్లపై అమెరికా ఫెడ్ సహా యూకే, జపాన్ కేంద్ర బ్యాంకులు ఈవారమే నిర్ణయాలు తీసుకోనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలోనే సూచీలు రోజంతా ఒడుదుడుకులు ఎదుర్కొన్నాయి. ఉదయం 72,587.30 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైన సూచీలు, మధ్యాహ్నం కొంత లాభనష్టాల మధ్య కదలాడింది. ఆ తర్వాత కాస్త కోలుకుని ఇంట్రాడేలో 72,985.89 పాయింట్ల వద్ద నష్టానికి చేరింది. చివరికి 104.99 పాయింట్లు పెరిగి 72,748.42 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 32.35 పాయింట్ల లాభంతో 22,055 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.90గా ఉంది. టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా మోటార్స్, సన్‌ఫార్మా షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఇన్ఫోసిస్, టిసిఎస్, టైటాన్, విప్రో, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 85.98 డాలర్ల ఎగువన కొనసాగుతోంది.

# రైల్వే స్టాక్స్ మూడు రోజుల్లో 20శాతం ర్యాలీ

**ముంబై, మార్చి 18:** ప్రస్తుతం దేశీయ స్టాక్ మార్కెట్లలో రైల్వే కంపెనీల షేర్లలో ర్యాలీ కొనసాగుతోంది. ఈ క్రమంలో వాటిలో భారీ పెరుగుదల కనిపించింది. దాదాపు మూడు ట్రేడింగ్ సెషన్ల నుంచి ఇదే కొనసాగుతోంది. స్మాల్‌క్యాప్ కంపెనీ రైల్‌టెల్ కార్పొరేషన్ షేరు గత శుక్రవారం 8శాతానికిపైగా పెరిగి రూ.378కి చేరుకుంది. వారాంతంలో రైల్‌టెల్ కంపెనీ మరో ఆర్డర్‌ను అందుకుందనే వార్త షేర్లలో మహా ర్యాలీకి దారితీసింది. గత 7 రోజుల్లో కంపెనీకి 3 పెద్ద ఆర్డర్‌లు వచ్చిన వేళ రైల్‌టెల్ షేర్లు 20శాతం కంటే ఎక్కువ పెరుగుదలను నమోదు చేశాయి. మార్చి 13, 2024న కంపెనీ షేర్లు రూ.308.40 వద్ద ఉండగా, సోమవారం ఇంట్రాడేలో రూ.378 రేటుకు చేరుకున్నాయి. ఈ క్రమంలో కంపెనీ షేర్లు యేడాది గరిష్ట ధర రూ.491.15గా ఉన్నాయి. కంపెనీ అందుకున్న ఆర్డర్లను పరిశీలిస్తే, గ్రేట్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ నుంచి వర్క్ ఆర్డర్ అందిందని రైల్ టెల్ తన ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. ఈ ఉత్తర్వు బిఎంసి ఆరోగ్య విభాగానికి సంబంధించినది. ఈ క్రమంలో కంపెనీ హెచ్ఎంఐఎస్ సరఫరా, ఇన్‌స్టాలేషన్, టెస్టింగ్, కమీషన్, ఆపరేషన్స్, మెయింటెనెన్స్ వంటి పనులనుచేయాల్సి ఉంటుంది. ఈ ఆర్డర్ మొత్తం విలువ రూ.351.95 కోట్ల విలువైనది. ఇదే క్రమంలో శనివారం రైల్‌టెల్ రూ.130 కోట్ల విలువైన మరో ఆర్డర్‌ను అందుకుంది. బీహార్ ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ కౌన్సిల్ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నుంచి ఈ ఉత్తర్వు అందింది.




కంపెనీ దీనికి ముందు ఒరిస్సాలో రెండు ఆర్డర్‌లను అందుకుంది. ఈ ఆర్డర్ల విలువ వరుసగా రూ.114 కోట్లు, రూ.87 కోట్లని తెలుస్తోంది. వరుస ఆర్డర్లతో పాటు రైల్వే షేర్లలో గతంలో కొనసాగిన బూమ్ కారణంగా రైల్‌టెక్ కార్పొరేషన్ షేర్లు గత యేడాది కాలంలో 260 శాతం కంటే ఎక్కువ పెరిగాయి. మార్చి 20, 2023న కంపెనీ షేర్లు రూ.102.20వద్ద ఉన్న విషయం విదితమే. 18మార్చి 2024న రైల్ టెల్‌షేర్లు రూ.378 కి చేరుకున్నాయి. అలాగే గత 6 నెలల్లో కంపెనీ షేర్లు 70శాతానికిపైగా పెరిగాయి.

## స్టార్టప్‌లకు
## 12 బిలియన్ డాలర్ల నిధులు

**ముంబై, మార్చి 18:** భారత్‌లోని స్టార్టప్‌లు ఈ ఏడాది 8 నుంచి 12 బిలియన్ డాలర్ల వరకూ నిధులు సమీకరించనున్నట్లు అంచనాలు ఉన్నాయి. పీక్15 సంస్థ తన విశ్లేషణల్లో ఈ సారి స్టార్టప్‌లు నిధుల సమీకరణపై ఎక్కువ ఫోకస్ పెట్టాయని చెపుతోంది. మహాకుంభ్ స్టార్టప్ పరంగా చూస్తే సుమారు 20 బిలియన్ డాలర్ల ప్రైవేటు కేపిటల్ ఇప్పటివరకూ పెట్టుబడులు లేకుండా నిరర్థకంగా ఉన్నట్లు తెలుస్తోందని పీక్15 ఎండి రాజన్ ఆనందన్ తెలిపారు. భారత్ స్టార్టప్‌లు 2021, 2022 సంవత్సరాల్లో 8 నుంచి పది బిలియన్ డాలర్ల వరకూ నిధులు సమీకరించాయని, ఈ మొత్తం రాను రాను 2022 నాటికి మొత్తం 60 బిలియన్ డాలర్లకు పెరిగిందని చెప్పారు. గత ఏడాది




ఏడు బిలియన్ డాలర్లుగా ఉంది. ఆరేళ్ల నిధులు ఒకేసారి రెండేళ్లలో అందినట్లు ఆనందన్ తెలిపారు. ఈ ఏడాది ఇప్పటివరకూ 8 నుంచి పది లేదా 12 బిలియన్ డాలర్ల వరకూ నిధులు రావచ్చని ఆనందన్ అంచనా వేసారు. ఇదే తీరు కొన్నేళ్లపాటు పది నుంచి 12 బిలియన్ డాలర్ల వరకూ ఉంటుందని ఆయన అన్నారు. పదిబిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో 80వేల కోట్లు అని తెలిసిందే. కృత్రిమ మేధ, భావితరం సాఫ్ట్‌వేర్ వ్యవస్థలపై ఈ నిధులు పెట్టుబడులు పెట్టేందుకు స్టార్టప్ ఫ్రాంఛైజీలు ముందుకు వస్తున్నాయి. భారత్‌లో ఇప్పటికి ప్పుడు చూస్తే 20 వరకూ స్టార్టప్‌లు పబ్లిక్ ట్రేడింగ్ జరుపుతున్నాయి. వచ్చే ఏడెనిమిదేళ్లలో సుమారు 100కుపైగా స్టార్టప్‌లు పబ్లిక్ ట్రేడింగ్ కు వెళ్లవచ్చని ఆనందన్ చెప్పారు. నిధుల రాకలో వృద్ధి గతంతో పోలిస్తే దశలవారీగా వృద్ధిని నమోదు చేస్తున్నట్లు పీక్15 ఎండి వెల్లడించారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.